అడోని (12-05-23): P4J4GOL4040674, 4193165, 4052129 అక్కయ్యపాలెం GI (12-05-23): PI90GOL3957149, 4102584, 4055262, 4161504, 3836480, 4160844, 3900034 అమలాపురం (12-05-23): P5T2GOL4029591, 4170208, 4010180, 4144423, 4136424, 4144481, 4046605, 4028978, 4036914, 4036674, 4039339, 4043300, 4043552, 4020661 అనకాపల్లి (12-05-23): P570GOL4036382, 3957725, 3957605, 3964427, 4139675, 4124652, 4124567, 4105601, 3870771, 4036430, 4009817, 4010003, 4010167, 4122038, 4052388, 4052285, 4036116, 4036149, 4171745, 3901115 అనంతపూర్ (12-05-23): P567GOL4060204, 4060105, 3965140, 4046470, 4078574, 4106473 భీమవరం (12-05-23): P519GOL4109972 చీరలు (12-05-23): P6R9GOL4032149, 3928269, 3857854, 3929011, 4195136, 4144082, 3965326, 3965223, 4022984, 4043353, 4177479, 4060866, 4192690, 4061026, 3877223, 3877116, 4010121, 4086864, 4086906 కడపా (12-05-23): P583GOL4112893, 4036342 డాబాగార్డెన్స్ GL (12-05-23): PI55GOL4113914, 4135721 ధర్మవరం (12-05-23): P6Z7GOL4040020 ద్వారకా నగర్ GL (12-05-23): PI52GOL4090673, 4130516, 4029886, 4110786, 4114766, 4191847, 4102757, 4037122, 4151669, 4131429, 4007410, 4160912 ఏలూరు (12-05-23): P566GOL4044084, 4143669, 4051991, 4036611, 4036633, 4121981, 4121926, 4027620, 4170710 గిద్దలూరు (12-05-23): PU35GOL4036126 గుడివాడ (12-05-23): P563GOL4103503, 4177030, 4144184, 4061447, 4136199, 4145314, 4013779, 4136680, 4136750, 4044574, 4045032, 4144541, 4121566, 4043198, 4036294, 4037080, 4037119 గూడూరు (13-05-23): P5N7GOL4125132, 4130383, 4124962, 3929997, 3929906, 3929857, 4067770 గుంటూరు (13-05-23): P443GOL4105092, 4105205, 4152194, 4038722 HB కాలనీ GL (13-05-23): PI58GOL3861334, 4063476, 4193042, 4113780 హిందూపూర్ (13-05-23): P4J6GOL4192998, 4137114, 4027978 జంగారెడ్డిగూడెం (13-05-23): PU29GOL4078628, 4079049, 4129077, 4146762, 4110801, 4043467, 4136662, 4171932, 4170410, 4170348, 4170237, 4177982 కాకినాడ (13-05-23): P469GOL4110395, 4172423, 4172353, 3914837, 3914853, 4186500, 4122931 కంచర పాలెం GL (13-05-23): PI54GOL4001717, 4155077, 4097878, 4147157, 4088619, 3900108 కావలి (13-05-23): P6L6GOL4036870, 4037013, 4053779, 4053945, 4070150, 4095278 కొత్తపేట గుంటూరు (13-05-23): P73FGOL4087661, 4046883, 4153142, 4003296, 4110199, 4020830, 4045155 కూర్మన్నపాలెం GL (13-05-23): PI57GOL3862145, 4022626, 4131741, 3874513, 3848086, 4056236, 4091075, 4090967, 4083561, 4083722, 4083128, 4184988, 4185052, 4160942, 4112176, 4158479, 3849004, 4103345, 3899007, 4160039, 4145514, 4124692, 4139749, 3934880, 4000074, 4122533, 3927989 కర్నూలు (13-05-23): P482GOL4139130, 4139174, 4177721, 4028493, 4139087, 4139057, 4138972, 3878452, 4106193, 4088093, 4027611, 3915634, 4009470, 4139015, 3919675, 4087284, 4046218, 4006725, 4006802 మచిలీపట్నం (13-05-23): P5L7GOL4165460 మదనపల్లె (13-05-23): P6Q8GOL4014910, 4086810, 4086786 మధురవాడ GL (15-05-23): PI93GOL4154500, 3307668, 4090564, 4194936, 4195007, 4185113, 4010123, 4113879, 3940733, 4110699 మార్కాపూర్ (15-05-23): PW03GOL4044034, 4028101, 3890258, 3890214, 4053056, 4185393, 4143852, 4145327, 4081614 మర్రిపాలెం GL (15-05-23): PI94GOL4194835, 4053498, 4110570 నంద్యాల (15-05-23): P4J5GOL4138869, 4052117, 4103714, 4103654, 4103836, 4154174 నరసరావుపేట (15-05-23): P6W7GOL4177822, 4145254, 4145142, 3993876 నెల్లూరు (15-05-23): P468GOL4145037, 4107019, 3871161, 4192639, 4192682, 4192967, 3952476, 3952550, 3952571, 3952632, 4078558, 4043724, 4053084, 3899542, 4192139, 4112550, 3949417, 4139576, 4159549, 4159736, 4110131, 4110143, 3951234, 4003913, 4015750, 4015682, 4110196, 4162218, 3848217 నెల్లూరు GI (15-05-23): P19IGOL4052286, 4052372, 4052515, 4052559, 4052447, 4052219, 4121727, 3877685, 3871349, 3882694, 3935469, 3935600, 3935556, 3935415, 3935489, 4091254, 4103284, 3950861, 4153697, 3913876, 4111730, 3907262, 3907467, 3844124, 3948373, 3950942, 3964348, 3964256, 4071067, 4138297, 4054392, 3965215, 4098408, 3979893, 4105799 కొత్త గాజువాక GL (15-05-23): PI53GOL4083133, 4146719, 4158627, 4007386, 4172538, 4082861, 4089372, 4166807, 4166616, 4166698, 4166767, 4166889, 4095380, 4067692, 4187596 పాతది గాజువాక GL (15-05-23): PB47GOL4144035, 4009309, 4009736, 4124738, 4184671, 4110082, 4144244, 4111921, 4137666 ఒంగోలు (15-05-23): P564GOL4132074, 4153586, 4161684, 4187263, 4187328, 4110459, 4110463, 4165421, 4020785, 4177857, 4002098 పాలకొల్లు (15-05-23): P6Y1GOL4192581 పెదవాల్తైర్ GL (15-05-23): PI56GOL4186750 పెందుర్తి GL (16-05-23): PI92GOL3863745, 3901348, 4158761, 3928024, 4069691, 4032470, 4030295, 4135737, 4165207, 3480671, 4045755, 3999785, 4102460, 4177206, 4061166, 4128822, 4059978, 4022440, 4081692, 4097715, 4071142, 4154575, 3836890, 4105645, 4099077, 4045256, 3868021, 4082890, 4001316, 3848317 పిడుగురాళ్ల (16-05-23): PT59GOL4029120, 3867887 పీలేరు (16-05-23): P6U9GOL4121233, 3985920, 3959935 ప్రొద్దుటూరు (16-05-23): P6Y2GOL4052118 రైల్వే కోడూరు (16-05-23): PW04GOL3707820, 4078290, 3951543, 3948650, 3858083, 3958794 రాజమండ్రి (16-05-23): P467GOL4088613, 4060997, 4154403, 4139324, 4147470, 4032925, 3856472, 4130343, 4040422, 4063230 రాజం (16-05-23): PU36GOL4180310, 4051088, 4078571 రవీంద్ర నగర్ GL (16-05-23): PI95GOL4129185, 4138896, 4006971, 4173400, 4129544, 3899262 రాయచోటి (16-05-23): P6Y3GOL3912759, 4096081, 4095959, 3830950, 4008238, 4008323, 3831329, 4196228, 3980592, 3980690, 4169985, 4031155, 3964236, 3830741, 4114331 శ్రీకాకుళం (16-05-23): P525GOL4170436, 4122505, 4122425, 4170487, 4170325 శ్రీకాళహస్తి (16-05-23): PX96GOL4135608, 3914375, 3971951 శృంగవరపు కోట (16-05-23): P25WGOL3958943, 4043711, 4078435, 4016236, 4171836, 4112310, 4090147, 4137300, 4114578, 4137478 సూళ్లూరుపేట (16-05-23): PT47GOL3862375, 4159068, 3914634, 3836644, 3890423, 4177041, 4152091, 4082971, 4192874, 3981981 తాడేపల్లిగూడెం (17-05-23): P6I5GOL4161778 తాడిపత్రి (17-05-23): P6F5GOL4129074, 4129699, 3964097 తణుకు (17-05-23): P6I4GOL4131921, 3897439, 4143730, 4001356, 4123330, 4122228, 4123096, 4152442, 3982303, 4185598, 3844317, 3981720, 3981836, 4098226, 3845505, 3966127, 3966240, 3966019, 4062851, 3956831, 3956667, 3951172, 4110189 తెనాలి (17-05-23): P5L0GOL3829448, 4131571, 4171710, 3979307 తిరుపతి (17-05-23): P442GOL4138561, 4138366, 4139065, 4139241, 4138641, 4138685, 3981550, 4139034, 4137714, 4180539, 3899583, 3899353, 3963439, 4138809, 3854993, 3963991, 3963964, 4154275, 4062792, 3989575, 4079471, 4031072, 4130798, 4121065, 4095674, 4135585, 3978428, 3957526, 4071618, 3980747, 3982702, 3967111, 3972037, 3971932, 3935662, 3973721, 3973563, 3973861, 4044682, 4170794, 4082644, 3982533, 3974640, 3974757, 3971456, 4146465 తుని (17-05-23): P6I3GOL4122846, 4122706, 4130876, 4131051, 4136658 విజయవాడ (17-05-23): P409GOL4123710, 4124785, 4110286, 4139615, 4020660, 4081089, 4139716, 4138830, 4139778, 4139740, 4078535, 3959384, 3904629, 3904621, 3966781, 4031341, 3913115, 4138864, 4171951, 4122597, 4061642, 3967349, 3967037, 3967104, 4028779, 4131551, 4131568, 4137196, 3855064, 3935136, 3935003, 4029054, 4029093 విజయవాడ అడిషనల్ (17-05-23): PA76GOL4046105, 4130299, 4124714, 4124781, 4178410, 4147909, 4147876, 4068468, 4144916 వైజాగ్ (17-05-23): P408GOL4078619, 4043957, 4104392, 4158981, 4002037, 3980569, 3849360, 4112639, 4146578, 4021526, 4146905, 4080360, 4061991, 3843755, 4129956, 4029681, 4106880, 4061683, 4044756, 4160695, 4020499, 4195072, 4037152 వైజాగ్ గోపాలపట్నం GL (17-05-23): PB91GOL3985237, 4032758, 4110114, 4070006, 4194824, 4054152, 4054892, 4043563, 4017137, 4110144, 4120762, 4046054, 4043623, 4172129, 4098063, 4089540, 3645979, 4144500, 4070501, 4194688, 4014228, 4051490 విజయనగరం (17-05-23): P470GOL3932839, 4106816, 3924587, 3933095, 3933237, 3705484, 3978936, 4082405, 4082511, 4099026, 4195867, 4196080, 4160326, 4187753, 4170150, 3924659, 4173121, 4173200, 3885548, 3899410, 3898970, 4138061, 4064081, 3673016

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

29-4Pg4 :Layout 1 4/29/23 12:49 AM Page 1



వార్త

పుస్తకాల కన్నా ప్రకృతి ఎక్కువ విషయాలను నేర్పుతుంది.

-జార్జి బెర్నార్డ్ షా

# ఆరోగ్యాన్ని కాటువేస్తున్న కల్తీపాలు!

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడంలేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగునీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధులవరకు సేవించే పాలల్లోకల్తీ. అదీఇది అని తేడాలేకుండా మొత్తం కల్తీమయంగామారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లోకల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్న, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి కల్తీకి అవినాభావ సంబంధంఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలోకల్తీ జరుగుతున్నది. దీన్ని అరికట్టేందుకు చట్టాలున్నాయి. ఆ చట్టాలను అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ నిరోధించలేకపోతున్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కల్తీ మానవజీవనానికి సవాల్‌గా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ వ్యాపారమే. యూరియా లాంటిరసాయనిక ఎరువులను కలిపి తయారు చేసిన పాలను అమ్ముతున్నారు. అసలు స్వచ్ఛమైనపాలు లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. విచ్చలవిడిగా సాగుతున్న పాలకల్తీ ప్రజారోగ్యానికి సవాల్‌గా పరిణమిస్తున్నది. అయితే ప్రపంచ దేశాల్లో అక్కడక్కడ పాలల్లో కల్తీ బయటపడితే పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. చేసినవారిపై తిరుగులేని శిక్షలు వేస్తున్నారు. ప్రపంచ పాలవ్యాపారాన్నే శాసించే న్యూజిలాండ్ దేశపు ప్రధాన కంపెనీ విక్రయించే పాలపొడిలో గతంలో ఒకసారి డిసెండ్‌మైండ్ (డీసీడీ) అనే రసాయనికం కన్పించడంతో నివ్వెరపోయారు. ఆ దేశ ప్రభుత్వం ఆగమేఘాల మీద నష్టనివారణ చర్యలు తీసుకొని కొంతమేరకు నియంత్రించగలిగింది. భారతదేశానికి సంబంధించి ఎన్నోసార్లు కల్తీ పాలు బయటపడినా నిర్దిష్టమైన చర్యలులేవనే చెప్పొచ్చు. ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించేపాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహారభద్రత ప్రమాణ మండలి ఏనాడోవెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలునిర్వహిస్తే అధికశాతం శాంపిల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై ఏం చేస్తున్నారని పాలకులను నిగ్గుతీసి అడిగింది. ఈ దుర్ఘాతాలను నిలువరించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటిచర్యలు తీసుకుంటున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుసుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలు కూడాఉన్నాయి. వాస్తవంగా చూస్తే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా యేడాదియేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుతం లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా ముప్ఫైశాతంపైగా లోటు ఉన్నట్లు అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేసేందుకు కల్తీపాలను మార్కెట్లోకి తెస్తున్నారు. ముఖ్యంగా హోటళ్లలో విక్రయించే పన్నీర్‌బటర్ మసాలా వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో తనిఖీలు చేస్తే భారీ ఎత్తున కల్తీపాలను కనుగొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కల్తీచేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు అధికారులకు చిక్కారు. ఒకపాల వ్యాపారిపై ఇంటిపై దాడిచేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేస్తున్న కృత్రిమ పాలను కనుగొన్నారు. ఇక గ్రామాల నుంచి వచ్చేపాల అమ్మకందారులు ఎక్కడ పడితే అక్కడ ఏ నీళ్లఅంటే ఆ నీళ్ల పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంతటి ప్రభావం చూపుతుందో గుర్తించడం లేదు. పాలఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీఎత్తున చిన్న, సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. కానీ అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో గిట్టుబాటుకాక అధికశాతం మంది రైతులు ఆ పాడిపశువులనుఅమ్ముకున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఎలా ఉందంటే గతంలో గ్రామాల నుంచి నగరాలకు పాలు వచ్చేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నగరాల నుంచే గ్రామాలకు ప్యాకెట్ పాలు వెళ్తున్నాయంటే పాల ఉత్పత్తి ఎంతగా పడిపోయిందో అర్థం చేసుకోవచ్చు. పాడిపశువుల నిర్వహణ ఆర్థికభారంగా మారి వాటిని వదిలించుకునే రైతులసంఖ్య పెరిగిపోతున్నది. గ్రామాల్లోని చిన్నపాటి డెయిరీలు మూతవేసే బాట పడుతున్నాయి. ఖర్చులకు తగినట్లుగా పాలధరగిట్టుబాటు కావడం లేదని రైతులు వాపోతున్నారు. పెద్ద డెయిరీల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఒకనాడుఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దేశవ్యాప్తంగా పేరున్న విజయ్‌డెయిరీ ఇప్పుడు ఏదో నామమాత్రంగా నడుస్తూ ఉనికిని కాపాడుకుంటున్నది. ఇప్పటికైనా పాలకులు పాడిరైతుల విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకొని పాడిపరిశ్రమఅభివృద్ధికిచేయూతనివ్వాలి. ఇందులో నిర్లక్ష్యం చేస్తే ఉత్పత్తికి, వినియోగానికి వ్యత్యాసం మరింత పెరిగి కల్తీ సామ్రాట్లు విజృంభించి ప్రజారోగ్యాన్ని కాటువేసే ప్రమాదముంది.

అభివృద్ధి అస్థిరమైనది. ఒక సమస్యకు దొరికిన పరిష్కారం మరో సమస్యను మన ముందుకు తెస్తుంది.



మార్టిన్ లూథర్ కింగ్

ప్రతి జీవరాశి తన ఆదాయానికి మించి జీవించాలన్న విశ్వవ్యాప్తమైన అంతర్గత తపనే ప్రగతికి మూలం.



శామ్యూల్ బట్లర్

## ప్రజావాక్కు



### అన్నదాతలను ఆదుకోవాలి

రాష్ట్రంలో మంగళవారం రాత్రి కురిసిన కుంభవృష్టి వర్షంతో అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కొనుగోలు కేంద్రాల్లో కొన్ని వేల క్వింటాళ్ల ధాన్యం తడిసి ముద్దయింది. కల్లాల్లోని ధాన్యం వాన నీటిలో కొట్టుకుపోయింది. ఈఅకాల వర్షం రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. కూరగాయలు, పండ్లు, తదితర పంటల కర్షకులకు వడగండ్ల వాన కన్నీటిని మిగిల్చింది. దాదాపు లక్షల ఎకరాల్లో నష్టంజరిగింది. ఇలాంటి తరుణంలో అన్నదాతకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి కేటీఆర్ భరోసా ఇచ్చారు. నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ. 10వేల ఆర్థిక సాయం అందిస్తామని రైతులను మంత్రి హరీష్‌రావు ఓదార్చారు. సర్కారు ఇచ్చిన మాట ప్రకారం నష్టపోయిన ప్రతి రైతుకు ఆర్థిక సాయం సరైన సమయంలో అందించాలి. పరిహారంతక్షణం వారిఖాతాల్లో జమయ్యేలా లేదా చేతికి అందేలా వ్యవసాయశాఖ చర్యలు తీసుకోవాలి. ఇందులో సర్వేలో పేరుతో జాప్యం జరగకుండా చూడాలి. ఏదేమైనా ప్రపంచానికి అన్నం పెట్టే అన్నదాతను ఆదుకొని ఆదరించాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు చేయాలి

ఉద్యోగులు, పింఛనుదారులు, పాత్రికేయుల ఆరోగ్య పథకాన్ని ప్రస్తుతం ఆరోగ్యశ్రీ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రత్యేక ట్రస్టులేకపోవడం వల్ల పర్యవేక్షణ లోపిస్తోంది. నిధుల విడుదలలో జాప్యం జరుగుతోంది. తాము ఒక శాతం వరకూ వాటా చెల్లిస్తామనిచాన్నాళ్లుగా ఉద్యోగస్తులు ప్రభుత్వానికి విన్నవిస్తూ వస్తున్నారు. తాజా బడ్జెట్‌లో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ట్రస్టు నెలకొల్పాలని నిర్ణయించినట్లు తెలంగాణప్రభుత్వంప్రకటించింది. ఇందులో ఉద్యోగులను భాగస్వాములను చేసి విధి విధానాలను వెంటనే ఖరారు చేయాలి. అన్ని వ్యాధులకు నగదు రహిత చికిత్స వెంటనే అందించాలి.

- బాలాజీ, హనుమకొండ

### జనగణన సర్వే నిర్వహించాలి

దేశంలోబిసి జనగణన సర్వేనిర్వహించాలి. ఎవరికుల జనాభాలెక్కల ప్రకారం వారు హక్కులు పొందటమే ప్రజాస్వామిక సామాజిక న్యాయం. ఇది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన కూడా. దేశంలో బిసి జనాభా 70కోట్లు. మొత్తం జనాభాలో ఇది 56శాతం. 90ఏళ్ల నాటి డేటా ఆధారంగానేఇప్పటికీ అవే రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి. దీంతో సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు నష్టపోతున్నాయి. ప్రభుత్వాలు వెంటనే సర్వే నిర్వహించాలి.

-ముడితనపల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

### నిర్బంధం తగదు!

రాష్ట్రంలో ముఖ్యమంత్రి సభలకు విద్యార్థులు, మహిళలను బలవంతంగా తరలిస్తున్నారు. మండువేసవిలో ఎండకు తట్టుకోలేక సభ ప్రారంభం కావడంతోనేవారు వెనుదిరగడం, మీడియాలో అవే ప్రసారం కావడం చూస్తున్నాం. ఇలా నిర్బంధంగా తరలించడం వల్ల సాధించిందేమిటి? ఎవరు ఆదేశిస్తున్నారు. ఒక సభ నిర్వహణకు కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు పెడుతున్నారు. ఇందులో కూడా భారీ అవినీతి చోటు చేసుకుంటుంది. అయినా సభకు తీసుకువచ్చిన జనానికి కనీసం మంచినీరు కూడా ఇవ్వనిదుస్థితి. మరోవైపు సభజరుగుతున్న ప్రాంతాల్లో ఒక రోజు ముందుగానే ప్రజలకు అనేక ఆంక్షలు పెట్టి జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నారు. ఏమి ఆశించి ఇలా చేస్తున్నారో పాలకులు సమీక్షించుకోవాలి. ఈ అపసవ్యపోకడలతో ప్రజావ్యతిరేకత మరింత పెరగడం తప్ప ప్రయోజనం శూన్యం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పరిష్కారం చూపాలి!

అయిదు సంవత్సరాల క్రితం ప్రభుత్వానికి పేదల ఇళ్ల స్థలాల కోసం దఖలుపరిచిన భూమికి రైతులకు పరిహారం అందక ముఖ్యమంత్రికి మొర పెట్టుకుందామని రైతులు శ్రీ సత్యసాయి జిల్లాలో ముఖ్యమంత్రి కాన్వాయికి అడ్డుపడితే వారి మొర ఆలకించకుండా వెళ్లిపోయారు. కనీసం ఆ తర్వాత అయినా జిల్లా కలెక్టర్‌కు సమస్యపరిష్కరించమని అయినాఆదేశించవచ్చు. అదీ జరగలేదు. ప్రజల వద్దకు పాలన అంటారు. ప్రజలే మీ వద్దకు వస్తే మొహంచాటేస్తారా! ఒక్క అమరావతి రైతులేకాదు, రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. రైతులంతా సంఘటితం అయితేనే పాలకులు దిగి వస్తారు. అప్పుడే తమ సమస్యలకు న్యాయబద్ధ పరిష్కారం దొరుకుతుంది.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

### మిషన్ వాత్సల్య గడువు పెంచాలి

కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకం గడువు ఏప్రిల్ 30వ తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గడువును పెంచాల్సిన అవసరం ఉంది. ఈ పథకం కోసం దరకాస్తులు చేసుకోవాలంటే విద్యార్థుల స్టడీకి సంబంధించిన బోనోఫైడ్ సర్టిఫికేట్ అవసరం ఉంది. కానీ విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడం జరిగింది. బ్యాంకు అకౌంటు ఎస్సీ, ఎస్టీ బిసి వికలాంగులు సంబంధిత సర్టిఫికెట్ల కోసం కుల, ఆదాయం, నివాసం, ధ్రువీకరణ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ దరఖాస్తుదారులు ప్రతిరోజు తిరిగినా సకాలంలో పనులు జరగడం లేదు. కావున మిషన్ వాత్సల్య పథకం గడువును పెంచాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతు బతుకుతో రాజకీయ క్రీడలెన్నాళ్లు?

**అకాల వర్షాలు గోరు చుట్టుపై రోకటి పోటులా తయారయ్యాయి. ఈ నష్టాల ఊబినుండి రైతన్నలను కాపాడేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాలి. వారికి ఉన్న ఒక్క ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇతరత్రా ఎంత అభివృద్ధి సాధించినా మానవుడి జీవనానికి ఆహారం తప్పనిసరి. ఇంత పెద్ద జనాభాకు కావాల్సిన ఆహారం ఆ రైతుల 'చెమట' పుణ్యమేననే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. రాజకీయ ప్రయోజనం కోసం ప్రవేశపెట్టే పథకాలు సరే, కానీ వ్యవసాయరంగాన్ని ఈ సంక్షోభం నుండి శాశ్వతంగా గట్టెక్కించే పథకాలకు రూపకల్పన చేయాలి.**

దామెర్ల సాయిబాబ

'ఉత్తమ్ ఖేతి, మధ్యం వ్యాపారి, అధమ్ ఉద్యోగ్' అన్నారు వెనుకటికి పెద్దలు. ఒక కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉంటే అందులో ఉత్తముడైన వాడిని వ్యవసాయంలోకి, మధ్యమంగా ఉన్నవాడిని వ్యాపారంలోకి, అధమంగా ఈ రెండూ పనులు చేతకాని వాడిని ఉద్యోగానికి పంపాలని పాతకాలంలో పెద్దలు భావించేవారు. అలాగే చేసేవారు. కానీ ఈనాటి పరిస్థితులు అందుకు విరుద్ధంగా మారిపోయాయి. ఏ అవకాశం లేక, జీవనోపాధికి మరోదారిలేక విధిలేని పరిస్థితుల్లోనే వ్యవసాయంలో మిగిలిపోతున్నారు. స్వాతంత్ర్యం సాధించి ఏడున్నర దశాబ్దాలు దాటినా రైతుల జీవనం రోజురోజుకు దినదినగండంగా మారిపోతున్నది. వ్యవసాయం దైవాధీనంగా కొనసాగుతున్నది. రైతుపచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పిచ్చిబట్టి పంతంపూని వరుణుడు దెబ్బ మీదదెబ్బ కొడుతున్నట్లుగా ఉంది. లేకపోతే ఫిబ్రవరి, మార్చిల్లో వర్షాలు ఏమిటి? అకాల వర్షాలతో వేల కోట్ల రూపాయల పంటలు దెబ్బతినడం ఏమిటి? కలియుగం అంటే ఇదే కాబోలు. మనుషులతోపాటు కాలం కూడా మారిపోతున్నదేమోననిపిస్తున్నది. రుతువులు, వాటిని బట్టికాలాలు, అందుకనుగుణంగా సాగుచేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని విధివిధానాలు రూపొందించుకుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న వ్యవసాయ ప్రణాళికలు కూడా వీటికి తగ్గట్టుగా తయారుచేసేవే. రైతులు తమ అనుభవాలను బట్టి ఏయే పంటలు ఎప్పుడెప్పుడు వేయాలో ముందే ప్రణాళికలు వేసుకుంటారు. ఒకరకంగా చెప్పాలంటే రైతుల జీవన విధానం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇటీవల కాలంలో ఫిబ్రవరి నెలలోనే వర్షాలు ఆరంభంకావడం రైతాంగానికి సరికొత్త అనుభవాన్ని కలిగిస్తున్నాయి. గతవారం రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలు, వడగండ్లతో కోట్లాది రూపాయల విలువైన అన్నదాతల కష్టం వర్షార్పణం అయింది. రైతులు రాత్రనక పగలనక నెలలతరబడి శ్రమించి పండించిన పంట చేతికి అందకుండాపోయింది. పొలాల్లో వరి పంట నీటమునిగి కొందరు, పంట నూర్పిడి పూర్తి చేసుకొని మార్కెట్లో అమ్ముకోవడానికి తీసుకొచ్చిన మరికొందరు వడ్లు తడిసి ముద్దయి నీటిపాలైపోతే ఆ రైతుల వేదన వర్ణనాతీతంగా ఉంది. వాస్తవంగా ఫిబ్రవరిలో పూతదశలోనే పడిన వర్షాలకు చాలావరకు పూతరాలిపోయింది. ఇప్పుడు ఈ వడగండ్ల వానలతో కాయలే కాదు కొన్ని ప్రాంతాల్లో ఆకులుకూడా లేకుండా చెట్లు మిగిలాయి. మొత్తం మీద మరో వారం పదిరోజుల్లో చేతికి అందివస్తుందన్న పంటలు అకాల వర్షాలతో తుడిచిపెట్టుకుపోవడంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో అంతుచిక్కక ఆందోళనతో కుదేలైపోతున్నారు. ఇంకొకపక్క తెలంగాణ ముఖ్యమంత్రి రైతుల పట్ల ఎంతో ఆవేదనతో స్పందించారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వపరంగా చేయాల్సిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేలరూపాయలు నష్టపరిహారాన్ని ప్రకటించారు. మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు ఆయాప్రాంతాల్లో పర్యటించి నష్టపోయిన అన్నదాతలను ఓదార్చుతున్నారు. అండగా ఉంటాం, ధైర్యం కోల్పోవద్దని ఓదార్చుతున్నారు. ఎవరు ఎన్ని మాటలు చెప్పినా రైతులకు నమ్మకం కలగడం లేదు. ఇక ఎంతమంది మంత్రులు వచ్చినా ఎన్ని బృందాలు వచ్చినా చూసిపోయేవారే తప్ప తమను ఆదుకునేవారు లేరని నష్టాలబారిన పడిన రైతులు వాపోతున్నారు. గతంలో ఎన్నోసార్లు ఇలాంటి అనుభవాలు ఎదురైనాయంటున్నారు. కొన్ని సందర్భాల్లో సహాయం అందించినా నష్టాలు కొండంత ఉంటే ఇచ్చేది గోరంత అనేది వారివాదన. ఎన్ని రాయితీలిస్తున్నట్లు ప్రకటించినా మరెంతో చేస్తున్నామని చెప్పుకుంటున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. రాజకీయాలకు అతీతంగా పాలకులతోపాటు అందరు నేతలు ఆలోచించాల్సిన విషయమిది. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు పథకం కొంతలో కొంత రైతులకు ఊరట కలిగిస్తుంది. అప్పులఊబిలో కూరుకుపోయిన రైతులకు పెట్టుబడి కింద ఇస్తున్న ఆర్థిక సహాయంఅంతో ఇంతో చేయూతనిస్తున్నది. రైతులకునేరుగా అందే ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టాల్సిన అవసరంఉంది. వరదలు, కరవులు లాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడు బాధితులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలాది కోట్ల రూపాయలు కేటాయిస్తున్నా అందులో అవేవీ రైతులకు నేరుగా చేయూతనివ్వడం లేదు.

## ఒక్క మాట

ఉపాధిహామీ పథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో ఏమో కానీ రైతుల పాలిటి శాపంగా పరిణమిస్తున్నది. కూలీల కొరత తీవ్రరూపం దాల్చింది. కూలీలు దొరకక, దొరికినా వారు డిమాండ్ చేసిన రేట్లు చెల్లించలేక 'కాడి కిందపెట్టిన రైతులెందరో ఉన్నారు. ఎవరు అడగని జనాకర్షణ పథకాలు ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్నాయి. ఇందుకు కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఆ పథకాలు కావాలని ఎవరూ అడగలేదు. ఉద్యమించలేదు. ప్రభుత్వాలే తమంతటతామే ప్రకటించి అమలు చేస్తున్నారు. ఏమి ఆశించి ఈ పథకాలు ప్రవేశపెడుతున్నారో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. దానిపై చర్చించాల్సిన అవసరం కూడా లేదు. రైతుల విషయంలో ఆ శ్రద్ధ చూపకపోడం దురదృష్టకరం. కేంద్ర, రాష్ట్ర పాలకులు మరింత సానుభూతితో ఆలోచించాలి. ముఖ్యంగా కేంద్రపెద్దలు రైతుల విషయంలో పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని విమర్శలు మూటకట్టుకుంటున్నారు. ముఖ్యంగా పిడికెడు మంది లక్ష్మీపుత్రుల విషయంలో చూపే ఆసక్తి, శ్రద్ధలో పదోవంతు కూడా కోట్లాది మంది రైతుల విషయంలో చూపలేకపోవడం బాధాకరం. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన కేంద్ర పెద్దలు ఐదేళ్ల దాటిపోయినా రెట్టింపు సంగతి దేవుడెరుగు ఎరువులు, క్రిమిసంహారక మందులతోపాటు డీజిల్, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచి పెట్టుబడి రెండింతలు పెంచారు. మరొకపక్క వ్యవసాయానికి మూలమైన నకిలీ, నాసిరకం విత్తనాల సరఫరాను నిరోధించేందుకు, పటిష్టమైన చట్టం తీసుకురావాలనే రైతుల విజ్ఞప్తులను ఏనాడో అటకెక్కించారు. మొత్తం మీద ప్రకృతి చేస్తున్న బీభత్సం, తోటి మానవుడు చేస్తున్న దగా కారణంగానే రైతులకు ఈపరిస్థితులు దాపురిస్తున్నాయనేది నిర్వివాదం. ప్రభుత్వ వైఫల్యాలను స్వామినాథన్ కమిషన్ ఏనాడో ఎండకట్టింది. నిజమైన భారతదేశంగ్రామాల్లోనే ఉన్నదని గ్రామస్వరాజ్యం సాధించిన రోజే నిజమైన స్వాతంత్ర్యఫలాలు అందినట్లు అవుతుందని మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. మనదేశానికి సేద్యమే జీవనాధారమన్న వాస్తవాన్ని గ్రహించి మన ఆర్థిక విధానాల రూపకల్పనచేస్తేనే వాస్తవికమైన ఆర్థికాభివృద్ధిని చూడగలుగుతాం. వ్యవసాయరంగంపై చిన్నచూపు చూడడంవల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. పొరుగునున్న చైనా, తైవాన్, జపాన్, కొరియా లాంటి దేశాలు వ్యవసాయరంగంలో నూతన పరిశోధనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త కొత్త వంగడాలతో దిగుబడులు పెంచుకుంటూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకొంటూ పురోభివృద్ధి దిశలో దూసుకుపోతుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలను పాడుపెట్టి రెండు మూడు దశాబ్దాల నాటి కాలం చెల్లిన వంగడాలతో కాలం గడుపుతున్నాం. మారిన, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధిక దిగుబడినిచ్చే కొత్త వంగడాలు లేవు. ఎరువులు, పురుగుమందుల వాడకంలో మెలుకువలు కనిపెట్టలేదు, కనిపెట్టినా అధికశాతం రైతులకు వాటి పట్ల అవగాహన కల్పించడంలేదు. మార్కెటింగ్ వ్యవస్థ ఆధునీకరణలేదు. అవసరం మేరకు గోడౌన్లు లేవు, శీతలగిడ్డంగులు లేవు. ఏ సమయంలో ఏ పంటకు ఏ ధర వస్తుందో ముందుగా చెప్పే యంత్రాంగం లేదు. ఇక పంటల బీమాపథకం ఎంత అస్తవ్యస్తంగా ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇలాంటి ఎన్నోలోపాలతో మన దేశంలో వ్యవసాయ రంగం కుదేలైపోతున్నది. ఇలా ఎన్నో సమస్యలతో సతమతమౌతున్న అన్నదాతలకు ఈ అకాల వర్షాలు గోరు చుట్టుపై రోకటి పోటులా తయారయ్యాయి. ఈ నష్టాల ఊబినుండి రైతన్నలను కాపాడేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాలి. వారికి ఉన్న ఒక్క ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇతరత్రా ఎంత అభివృద్ధి సాధించినా మానవుడి జీవనానికి ఆహారం తప్పనిసరి. ఇంత పెద్ద జనాభాకు కావాల్సిన ఆహారం ఆ రైతుల 'చెమట' పుణ్యమేననే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. రాజకీయ ప్రయోజనం కోసం ప్రవేశపెట్టే పథకాలు సరే, కానీ వ్యవసాయరంగాన్ని ఈ సంక్షోభం నుండి శాశ్వతంగా గట్టెక్కించే పథకాలకు రూపకల్పన చేయాలి. ఆ కోణంలో ఎన్నో మాటలు, హామీలు ఎంతోకాలంగా ఇస్తున్నారు. కానీ అవి ఆచరణ రూపం ఎప్పుడు దాలుస్తాయో ఏమో. ఆరున్నర దశాబ్దాల క్రితం ప్రముఖ సినీకవి కొసరాజు 'కల్లాకపటం కాననివాడా లోకంపోకడ తెలియనివాడా... అంటూ రైతులను ఉద్దేశించి పాటరాస్తూ పల్లెటూళ్లల్లో చెల్లనివాళ్లు, పాలిటిక్స్‌తో బతికేవాళ్లు, ప్రజాసేవయని అరిచేవాళ్లు ఓట్లు గుంజి నిన్ను మరిచేవాళ్లు. పదవులు స్థిరమని భ్రమిసేవాళ్లు నీవేదిక్కని ఒత్తురు పదవోయ్ రోజులు మారాయి అంటూ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆ స్థితి వచ్చేరోజు, ఆరోజులు మారే రోజు ఆ కవి కల నిజమయ్యే రోజు ఎప్పుడు వస్తుందో ఏమో? ●

# కేంద్ర విధానాలతో కుంటుపడుతున్న పారిశ్రామిక రంగం!

మోటె చిరంజీవి

కరోనా సంక్షోభం ముగిసి రెండేళ్ల అవుతున్నా గాని దేశంలో పారిశ్రామిక రంగం అభి వృద్ధికి నోచుకోలేక బలహీనంగా నడుస్తున్నది. 2021 అక్టోబరుతో చూస్తే 2022 అక్టోబరులో పారిశ్రా మికోత్పత్తి సూచి మైనస్ నాలుగు శాతంలోకి జారుకోవడమే ఇందుకు నిదర్శనం. నిజానికి పారిశ్రామిక అభివృద్ధి కుంటుపడడానికి కరోనా లాక్‌డౌన్ కారణం అని అనుకోవడానికి వీలు లేదు. ఎందుకంటే తెలంగాణరాష్ట్రం పారిశ్రామిక విధానంలో ముందుకు సాగుతున్నది. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకుగాను తెలంగాణ ప్రభుత్వం టిఎస్ ఐపాస్‌ను ఏర్పాటుచేసి యువ వ్యాపారులను ప్రోత్సహిస్తుంది. 2011-2012 నుంచి 2019-2020 మధ్య పారిశ్రామికోత్పత్తి సూచి ప్రకారం సగటు వార్షిక పెరుగుదల 3.2శాతం. ఇది గత సంవత్సరాలతో పోలిస్తే చాలా తక్కువ అని చెప్పొచ్చు. 1956 ఆధారిత సూచి ప్రకారం పారిశ్రామికోత్పత్తి యేటా ఏడు శాతం కంటే ఎక్కువగా ఉండడం గమనార్హం. ఇక 2004-2005 నుండి 2014-2015 మధ్య కూడా సగటు వార్షిక వృద్ధి రేటు 5.87శాతం నమోదయింది. కానీ ఇటీవల కాలంలో పారిశ్రామిక వృద్ధిరేటు చాలా కుంటుపడిందని, దీనికే కేంద్రంలోని బిజెపి ఆర్థిక విధానాలే కారణంగా చెప్పవచ్చని ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు. పారిశ్రామిక మందగమనానికి ఆదాయ పంపిణీలో పెరుగుతున్న అసమానత చిన్న, మధ్యతరగతి తయారీ సంస్థల నిర్వీర్యం, ఎగుమతులు క్షీణించి దిగుమతులు పెరగడం కారణాలుగా చెప్పవచ్చు. పెరుగుతున్న ఆర్థిక అసమానతల వల్ల మధ్యతరగతి ప్రజల్లో కొనుగోలు శక్తి రోజురోజుకు క్షీణించడం ముఖ్యకారణంగా తెలుస్తుంది. పారిశ్రామిక ఉత్పత్తిని విశ్లేషిస్తే మూలధన వస్తువులు వినియోగ వస్తువులుగా చెప్పుకోవచ్చు. రెండు కేటగిరిల్లో వినియోగ వస్తువుల సూచిక 2011-2012 సగటు కంటే గణనీయంగా తగ్గింది. అలాగే ఎక్కువగా దిగుమతులపై ఆధారపడుతూ ఉండడం కూడా పరిస్థితులను దిగజార్చుతున్నది. ఇక నిర్మాణ ఉత్పత్తి, సేవా రంగాలు కూడా మంద గిస్తుండడంతో లక్షలమంది ఉద్యోగాలను కోల్పోతున్నారు. 2020 మార్చి నాటికి కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగాల సంఖ్య సుమారు 40 లక్షలు ఉంటే అందులో ఎనిమిది లక్షలకు పైగా ఖాళీలే. అంటే ప్రతి వెయ్యిమంది అర్హులైన జనాభాకు 16మంది మాత్రమే ప్రభుత్వరంగంలో పనిచేస్తున్నారు. 85కోట్ల శ్రామిక వర్గంలో 93 శాతం ఉద్యోగులు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. 2016లో నోట్ల రద్దు కూడా ఒక పెద్ద సమస్యగా చెప్పవచ్చు. మోడీ సర్కారు నిర్ణయం సమాజంలో పెద్ద అలజడిని రేపింది. నోట్లరద్దుతో చిన్న, మధ్య తరగతి వ్యాపారులు కుదేలవుతున్నారు. అలాగే జిఎస్టీ కూడా దెబ్బ తీసింది. మరోవైపు బడా వ్యాపారులు దీన్నే అదునుగా చేసుకొని విపరీతంగా లాభం గడిస్తున్నారు. నరేంద్రమోడీ దేశంలో పారిశ్రామికాభివృద్ధి కోసం మేకిన్‌ఇండియా అంటూ అట్టహాసంగా ప్రకటించి నిర్దేశించుకున్న లక్ష్యాలు మాత్రం ఉత్తమాటలే అయ్యాయి. పాలకుల విధానాలే కారణం అన్న విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తున్నప్పుడు ఆశ్రిత పక్షపాతంతో కొంత మంది కార్పొరేట్లకు పన్ను రాయితీలు, ఉద్దీపనలు, రుణమాఫీలు కల్పించడంతో ప్రభుత్వ ఖజానా ఖాళీ అయింది తప్ప దేశ ఆర్థిక వ్యవస్థ మాత్రం పుంజుకోలేదు. దీంతో ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా నిధులు సేకరించాలన్న తపనలో పదోవంతు జిడిపి బలోపేతం చేయాలని కేంద్రానికి ఉన్నా భారత్ వృద్ధిపదంలో నడిచేది అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మొత్తానికి లక్షలకోట్ల రూపాయల విలువైన జాతిసంపాదన అమ్మేస్తూ దేశాన్ని పేదరికంలోకి నడుపుతున్నారని అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ హయాంలో గడిచిన 8 ఏళ్లలో దేశంలో ఏడు లక్షల 84వేల 841 రిజిస్టర్డ్ కంపెనీలు మూతపడినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ సమాచారం కేంద్ర ప్రభుత్వంలో భాగమైన పెట్టుబడులు ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ నివేదిక బయటపెట్టింది. మరోవైపు గడచిన ఎనిమిది ఏళ్లలో నిత్యావసర ధరలు ఏకంగా 300శాతం పెరిగాయి. దీంతో పేద, మధ్యతరగతి వర్గాలపై పెనుభారం పడింది. గృహోపకరణలు ఇతరత్రా వస్తువుల కొనుగోలు తగ్గడంతో డిమాండ్ క్షీణించి పారిశ్రామిక అభివృద్ధి ఇదే ప్రధానమైనదని పరిశ్రమల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ●

# ఆధిపత్యపోరులో సతమతమవుతున్న సూడాన్



పిన్నింటి బాలాజీరావు

సూడాన్‌లో సైన్యం, పారామిలటరీ బలగాలమధ్య జరుగుతున్న పోరు ఉధృతంగా సాగుతోంది. సుడాన్‌లో అంతర్యుద్ధంతో ప్రపంచమే ప్రమాదంలోకి వెళ్లే పరిస్థితులు దాపురించాయి. సాయుధ బలగాలు సెంట్రల్ పబ్లిక్ ల్యాబ్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఆ ల్యాబ్‌లో పోలియో, మీజిల్స్ సహా ఎన్నో రకరకాల వ్యాధులకు సంబంధించిన నమూనాలున్నాయి. జరగకూడనిది ఏదైనా జరిగి బయటకు లీక్ అయితే జీవ వినాశనానికి దారితీసే ప్రమాదం పొంచి ఉంది. ఈ ఘర్షణల్లో మృతుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఆహారం, నీరు, నిత్యావసరాలు కరవై ప్రజలు అలమటిస్తున్నారు. ప్రాణభయంతో ఇళ్లలోనే బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. సూడాన్‌లో ఎక్కడ చూసినా బీతావాతా దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఆర్మీ, పారామిలిటరీ మధ్య జరుగుతున్న ఫైటింగ్‌లో వందలాది సాధారణ పౌరులు మరణించారు. చాలామంది మృతదేహాలు రోడ్లపైనే పడి ఉన్నాయి. కొద్ది రోజులుగా సూడాన్‌లో తుపాకుల మోత మోగుతోంది. రెండు వర్గాలుగా విడిపోయిన సైనిక కమాండర్లు అధికారం కోసం ఒకరి మీద మరొకరు దాడులు చేసుకుంటున్నారు. ఏప్రిల్15న తాజా ఘర్షణలు మొదలయ్యాయి. దేశ రాజధాని ఖార్టుమ్‌తోపాటు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు ప్రారంభమయ్యాయి. సూడాన్ సాధారణ మిలిటరీ, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ అని పిలిచే పారామిలిటరీ బలగాల మధ్య ఆధిపత్యం కోసం పోరాటం నడుస్తోంది. 2021లో సూడాన్ సైన్యం తిరుగుబాటు చేసింది. నాటి నుంచి అక్కడ సైనిక ప్రభుత్వమే పాలన సాగిస్తోంది. సూడాన్ సైన్యాధ్యక్షుడు జనరల్ అబ్దెల్ ఫతా అల్ బుర్హాన్ కనుసన్నలలో మిలిటరీ కౌన్సిల్ నడుస్తోంది. సూడాన్‌కు ఒకరకంగా ఆయనే దేశాధినేత. ఇప్పుడు సైన్యంలోని మరొక టాప్ కమాండర్ జనరల్ మొహమ్మద్ హమ్దాన్ దాగలూ తిరుగుబాటు చేశారు. ఆయననుఅందరూ హామేటీ అని పిలుస్తుంటారు. దేశంలో అత్యంత బలమైనదిగా చెప్పే ఆర్ఎస్ఎఫ్ బలగాలకు ఆయన నాయకత్వం వహిస్తున్నారు. ఇప్పుడు జనరల్ అబ్దెల్ ఫతా అల్ బుర్హాన్, హామేటీల మధ్య ఆధిపత్యపోరు మొదలైంది. సూడాన్ ఆరోగ్యవ్యవస్థ దెబ్బతింటోందని ఐరాస ఆందోళన వ్యక్తం చేసింది. సూడాన్ నుండి



భారీగా వలసలు పెరిగే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి తెలిపింది. వేలాది మంది సరిహద్దు దేశాలైన చాడ్, సౌత్ సూడాన్‌లకు వలసపోతున్నట్లు పేర్కొంది. ఇప్పటికే 20వేలమంది సూడాన్ పౌరులు సరిహద్దుల్లోని చాడ్‌కు శరణార్థులుగా వెళ్లినట్లు తెలిపిన ఐరాస సూడాన్‌లోని నాలుగువేల మంది సౌత్ సూడాన్ ప్రజలు తిరిగి తమ స్వదేశం వెళ్లినట్లు వివరించింది. ఈ సంఖ్యభారీగా పెరుగుతుందని తెలిపింది. ఇప్పటివరకు సూడాన్‌లో 8 లక్షల మంది సౌత్ సూడాన్ ప్రజలు ఉన్నట్లు ఐరాస వెల్లడించింది. ఈ క్రమంలో సౌత్ సూడాన్ నుంచి వెళ్లి సూడాన్‌లో బతుకుతున్న తమ పౌరులను స్వదేశం తీసుకొచ్చేందుకు ఆ దేశం ప్రణాళికలు రచిస్తోందని ఐరాస పేర్కొంది. సూడాన్ దేశం గురించి ఇప్పుడు ప్రపంచమంతా మాట్లాడుకుంటోంది. సూడాన్ అనేది ఆఫ్రికా ఖండంలోని ఒకదేశం. ఈజిప్టుకు దక్షిణాన ఉండే ఈ దేశం జనాభా సుమారు 4.79 కోట్లు. ప్రపంచంలోని అతిపెద్ద దేశాల్లో సూడాన్ కూడా ఒకటి. సూడాన్‌లో మెజార్టీ ప్రజలు ముస్లింలే. ఆ దేశంలోని 4.60 కోట్లమంది ఏడాదికి సగటున రూ. 61వేలు మాత్రమే సంపాదిస్తారు. అంటే సగటు రోజువారీ సంపాదన రూ.167. యుద్ధం పేరు వింటేనే చాలు ప్రపంచ దేశాలు ఉలిక్కిపడుతున్నాయి. 1914 నాటి మొదటి ప్రపంచ యుద్ధం మొదలు నేటివరకు జరిగిన, జరుగుతున్న యుద్ధాలు ప్రపంచ ఆర్థికవ్యవస్థను అతలాకుతలం చేస్తున్నాయి. జీవన భృతి కోసం సూడాన్ దేశానికి వెళ్లిన భారతీయులు చాలా మంది ఆ దేశంలో చిక్కుపడి ఉన్నారు. వారి క్షేమాన్ని గూర్చి ఇక్కడ వేల కుటుంబాలు బెంబేలు పడుతున్నాయి. స్వదేశానికి ప్రాణాలతో తిరిగి వెళతామా అని ఒకటే భయం. అలాంటి స్వదేశ వాసులకు అండగా ఉంటున్నాయి భారతీయ సైనిక దళాలు. ఆ దేశంలో చిక్కుకున్న భారతీయులను ప్రత్యేక విమానాలు, రక్షణ శాఖకు చెందిన నౌకల ద్వారా స్వదేశానికి తరలిస్తున్న భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ పేరు ఆపరేషన్ కావేరి. సూడాన్ నుంచి సురక్షితంగా బయటపడ్డ భారతీయులు అక్కడ తమకు ఎదురైన అనుభవాలను మీడియాతో పంచుకున్నారు. సూడాన్‌లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. కట్టుబట్టలతో దేశాన్ని వీడామని, మళ్లీ ఆ దేశానికి వెళ్లే ప్రసక్తే లేదని కూడా తేల్చి చెప్పారు. ఇరుగు పొరుగు ఇళ్లపై బాంబుదాడులు, గాల్లో మిసైళ్ల ఎగురుతున్న దృశ్యాలు, గన్నుతో బెదిరిస్తూ అమాయకులను దోపిడీ చేస్తున్న ఘటనలను ప్రత్యక్షంగా చూశామని చెప్పొకొచ్చారు. సూడాన్‌లోని భారతీయులందరూ దాదాపుగా తమకు ఇవే అనుభవాలు ఎదురైనట్టు చెప్పుకొచ్చారు. అక్కడ సుమారు నాలుగువేల మంది భారతీయులు ఉంటారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు 1100 మంది భారతీయులను కేంద్రం తరలించింది. ●

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం, 29 ఏప్రిల్, 2023




## శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం ఈఓగా
# శిరీష బాధ్యతలు స్వీకారం

విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు ఆంధ్రుల ఆరాధ్యదైవం బురుజుపేటలో వేంచేసిన యున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కార్య నిర్వహాధికారిగా కె శిరీష శుక్రవారం మధ్యాహ్నం ఉపకలెక్టరు కార్య నిర్వహణాధికారి కె రమేష్ నాయుడు నుంచి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం ధర్మ కర్తలు ఎన్ఎస్ఎస్సు బ్రహ్మణ్యం, ఎస్ సురేష్, సహాయ కార్య నిర్వహణాధికారి వి రాంబాబు, కార్యనిర్వహాక ఇంజనీరు సిహెచ్ వి రమణ, పి రామారావు, అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 5వేల కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు

### మే 3న సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భూమి పూజ -నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభం



విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

భోగాపురం ఎయిర్‌పోర్టు పనులకు మేనెల 3వ తారీఖున రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భూమి పూజ చేసి నిర్మాణ పనులను లాంచనంగా ప్రారంభిస్తారు. ఒకేసారి 22 విమానాలు ఆగేలా...ఏటా 1.80 కోట్లమంది ప్రయాణించేలా నిర్మాణం జరుగుతుందని, నిర్మాణ బాధ్యతలను పలు అంతర్జాతీయ విమానాశ్రయాలను నిర్మించిన రికార్డు ఉన్న జీఎంఆర్ గ్రూప్ చేపట్టింది. మొత్తం మూడు దశల్లో ఏటా 1.80 కోట్ల మంది ప్రయాణించేలా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నారు. ఇందులో భాగంగా తొలి దశలో మిగతా 13లో

# జగనన్నను మళ్ళీ దీవించండి

### జగనన్నే మా నమ్మకంలో పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ సుబ్బారెడ్డి


7లో



# ఉత్తరాంధ్ర అభివృద్ధే లక్ష్యం

### ఎంపి విజయసాయిరెడ్డి



అనకాపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని రెండేళ్ళలోనే అందుబాటులోకి తేవాలని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. పలు అంశాలపై ఆయన షోసల్ మీడియా వేదికగా శుక్రవారం స్పందించారు. ఏటా 1.80 కోట్ల మంది ప్రయాణించేలా, రూ.5000 కోట్లతో ఈ విమానాశ్రయాన్ని అభివృద్ధిచేయనున్నారని వెల్లడించారు. మొదటి దశలో ఏడాదికి60 లక్షల మంది ప్రయాణించేలా నిర్మాణంచేపట్టనున్నారని, భారీ విమానాలు దిగేలా 3.8 కి.మీ రన్‌వే ఏర్పాటు కానుందని చెప్పారు. మే నెల మూడో తారీఖన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మిగతా 13లో

# చంద్రబాబు బతుకంతా అబద్ధాలే...



విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

వైజాగ్ వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు కొత్తరాగం రాష్ట్రంలో మిగతా 13లో

**ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా అన్ని మాటలపై నాలుక మడతేస్తున్న బాబు -అధికారంలో ఉంటే పెత్తందార్లు .. అధికారంపోతే పేదలు, దళితులు బాబుకు గుర్తొస్తారు -పేరేమో దళితులది...ఇన్నోవా కార్లేమో తన అనుయాయుల ఇళ్లకు... : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున**

# తప్పుల తడక జగన్‌రెడ్డి ప్రభుత్వం

### తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి


13లో

### టీడీపీ శ్రేణులు బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తూ
# భవిష్యత్తు ఎన్నికలకు సిద్ధమవ్వాలి

### దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గండి బాబ్జీ


7లో

# భారీ బైక్ ర్యాలీలో అవంతి




7లో

### ముస్లిం మైనారిటీల సమస్యలు పరిష్కరించడం పట్ల
# కె కె రాజు చిత్తశుద్ధి అమోఘం, శ్లాఘనీయం


13లో



# అయ్యో పాపం.. ఎంతో వేధించారు...!

- శ్వేత మరణంపై వీడిన సందేహాలు - ఆడపడుచు భర్త నుంచి లైంగిక వేధింపులు - వరకట్నం కోసం రాచిరంపాన పెట్టిన భర్త, అత్తమామలు - వేధింపులు భరించలేక గతంలో సూసైడ్ ప్రయత్నం - ఆగని, భర్త వేధింపులు.. ఫోన్లో గొడవపడిన వైనం - బాధలు భరించలేక సముద్రంలోకి వెళ్లి ఆత్మహత్య


7లో

- మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు రంగంలోకి పోలీసులు
- అత్యంత వేగంగా దర్యాప్తు చేసిన త్రీ టౌన్ పోలీసులు
- భర్త, అత్తా మామ, ఆడపడుచు భర్తల అరెస్ట్

# సినిమాలు చూసి చైన్ స్నాచింగ్స్

- గాజువాక దువ్వాడ పిఎస్ పరిధిలో నేరాలు - ఇద్దరు గొలుసు, దొంగలు అరెస్ట్ - 22 గ్రాముల బంగారు, పుస్తెల తాడు, పల్సర్ బైక్, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం
పెందుర్తి నరవలో దొంగతనం చేసిన మరో ఇద్దరు అరెస్ట్


7లో

# ఫ్యాప్సీ ఎక్సెలెన్స్ అవార్డుల పోస్టర్ ఆవిష్కరణ





విశాఖపట్నం, ఏప్రిల్ 28,ప్రభాతవార్త

ఫ్యాప్సీ ఎక్సెలెన్స్ అవార్డుల ఆవిష్కరణ వేడుకలను శుక్రవారం అత్యంత సంబరంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పాల్గొన్న మంత్రివర్యులు ఆర్థిక,ప్రణాళిక, శాసనసభ వ్యవహారాలు, నైపుణ్యాభివృద్ధి, విక్షణ శాఖ, గుడివాడ అమరనాథ్, గౌరవ మంత్రివర్యులుపరిశ్రమలు, మౌళిక వసతులు, వాణిజ్య, సమాచార సాంకేతిక శాఖ ఎపి వారు ఫ్యాప్సీ ఎక్సెలెన్స్ అవార్డుల పోస్టరును, ఫిలిం‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యులు అందరు మిగతా 13లో

# పేట నియోజకవర్గం అంటే జగనన్నకు ఎంతో ఇష్టం

### బాబూరావుకు మంచి మెజార్జీ రావాలి - అట్టహాసంగా నువ్వే మా జగనన్న ప్రారంభం -వైఎస్సార్‌కు ఘననివాళ్లు


13లో



# సతీసహగమనం చేస్తానన్న జవాన్ భార్య

### దండకారణ్య అటవీ ప్రాంతంలో హృదయ విదారకర ఘటన-భర్తతో పాటే తనువు చాలిస్తానంటున్న డిఆర్‌జి జావాన్ భార్య -రోదనలతో మిన్నంటిన అటవీ ప్రాంతం - ఒప్పించిన బంధువులు


7లో

## మైలాన్ పరిశ్రమలు సేవలు మరింతగా పెరగాలి

### రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖా మంత్రి అమర్‌నాథ్

పరవాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



ఫార్మా మైలాన్ పరిశ్రమ తన సామాజిక బాధ్యతలో భాగంగా అనేక చోట్ల ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు ముందుకు రావడం సంతోషకరమని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖా మంత్రి అమర్ నాథ్ అన్నారు. మండలంలో గల తాణాం గ్రామంలో మైలాన్ పరిశ్రమ 1కోటి 15 లక్షల రూపాయలతో నిర్మించిన కమ్యూనిటి హాలును మంత్రి అమర్‌నాథ్, స్థానిక ఎంపి,ఎమ్మెల్యే సత్యవతి, అదీప్‌రాజ్, ఎంఎల్‌సి కళ్యాణి తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖా మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ మైలాన్ పరిశ్రమ యాజమాన్యం అనేక చోట్ల తన ప్లాంట్‌లు ఉన్న ఏరియాలో మౌళిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. తాణాం గ్రామం అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని అన్నారు. జలజీవన్ మిషన్ నిధులతో చేపట్టిన వాటర్ ట్యాంకు నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మైలాన్ పరిశ్రమ యాజమాన్య ప్రతినిధులు, ఏంపిపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాస్, జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు,వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు,సర్పంచ్ కన్నూరు దేవి, ఎంపిటిసి రొంగలి సునీత, ఎండిఒ హేమసుందరరావు, వైసిపి నాయకులు చుక్కరామునాయుడు, ఆర్‌డబ్ల్యుఎస్ డి ఇ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పాఠశాలకు మెగా ఫోన్ వితరణ

పరవాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



తమ కుమార్తె తమ మధ్య లేకపోయిన తమ కుమార్తె జ్ఞాపకార్ధం ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా పాఠశాల్లో సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా స్థానికంగా ఉన్న వికలాంగుల పాఠశాలకు మెగా ఫోన్ బహుకరించారు. పరవాడకు చెందిన పైల (టివి) అప్పారావు. శుక్రవారం పాఠశాల్లో జరిగిన ఒక కార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు, స్థానిక సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, ఉపసర్పంచ్ బండారు రామారావు, మాజి సర్పంచ్ చుక్క రామునాయుడు చేతుల మీదుగా అప్పారావు పాఠశాల ఉపాధ్యాయునికి మెగా ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా తమ కుమార్తె 13వ వర్ధంతి సందర్భంగా పాఠశాలకు మెగా ఫోన్ ఇవ్వడంతో పాటు విద్యార్థులకు స్వీట్లు, చాక్‌లెట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి అప్పారావు,వెన్నల సన్యాసిరావు,పైల అప్పలనాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మైలాన్ ఫార్మా పరిశ్రమ యాజమాన్యం ఆధ్వర్యంలో

### పోలీసు శాఖకు రోడ్డు భద్రతా పరికరాలు అందజేత

పరవాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



రోడ్డు భద్రతా పరికరాలు ఇచ్చి రోడ్డు ప్రమాదాల నివారణకు ముందుకు వచ్చిన మైలాన్ పరిశ్రమ సేవలు అభినందనీయమని సిఐ ఈశ్వరరావు అన్నారు. శుక్రవారం ఫార్మాసిటిలో గల మైలాన్ పరిశ్రమ వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రత కోసం వినియోగించడానికి బ్యారికేడ్‌లు, రోడ్డు రబ్బర్లు, రోడ్డు స్టడ్స్, వంటి పరికరాలు సుమారు 4.5 లక్షల రూపాయాలు వెచ్చించి కొనుగోలు చేసిన మైలాన్ పరిశ్రమ యాజమాన్య ప్రతినిధులు సిఐ ఈశ్వరరావుకు అందించారు. ఈ కార్యక్రమంలో మైలాన్ సంస్థ ప్రతినిధులు సరస్వతిరావు, డాక్టర్ యంఎన్‌రావు, మైఖెల్, సునీల్ రాయ్ వాద్వా,రామరాజు,కెజి రావు,బ్రహ్మాజి తదితరులు పాల్గొన్నారు.

## వృత్తివిద్యాకోర్సుల్లో మెరిసిన ఆణిముత్యాలు

పాయకరావుపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త





పాయకరావుపేట ప్రభుత్వజూనియర్ కాలేజీలో ఈఏడాది జరిగిన వృత్తివిద్యా కోర్సులో విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణతా ఫలితాలు సాధించినట్లు కాలేజీ ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్ శుక్రవారం తెలియచేసారు. ఇంటర్ మొదటిసంవత్సరం ఓఎస్ గ్రూపులో విద్యార్థి సాసనపల్లిహిమకు 500మార్కులకుగాను 414మార్కులు సాధించగా ఇంటర్ రెండవసంవత్సరం ఓ.ఎస్ గ్రూపులో కోమర్తిసువర్ధకు 1000మార్కులకు గాను 863మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్ ఓఎస్ గ్రూపులో అత్యుత్తమమార్కులు సాధించిన సాసనపల్లిహిమ అలాగే కోమర్తిసువర్ధ వీరిని కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్‌తో పాటుగా అధ్యాపకులు శ్రీవలి జి సుజాత మహమ్మద్ ఇషాక్ మడివాలి ఎస్‌పాపారావు అధ్యాపక సిబ్బంది తమ హర్షం తెలియచేస్తూ విద్యార్థులను అభినందించారు.

## వ్యాన్ ఢీకొన్న సంఘటనలో యువకుడు మృతి

పాయకరావుపేటరూరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



రోడ్డుదాటుతున్న యువకున్ని అతివేగంతో వచ్చిన వ్యాన్ ఢీకొన్న సంఘటనలో తీవ్రగాయాలైన యువకుడు చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పాయకరావుపేట పోలీసులు తెలియచేసారు. పాయకరావుపేట ఇందిరాకాలనీకి చెందిన అల్లుదుర్గబాబు శుక్రవారం ఉదయం నర్సీపట్నం రోడ్డు దగ్గరలోగల తాండవా జంక్షన్‌వద్ద ఎలక్ట్రికల్స్ వెళ్ళేందుకు నడుచుకుంటూ వెళుతూ రోడ్డుదాటుతుండగా తుని నుండి నర్సీపట్నంవైపు వేగంగా వస్తున్న వ్యాన్‌ఢీకొంది. ఈ సంఘటనలో దుర్గబాబు తలకు తీవ్రగాయం కాగా తుని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. మృతుడుభార్య రత్నకుమారి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసి దర్యాప్తుసాగిస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలియచేసారు.

## రూ. కోటితో సత్యవరం నుంచి ఎంఎస్‌పేటకు వెళ్ళే సిసిరోడ్డుకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు శంకుస్థాపన

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 28



రూకోటి వ్యయంతో పాయకరావుపేట మండలం సత్యవరం నుండి ఎంఎస్‌పేటకు వెళ్ళే సిసి రోడ్డునిర్మాణపనులకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు శుక్రవారం సాయంత్రం శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ముందుగా సత్యవరంలో గౌరీశంకరులను దర్శించారు. ఇందుకు సంబంధించిన టెంకాయకొట్టి ప్రత్యేక పూజలు ఆచరించారు. ఈ కార్యక్రమంలో జిల్లావ్యవసాయ సలహామండలి ఛైర్మన్ చిక్కాల రామారావు, జెడ్పిటిసి లంకసూరిబాబు, వైకాపా మండల పార్టీఅధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ గూటూరు శ్రీనివాస్, కేశనపల్లి సత్తిబాబు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు పార్టీసీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వేసవి సెలవుల్లో విద్యార్ధులను పనికిపంపరాదు

### యు.చీడిపాలెం పాఠశాల తల్లిదండ్రుల సమావేశంలో హెచ్ఎం రాజుబాబు

కొయ్యూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



వేసవిశెలవుల్లో విద్యార్థులను ఎట్టిపరిస్థితుల్లో పనికి పంపించరాదని విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మండలంలోని యు.చీడిపాలెం గిరిజనసంక్షేమ బాలుర ఆశ్రమపాఠశాల ప్రధానోపాధ్యాయుడు మిరియాలరాజుబాబు సూచించారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించిన హెచ్ఎం ఇలా అన్నారు. విద్యార్థులను శలవుల్లో బయటకు పంపకుండా ఇంటివద్దే ఉంచి, చదివించాలని కోరారు. ఇంకా బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎంతోపాటు తల్లిదండ్రులకమిటీ ఛైర్మన్ కొప్పుచెల్లాయమ్మ, సీఆర్‌టిలు కృష్ణ, భీమలింగం, తమ్మయ్య, కెల్‌ఎస్‌రావు, సుబ్బారావు, పలువురు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసులు విధులు సచివాలయమా - పోలీస్ స్టేషనా

మాకవరపాలెం ఏప్రిల్ 28 ప్రభాతవార్త



మహిళా పోలీసులు ఎవరి పరిధిలో పని చేయించుకోవాలో తెలియని స్థితిలో మండల పరిషత్ అధికారులకు స్థానిక ఎస్సైకు మధ్య అధికార బదలాయింపులో రగడ సాగుతుంది. ఈమేరకు మాకవరపాలెం మండలంలో ఇటీవల వైఎస్సార్ పింఛను సొమ్ము పట్టపగలే ప్రధాన రహదారిలో దొంగలు దర్జాగా తస్కరించిన విషయం పాఠకులకు తెలిసిందే. శెట్టిపాలెం సచివాలయ పరిధిలో పనిచేసే వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పింఛను సొమ్ము బ్యాంక్‌లో విత్‌డ్రా చేసి వెళుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. దీంతో లక్షాలాది రూపాయలు ఒక్క వ్యక్తి తీసుకువెళ్ళడం ప్రమాదం అని గ్రహించిన సిబ్బంది తన రక్షణ కల్పించాలంటూ సచివాలయ డిడిఓలకు వ్యవహరిస్తున్న పంచాయితీ కార్యదర్శులు కోరారు. తమ అధికారాలు దృష్ట్యా సచివాలయ పరిదిలో ఉన్న మహిళా పోలీసులను వెల్ఫేర్ అసిస్టెంట్‌కు రక్షణ ఉండాలని లిఖితపూర్వక అధేశాలు జారీచేసారు. ఇక్కడే వివాదం ప్రారంభమయ్యింది. డిడిఓలు తమకు ఇచ్చిన అధేశాలు విషయమై ఎస్సై రామకృష్ణారావుకు మహిళా పోలీసులు తెలియజేయడం జరిగింది. మహిళా పోలీసులు పింఛను సొమ్ము తెచ్చే వారికి రక్షణ ఇవ్వవలసిన అవసరం లేదంటూ ఎస్సై తెగేసి చెప్పారు. దీంతో శుక్రవారం పంచాయితీ కార్యదర్శులు జరిగిన సంఘటనపై ఎంపిడిఓకు ఫిర్యాదు చేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఇచ్చిన ఆదేశాలు అనుసరించి సచివాలయ పరిధిలో ఉన్న మహిళా పోలీసుతో పాటు గ్రామ వాలంటీరును రక్షణగా ఇవా ్వలని నిర్ణయించినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై ఎస్సై తమ మహిళా పోలీసులకు పనిచెప్పే అధికారం తమ లేదని చెప్పడం ఏమిటో తెలియలేదంటూ వారు ఎంపిడిఓ మండల పరిషత్ అధ్యక్షులు రుత్తల సత్యన్నాయణలకు తెలియజేసారు. సచివాలయ పరిదిలో పనిచేసే మహాళా పోలీసులు తోటి సిబ్బందితో రక్షణ నిమిత్తం లేకపోతే ఎలా అంటూ కార్యధర్శులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై స్పందించిన ఎంపిపి సత్యన్నారాయణ అక్కడ నుంచే ఎస్సైతో మాట్లాడినా ఎస్సై నుంచి సరైన సమాధానం లేకపోవడం విడ్డూరం. దీందో సచివాలయ డిడిఓలుగా మీకున ్న అధికారాలు మీరు ఉపయోగించి పనులు సక్రమంగా సాగేలా చూడాలని ఎంపిపి తెలియజేసారు. ఇదిలా ఉండగా సచివాలయ పరిధిలో పనిచేసే మహిళా పోలీసులకు జీతాలు తమ పరిదిలోనే చెల్లిండం జరుగుతుందని జిల్లా అధికారులు ఆదేశాలు మేరకు వారి విదివిధానాలు నిర్ణయించే అధికారం కూడా మాకే ఉంటుందని పంచాయితీ కార్యదర్శులు వాదిస్తున్నారు. కాగా మహిళా పోలీసులు పోలీస్-హౌస్ అధికారి పరిధిలో పనిచేయవలసి ఉంటుందని వీరికి అదేశాలు జారీచేసే అధికారం కార్యదర్శులకు లేదంటూ ఎస్సై చెబుతున్నారు. అధికారుల స్పష్టత లేని పాలనతో శాఖమద్య సమన్వయం కొరవడి చివరకూ మహిళా పోలీసులు ఎవరి అధేశాలతో విధులు నిర్వహించాలో తెలియని అయోమయ స్థితి ఏర్పంది. అధికారం కోస ం అధిపత్యం కోసం నానా హాయనారా పడుడుతున్న పంచాయితీ అధికారులు పోలీసులు వైఎస్సార్ ఫింఛను సొమ్ము సుమారు రూ,16 లక్షలు పట్టపగలు నడిరోడ్డుపై దొంగలించబడితే కించెత్తు బాధ్యతలేకుండా ఇప్పటివరకూ ఒక్క చిన్న సమాచారం కూడా సేకరించలేని స్థితిలో ఉంది. ప్రభుత్వ సొత్తు ప్రజలు సొమ్ముపై లేని బాధ్యత శాఖల పరంగా వారి అధికార అధిపత్యం కోసం అవస్థలు పడుతుంటే చూసేవారికి విడ్డూరంగా కనిపిస్తుంది.

## పాఠశాల సామాజికతనిఖీపై శిక్షణాకార్యక్రమం

కొయ్యూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



పాఠశాలల సామాజికతనిఖీ (సోషల్ ఆడిట్)పై శుక్రవారం మండలకేంద్రంలోని సిఎహెచ్ స్కూలు (బాలురు-1) లోఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా శిక్షణాకార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంఇఓ బోడంనాయుడు మాట్లాడుతూ పాఠశాలల్లో జరిగే మిడ్‌డేమీల్సు నిర్వహణ, నాడునేడు, బోధన, బోధనేతర అంశాలు, నిధులువినియోగం, బాత్‌రూంలవాడకం వంటి అన్ని అంశాలను పాఠశాల యాజమాన్యంతోపాటు తల్లిదండ్రులకమిటి పర్యవేక్షణ, భాగస్వామ్యం ఉండటమే ఈ కార్యక్రమ ఉద్ధేశ్యమని తెలిపారు. అలాగే మండలంలోని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ సామాజికతనిఖీలను సమీక్షించుకుని, యధార్థంగా పాఠశాలల వివరాలు యాప్‌లో ఈనెల 29తేదీలోపు పొందుపర్చాలని కోరారు. ఈ ఒక్కరోజు శిక్షణాకార్యక్రమంలో స్టేట్ రిసోర్స్‌పర్సన్స్ కె.భాస్కర్రావు, ఎంఎస్ఎన్‌పడాల్, అలాగే మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమాజహితం.. మనందరి అభిమతం

### 'ఆత్మీయ సమావేశం'లో సిఐ స్వామినాయుడు, ఎస్ఐలు రాజారావు, లోకేష్

కొయ్యూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



పోలీసు శాఖ, జర్నలిజం వృత్తులు వేరైనా లక్ష్యమొక్కటేనని. ఒకరికొకరు పరస్పరం సహకారం అందించుకుని సమాజహితానికి చేతనైనంతలో పాటుపడదామని విలేకరులను ఉద్దేశించి కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు, ఎస్ఐ రాజారావు, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం మండలంలోని విలేకరులతో ఆత్మీయసమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ సమాజంలోని చెడును పారద్రోలి మంచిని నిలబెట్టాలంటే పోలీసుశాఖకు విలేకరుల సహకారం అవసరమన్నారు. గ్రామాల్లోని సమస్యలను బయటకు వెలికితీయడంతోపాటు వివిధ ప్రభుత్వశాఖల్లోని అవినీతిని వేలెత్తిచూపించే విలేకరులు పరోక్షంగా సమాజానికి సేవచేసినట్టేనన్నారు. మండలంలోని గంజాయి, నాటుసారా వంటి నిషేధితపధార్థాల క్రయవిక్రయాలను నిరోధించాడంలో తమశాఖకు విలేకరులు ఎంతోగానో సహకారం అందిస్తున్నారన్నారు. తమశాఖలో కూడా ఒకవేళ లోపాలుంటే సూచిస్తే సరిచేసుకుంటామన్నారు. ఈ సంధర్భంగా సీనియర్ పాత్రికేయులు ఆంధ్రప్రభ సత్యనారాయణను దుశ్శాలుకప్పి సన్మానించి జ్ఞాపిక అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న విజన్‌విలేకరి నగేష్‌ను కొయ్యూరు సిఐ స్వామినాయుడు, ఎస్ఐ రాజారావు, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్, ఇతరసిబ్బంది పరామర్శించి ఆరోగ్యంపై ఆరాతీసారు.

## మన్నెం వీరుడు అల్లూరి 99వ వర్ధంతి సంధర్భంగా

### కొయ్యూరులో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

కొయ్యూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు 99 వర్ధంతి సంధర్భంగా మే నెల 3 నుండి మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంవద్దగల గ్రౌండ్‌వేదికగా జిల్లాస్థాయి క్రికెట్‌టోర్నమెంట్ ప్రారంభించనున్నట్టు నిర్వాహకుల్లో ఒకరైన అనిశెట్టిచిరంజీవి శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈమేరకు నిర్వహణ భాగస్వాములు సురబోయిన శ్రావణ్‌కుమార్, కురుజుశ్రీనుబాబు, రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం, పిడి అంబటినూకరాజు, ఖాన్ తదితరులతో కలిసి టోర్నమెంటు ప్రచారపోస్టర్లను ఆవిష్కరించారు. ఎంట్రీఫీజు రూ.2000అని, మేనెల1న టీమ్‌లను డ్రాతీయడం జరుగుతుందని, మ్యాచ్‌లను క్రికెట్‌పీస్‌బాల్‌తో నిర్వహించడం జరుగుతుందని, క్రికెట్‌కిట్ అందుబాటులో ఉందని వివరించారు. ఈ టోర్నమెంటు ప్రధమబహుమతి రూ.50వేలు, ద్వితీయబహుమతి రూ.23వేలు అని వివరించారు. ఎంట్రీలు జరుగుతున్నాయని, ఆసక్తిగల టీమ్‌లు అంబటినూకరాజు 9494669958, వేణు 7288093041, నాగు 8309616624, 9491913746 సెల్‌నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఊటనీరే 'గతి'..లేకుంటే తీరదు 'దాహార్తి'

### తాగునీటికై ఊటగెడ్డపై ఆధారపడ్డ 'గరిమండ'

కొయ్యూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



ఆ గ్రామంలోని గిరిజనులకు ఊటనీరే గతి..లేదంటే వారి దాహార్తితీరే సౌకర్యమేలేదు. ఇది ప్రస్తుతం మండలంలోని బూదరాళ్ల పంచాయితీ, గరిమండ సంతవీధి గిరిజనుల దుస్థితి. ఈ గరిమండగ్రామంలో ఉమారు మూడువీధులుండగా, వీరిలో సంతవీధిలోనే ఎక్కువసంఖ్యలో గిరిజనులు నివశిస్తున్నారు. అయితే గ్రామంలోని ఈ వీధిప్రజల తాగునీటికష్టాలను గుర్తించిన పోలీసుశాఖ అధికారులు గ్రామంలో మంచినీటిమోటారు, ట్యాంకు నిర్మించారు. దీనితో అప్పటినుండి వారి కష్టాలు తీరినట్టయింది. ఇటీవల ఈ మోటారు పాడైపోవడంతో గ్రామస్థులు చందాలతో మరొక మోటారు ఏర్పాటుచేసుకుని. పోలీసుశాఖ ఏర్పాటుచేసిన ట్యాంకుకు నీరును అందించి తద్వారా దాహార్తి తీర్చుకునేవారు. దురదృష్టవుశాత్తూ కొత్తగా ఏర్పాటుచేసిన మోటారుకూడా పాడైపోవడంతో ఇక గ్రామంలోని ఈ వీధిప్రజలకు తాగునీటికష్టాలు ప్రారంభమయ్యాయి. గతకొన్ని రోజులుగా దూరంగా ఉండే ఊటగెడ్డలకువెళ్లి మహిళలు తాగునీటిని తోడుకుంటున్నారు. ఊటగెడ్డల్లోని నీరు రక్షితనీరు కాదని తెలిసినప్పటికీ గ్రామస్థులకు ఈ నీరు తాగకతప్పడంలేదు. ఇప్పటికైనా సంభంధితశాఖ అధికారులు స్పందించి విద్యుత్‌మోటారును అమర్చి తమకు తాగునీటిసౌకర్యం పునరుద్ధరించాలని గ్రామగిరిజనులు వేడుకుంటున్నారు.

## మహిళ ఆత్మహత్యకు కారకులైన వర్తనాపల్లికి చెందిన ఇద్దరు మహిళలకు, వ్యక్తికి ఐదు సంవత్సరాలు జైలుశిక్ష

పాడేరు, ఏప్రిల్ 28,ప్రభాతవార్త

ముగ్గురు వ్యక్తులు ఒక మహిళలను నానా దుర్భాషలాడుతూ తీవ్ర మవస్థాపానికి గురిచేయడంతో జీవితంపై విరక్తి చెంది ఫ్యాన్‌కు ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై ఈమె చావుకు కారకులైన ముగ్గురు వ్యక్తులకు ఒక్కోక్కరికీ ఐదు సంవత్సరాలు జైలుశిక్షతో పాటు వేయి రూపాయలు చొప్పున జరిమానా చోడవరం కోర్టు సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ తీర్పును వెల్లడించినట్టు పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ వెల్లడించారు. శుక్రవారం సిఐ సుధాకర్ స్థానిక విలేకరులకు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.2021 నవంబర్ 28వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో పాడేరు మండలం వర్తనాపల్లి గ్రామంలో నివసిస్తున్న సొనాయి గంగరాజు మాస్టార్ కుమారు శివరామకృష్ణ ఇంటి ప్రక్కనే మోసి చంద్రకళ, మోస నాగలక్ష్మి,కంబడి శివశంకర్ నివసిస్తున్నారు. శవరామకృష్ణ ఇంట్లో వాడుతున్న వృధా నీరు ముద్దాయిలైన చంద్రకళ,నాగలక్ష్మి, శివశంకర్ ఇంటివైపు వస్తున్నాయని గత వారం రోజులుగా గొడవ పడుతూ వస్తున్నారు. దీంతో నీరు రాకుండా వుండేలా ఆ ప్రదేశంలో మరమ్మత్తులు చేయించారు. నవంబర్ 27వ తేదీ రాత్రి వాళ్ళ కారును అడ్డంగా పెట్టి ముగ్గురు ముద్దాయిలు ఫిర్యాదు చెల్లి అయినా గాయిత్రితో పైన పేర్కొన్న ముగ్గురు వ్యక్తులు గొడవకు దిగారు.అంతేకాకుండా మరుసటి రోజు నవంబర్ 28వ తేదీన కూడా ఉదయం కూడా గాయిత్రి,అమె తల్లితో కూడా ముద్దాయిలు గొడవకు దిగారు. అంతేకాకుండా గాయిత్రిని పలు దుర్భాషలాడుతూ పలు ఆరోపణులు చేస్తూ మగవాళ్లతో తిరుగుతున్నావంటూ దూషించారు.దీంతో తల్లి కలుగజేసుకొని వాళ్లతో మనకు గొడవదేనికి అంటూ గాయి త్రి తల్లీ మేకలను కాయడానికి కొండకు వెళ్లిపోయి తిరిగి 11 గంటల సమయంలో ఇంటికీ తల్లి వచ్చి చూస్తే గాయిత్రి ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు ఉరిపోసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని సిఐ సుధాకర్ తెలిపారు.దీంతో పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు కేసు నమోదు చేసి గాయిత్రి ఆత్మహత్యకు కారకులైన వర్తనాపల్లి గ్రామానికి చెందిన మోసి చంద్రకళ,మోస నాగలక్ష్మి,కంబడి శివశంకర్‌లపై కేసు నమోదు చేసి ముద్దాయిలపై ఐపిసి సెక్షన్ 306,34 కింద కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్‌ను చోడవరం కోర్టు చార్జ్‌సీటును ఫైల్ చేశారు. దీంతో కేసు వాదోపావాదనలు అనంతరం శుక్రవారం చోడవరం సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ పైన పేర్కొన్న ముగ్గురు ముద్దాయిలకు ఒక్కోక్కరికి ఐదు సంవత్సరాలు జైలు విధించడమే కాకుండా వేయి రూపాయలు చొప్పున జరిమాన విధించినట్టు సిఐ సుధాకర్ తెలిపారు. ఈ కేసును ప్రభుత్వం తరుపున ఎపిపి వేచలపు వెంకటరావు వాధించారని సిఐ సుధాకర్ తెలిపారు.

## 30న ఆదివారం విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

### వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి

### పాడేరు విద్యుత్ శాఖ ఎఈ ప్రభాకర్‌రావు

పాడేరు, ఏప్రిల్ 28,ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులను చెల్లించేందుకు ఈనెల 30వ తేదీ(ఆదివారం) కూడా విద్యుత్ కార్యాలయం తెరిచి ఉంటుందని ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి బిల్లులు చెల్లించుకోవచ్చిన విద్యుత్ శాఖ పాడేరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.విద్యుత్ నెలసరి బిల్లును జారీ చేసిన పదిహేను రోజుల్లో గా చెల్లించాలని యెడల గృహ మరియు వ్యాపారేతర వినియోగదారులకు నెలకు నూటికి 1.50 పైసలుచొప్పున ఆలస్యంగా చెల్లించిన రోజులకు తదుపరి బిల్లులో అపరాధ రుసుము వేయబడునని ఎఈ ప్రభాకర్‌రావు స్పష్టం చేశారు. కావునా విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లులు చెలించి సహకరించాలని అలాగే ఆదివారం 30వ తేదీ సెలవ దినం అయినా విద్యుత్ బిల్లులు చెల్లించడానికి విద్యుత్ శాఖా కార్యాలయం తెరిచి ఉంటుందని ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎఈ ప్రభాకర్‌రావు సూచించారు.

## జనసేన పార్టీ పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహార్

### నక్కపల్లి రాక ఘనస్వాగతం పలికిన జనసైనికులు

నక్కపల్లి, ఏప్రిల్, 28 ప్రభాతవార్త



విజయనగరం పర్యటనకు కార్లవాహన శ్రేణితో వెళుతున్న జనసేనపార్టీ పిఎసి ఛైర్మన్

నాదెండ్ల మనోహార్‌కు అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి బోడపాటి శివదత్ ఆధ్వర్యంలో జనసైనికులు ఘనస్వాగతం పలికారు. ఈ సంధర్భంగా జనసేనపార్టీ రాష్ట్రకార్యదర్శి బోడపాటి శివదత్ నాదెండ్ల మనోహార్‌ను గజమాలతో సత్కరించారు. కాగిత ఎంపిటిసి జనసేన నాయకులు ఆకేటిగోవిందరావు నాదెండ్లమనోహార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోన తాతారావు, కురందాసు అప్పలరాజు, పిక్కిస్వామి, వెదుళ్ళప్రసాద్, పైలారమణ, అల్లాడ రమణబాబు, బంగారిబంగార్రాజు, కోసూరిరాజు, బొందిగుర్రన్న. జగన్నాధరావు,పిక్కిగోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

## సైకో పోవాలి... సైకిల్ రావాలి

### బాబుతోనే అభివృద్ధి సాధ్యం- ఇదేం ఖర్మ కార్యక్రమంలో యనమల

అన్నవరం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



కాకినాడ జిల్లా తునిమండలం తాళ్ళూరు తిమ్మాపురం గ్రామాలలో సీనియర్ నాయకులు యనమల కృష్ణుడు అధ్యక్షతన ఇదేంకర్మ రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా శాసనమండలి ప్రతిపక్ష నాయకులు పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, తుని నియోజకవర్గ టిడిపి ఇంచార్జి యనమలదివ్య హాజరయ్యారు. ఈసందర్భంగా యనమలరామకృష్ణుడు మాట్లాడుతూ రాష్ట్రం అన్నివిధాలా వెనకబడిపోయిందని యువతకు ఉపాధిలేదని సైకోపాలన పోయి సైకిల్ పాలన రావాలని, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అని అన్నారు. నియోజకవర్గ టిడిపి ఇంచార్జి యనమలదివ్య మాట్లాడుతూ ముస్లిమ్ సోదరులకు రంజాన్‌తోఫా ఇచ్చిన ఘనత చంద్రబాబు అని బడుగుబలహీన వర్గాల ప్రజలను ఆదుకున్నది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పొల్నాటి శేషగిరి, ఇనుగంటి సత్యనారాయణ, సుర్లలోవరాజు, జక్కన రఘునాయుడు, రాంబాబు, తమరాన రామకృష్ణ, అవుగొడ్డి వెంకటరమణ, యడ్లసత్యనారాయణ, తమరాన గోపాలకృష్ణ, సుర్లసూర్యనారాయణ, యర్రలోవరాజు, కొల్లుబుజ్జి, తమరాననాయుడు, మాణిక్యం, సుబ్బారావు, ఎస్‌కెఖాదర్బాబా, ఎస్‌కెహుస్సేన్, ఎస్‌కె ఆదామ్‌అనా ్సరీవల్లి, కురందాసు వెంకటరమణ, లాలంనాయుడు, అరిగేలా నర్సింహమూర్తి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాజువాక నాలుగుర్లో జంక్షన్‌కు గుడివాడ గురునాధరావు సర్కిల్‌గా పేరు

### జీవీఎంసీ కౌన్సిల్‌లో ఆమోదం- అభినందనలు తెలిపిన కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్

గాజువాక, ఎప్రిల్28, ప్రభాతవార్త.





గాజువాక నాలుగురోడ్ల జంక్షన్‌కు గుడివాడ గురునాధరావు సర్కిల్‌గా పేరు పెట్టడానికి శుక్రవారం జీవీఎంసీ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ గుడివాడ గురునాధరావు గురించి మాట్లాడుతూ స్వర్గీయ గుడివాడ అప్పన్న దంపతులకు 1955 అక్టోబర్ 11న జన్మించిన గుడివాడ గురునాధరావు చిన్నప్పటి నుంచి చురుకుగా ఉండేవారని, గాజువాక కళాశాలలో విద్యాభ్యాసం చేస్తూ, సేవా కార్యక్రమాలు చేసేవారని అన్నారు. వారి తండ్రి అప్పన్న సర్పంచ్ స్థాయి నుంచి పెందుర్తి ఎమ్మెల్యేగా ఎన్నికైన 9నెలలకే స్వర్గస్థులు కావడంతో గురునాధరావు ప్రజల అభీష్టం మేరకు పూర్తిస్థాయి రాజకీయాల్లో అడుగుపెట్టారు. 1980లో మింది యువజన కాంగ్రేస్ అధ్యక్షులుగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, 1989లో పెందుర్తి శాసన సభ్యులుగా ఎన్నికై, 1991లో నేదుమల్లి జనార్ధన్‌రెడ్డి కేబినేట్‌లో రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ మంత్రిగా నియమితులై, ప్రజలకు అత్యంత చేరువయ్యారు. గాజువాకలో అనేక మందికి ఇళ్ళ పట్టాలు ఇచ్చి ఆదుకోవడంతో అక్కడ ఆయన పేరిట కాలనీ ఉంది. గాజువాకలో త్రాగునీటి సమస్యని పరిష్కరించారు. ప్రజల ఇబ్బంది పడకుండా ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులో ఉండాలని, ఎమ్మార్వో ఆఫీస్, కోర్టు, పోలీస్ స్టేషన్, విద్యుత్ కార్యాలయం ఒకే చోట ఏర్పాటు చేసిన ఘనత గుడివాడ గురునాధరావు గారిదే. అదే విధంగా ప్రజెంట్ మెడికల్ హబ్‌గా డవలప్‌మెంట్ అవుతున్న ఆరిలోవ ఒకప్పుడు నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతం. అలాంటి ప్రాంతంలో 12,000ఇళ్ళ పట్టాలు ఇవ్వడమే కాకుండా, విద్యుత్, నీటి సరఫరా, రోడ్డు సదుపాయం కల్పించి ఆర్టీసీ బస్సులు తిరిగేటట్లు చేసి, ఆ ప్రాంత అభివృద్ధికి నాంది పలికింది గురునాధరావే. అదే రీతిన కైలాసగిరి పర్యాటక ప్రాంతంగా ఆనాడే గుర్తించి శంకుస్థాపన చేసి, అభివృద్ధికి కృషి చేశారు. అలాగే కేజీహెచ్‌లో కార్డియాక్ విభాగాన్ని స్టీల్‌ప్లాంట్ ఫ ండ్స్ తీసుకొచ్చి అభివృద్ధి చేశారు. ఇలా ఎన్నో మంచి పనులు ద్వారా ఇటు విశాఖ జిల్లాను, అటు ఉత్తరాంధ్రను అభివృద్ధి బాటలో నడిపించిన ఘనత గుడివాడ గురునాధరావుదే. ఆయనను ఎంతగానో ప్రజలు అభిమానించారో అన్నదానికి నిదర్శనం నేటి ఈ కౌన్సిల్. దాదాపు 20సంవత్సరాలు పైన అయినా చెక్కుచెదరని అభిమానంతో ఆయన పేరు మీద సర్కిల్ ఏర్పాటు చేయమని ప్రజలు ముక్తకంఠంతో కోరుకోవడం అతని మంచితనంకు నిదర్శనం. ఆమోదం తెలిపిన మేయర్ గొలగాని హరివెంకటకుమారికి, అధికారుతకు, తోటి కౌన్సిల్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు గుడివాడ అనూష లతీష్ తెలిపారు.

## అధికార విద్యుత్ కోతలు లేవు : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు



మాడుగుల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ఈ ఏడాది అధికార విద్యుత్ కోతలు ఏమీ లేవని ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్‌బాబు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కే.కోటపాడు విద్యుత్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రజలకు అవసరమగు నాణ్యమైన విద్యుత్తును ఎల్లవేళలా అందించుటకు చర్యలు తీసుకుంటున్నామని ఎటువంటి విద్యుత్ కోతలు లేవని స్పష్టం చేశారు. ఈదురుగాలులు, ప్రకృతి వైపరీత్యాల వలన అప్పుడప్పుడు విద్యుత్తుకు అంతరాయం ఏర్పడు తుందని ఆయన అన్నారు. మండలంలోలో వోల్టేజ్ సమస్య గుర్తించి అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. విద్యుత్తు రక్షణ చర్యలో భాగంగా పొట్టి స్తంభాల ఉన్న చోట వాటి స్థానంలో పొడవు స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వ్యవసాయ మోటార్లకులో వోల్టేజ్ సమస్యతోపాటు మోటార్లు రక్షించబడాలంటే ప్రతి ఒక్క రైతు వారి వ్యవసాయ పంపు చెట్లకు నాణ్యమైన కెపాసిటర్లు అమర్చుకోవాలన్నారు. దీనివలన విద్యుత్ సమస్య కొంత వరకు తీరుతుందన్నారు. వ్యవసాయం పంప్ సెట్లకు 9గం.లు నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నామ న్నారు. చౌడువాడ గ్రామంలో 5 సింగల్ ఫేస్ ట్రాన్స్‌ఫారములు ఇప్పటికే అమర్చడం జరిగిందన్నారు. విద్యుత్ సరఫరా మరింతగా మెరుగుపడుటకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు లైన్లు ఆధునీ కరించడం జరుగుతుందన్నారు. విద్యుత్ వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎల్లవేళలా తమ సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని ఆయన అన్నారు. ప్రజలకు విద్యుత్ అంతరాయము కలిగి తమ సిబ్బందితో పరిష్కరించబడకపోతే 1912కి కాల్ చేయమని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్తు అవసరాలను అనుగుణంగా గ్రామంలో అదనంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని, వినియోగదారులకు సమస్య ఉంటే నేరుగా విద్యుత్ కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చని ఆయన చెప్పారు.

## విజృంభిస్తున్న దోమలు-పట్టించుకోని అధికారులు





యలమంచిలి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో కాలువల పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది. అసలే ఎండాకాలం దానికి తోడు సాయంత్రం అయితే దోమల అధికంగా ఉండటంతో ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్నారు. పట్టణంలో కనీసం ప్రజా ఆరోగ్య శాఖ వారు కాలవలు మందు జల్లడం పిచికారి చేయడం పూర్తిగా మానివేశారని ఎక్కడా జాడ కనబడటం లేదని కనీసం వారానికి ఒకసారి అయినా బ్లీచింగ్ వేసిన సందర్భాలు కూడా లేవని అధికారులు వచ్చినప్పుడు వారు వస్తున్న ప్రదేశాల్లో రోడ్డుకు ఇరువైపులా ముగ్గును వేస్తున్నారని కానీ కనీసం వీధుల్లో ఉన్న కాలవలు దగ్గర బ్లీచింగ్ జిల్లాలనే ఆలోచన కూడా మున్సిపల్ అధికారులకు లేదని దీనికి తోడు దోమల అధికంగా ఉండటంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా మున్సిపాలిటీ ప్రజా ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి కాలవులకు మందు పిచికారీ చేయించి వారానికి ఒకసారి అయినా బ్లీచింగ్ జల్లే ఏర్పాట్లు చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. యలమంచిలి పట్టణ ప్రజలకు ఓ పక్కన దోమలు బెడద మరో పక్క కుక్కలు, కోతులతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ మధ్యకాలంలోనే మంచినీటి కుళాయిల నిర్మాణం కోసం రోడ్లు కూడా తవ్వేశారు. కుక్కల బారి నుండి పట్టణ ప్రజలను కాపాడాలని ఓ పక్క మున్సిపల్ సమావేశంలో స్వయంగా కౌన్సిలర్లు మున్సిపల్ వైస్ చైర్మన్ ఫిర్యాదులు చేస్తున్నారని ఇంకా సామాన్యుడు పరిస్థితి ఏమిటి? అని వీరికి ఎంత చెప్పినా మున్సిపాలిటీలో ఏ ఒక్కరికి చలనం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి కోతులు బెడద నుండి కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ బలోపేతానికి చర్యలు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, ఏప్రిల్ 28,ప్రభాతవార్త

జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ సుమిత్ కుమార్ ప్రకటించారు. అందులో భాగంగా ప్రస్తుతం ఉన్న రెడ్‌క్రాస్ సొసైటీ కార్యవర్గాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత కార్యవర్గం ఆసక్తికరంగా విధులు నిర్వహించక పోవటాన్ని గుర్తించటం జరిగిందన్నారు. జిల్లాలో గిరిజన ప్రజలకు అవసరమైన సేవలు అందించటం, రక్తనిల్వలు పెంపొందించగలగటంలో ఆసక్తి గల పట్టుదల, నిజాయితీలతో అత్యంత ఉత్సాహకంగా పనిచేయటానికి ముందుకు వచ్చే సభ్యులతో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయటానికి నిర్ణయించినట్లు కలెక్టర్ వివరించారు. అందుకు ఆసక్తి గల ప్రస్తుత రెడ్‌క్రాస్ జీవిత సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మీడియా మిత్రుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలక్టర్ తెలిపారు. వారి నుండి ఎంపిక చేసిన అభ్యర్ధులతో నూతన కమిటీ ఏర్పాటు చేసి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీని బలోపేతం చేయటంతో పాటు రెడ్‌క్రాస్ సంస్థ కార్యకలాపాలను విస్తృతం చేస్తామని కలక్టర్ వివరించారు.

## చింతలవీధిలో ఇంటింటికి డ్రై డే ఫ్రైడే కార్యక్రమం



పాడేరు, ఏప్రిల్ 28,ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు పాడేరు మండలంలోని చింతలవీధి ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో చింతలవీధి సచివాలయంలోని నడిమివీధి గ్రామంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని సచివాలయం పరిధిలోని అన్ని గ్రామాల ఆశ కార్యకర్తలతో నిర్వహించారు. ప్రతి ఈ ఇంటింటికి వెళ్లి నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి, నిల్వ ఉన్న నీటిని పారబోశారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ శెట్టి నాగరాజు, కృష్ణవేణి ప్రజలను అవగాహన కల్పిస్తూ ఈ ఎపిడిమిక్ సీజన్‌లో ఆరోగ్య కార్యకర్తలకు ప్రజలందరూ సహకారం అందించాలని, ఎవరికైనా అనారోగ్యం సంభవిస్తే స్థానిక ఆశ కార్యకర్తలకు సమాచారం అందించి వారిద్వారా వైద్య సేవలు ఉచితంగా పొందాలని, ఇంటి లోపల ఫ్రీజ్, వాషింగ్ మెషిన్‌లలో నీరు నిల్వ ఉండటం మూలంగా దోమలు వ్యాపించి ఈ సీజన్లో మలేరియా డెంగ్యూ వ్యాధుల వలన అనారోగ్యం చెందుతామని, ప్రాణానికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, అందరూ కచ్చితంగా దోమతెరలు వాడాలని సూచించారు. గ్రామంలో ఇంటి పక్కన మురుగు కాలువలు ఉండకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని వారానికి ఒకరోజు నీరు పట్టుకునే డ్రమ్ములను, కుండీలలో నిల్వ నీరును ఎవరికి వారు పారబోయాలని డ్రమ్ములను- కుండీలను ఆరబెట్టుకోవాలని వాళ్లు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు కళావతి, నారాయనమ్మ, ఈశ్వరమ్మ, పార్వతమ్మ, భానుమతి, కళావతి, బుల్లమ్మ పాల్గొన్నారు.

## ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కారించాలి

### సిఐటియు ఆధ్వర్యంలో పాడేరు జిల్లా ఆసుపత్రి కార్మికులు నిరసన : జిల్లా కో-ఆర్డినేటర్‌కి వినతిపత్రం




పాడేరు, ఏప్రిల్ 28,ప్రభాతవార్త

ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డుల సమ స్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు జిల్లా కమిటీ అధ్వర్యంలో పాడేరు జిల్లా ఆస్పత్రి వద్ద కార్మికులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎల్.సుందరరావు మాట్లాడుతూ అల్లూ రి సీతారామరాజు జిల్లా పరిధిలో పాడేరు జిల్లా, అరకు ఏరియా, ముంచంగిపుట్టు చింతపల్లి ఆసుపత్రుల్లో గత 20సం.ల నుండి పారిశుద్ధ్య కార్మికులు గాను సెక్యూరిటీ గార్డులుగాను పనిచేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం రూ.16 వేలు చెల్లిస్తున్నామని చెబుతున్నప్పటికీ పారిశుద్ధ్య కార్మికులకు గరిష్టంగా రూ.9 వేల నుండి రూ.10,700 సెక్యూరిటీ గార్డ్లకు రూ.8366 మాత్రమే కాంట్రాక్టర్లు చెల్లిస్తున్నారని పిఎఫ్, ఈఎస్ఐ కార్మికుల నుండి వసూలు చేస్తున్నప్పటికీ యజమాన్యం పిఎఫ్,ఈఎస్ఐ చెల్లించడం లేదు. తక్షణమే కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి వైద్య విధాన పరిషత్ ద్వారా జీతభత్యాలు చెల్లించాలని. పాడేరు జిల్లా ఆసుపత్రిలో 200 పడకలకుగాను వంద పడకల సిబ్బందితోనే పనిచేస్తున్నామని అరుకు ఏరియా ఆసుపత్రిలో 150 పడకలకు గాను 100 పడకల సిబ్బందితోనే పనిచేస్తున్నాము పని భారం ఎక్కువై తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని సరిపడా సిబ్బంది నియమించాలని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన పేసిల్ యాప్ రద్దు చేయాలని, ప్రతి నెల జీతాలు సక్రమంగా చెల్లించాలని, పని పరికరాలు యూనిఫామ్ సక్రమంగా పంపిణీ చేయాలని జీతంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, ముత్యాలమ్మ, పుణ్యవతి, శివ, సింహాచలం, రాజేశ్వరి, కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జిటి పోస్టుల రద్దు నిర్ణయం ఉపసంహరించుకోవాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు

పాడేరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

విద్యారంగంలోని సంస్కరణలు పేరిట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్ గిరిజన ప్రాంతాల్లో 204 ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేయడం వల్ల గిరిజన విద్యార్థులకు, నిరుద్యోగులకు తీవ్రమైన నష్టం కలుగుతుందని గిరిజనులు నవనాగరిక జనజీవన స్రవంతిలో భాగమై తాము అభివృద్ధి సాధించాలంటే విద్య ఒక్కటే మార్గం అయినప్పటికీ ఉపాధ్యాయ పోస్టులు రద్దు పరచడం అన్యాయం ఈ నిర్ణయం గిరిజనుల జీవించే ప్రాథమిక హక్కు రద్దు పరచడమే రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు పేరుతో పాఠశాలలను అందంగా ముస్తాబు చేస్తూ మరోవైపు పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులన్నీ కుదించడమంటే గిరిజనులకు ప్రాథమిక విద్య అందని ద్రాక్షనే నేడు గిరిజన ప్రాంతంలో ప్రాథమిక పాఠశాలలన్నీ ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారిన పరిస్థితి ఈ పరిస్థితిలో పేద గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందుతుంది ఇప్పటికే గిరిజన ప్రాంతంలో చాలా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని గిరిజనులు ఎన్నో సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా నేడు పోస్టులు రద్దు చేయడాన్ని యూటీఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులు టీ.చిట్టిబాబు అధ్యక్షులు వై.విల్సన్‌బాబు సహ అధ్యక్షులు సిహెచ్ నాగేశ్వరరావు, ఎం.కవిత, కోశాధికారి కే కృష్ణ, కార్యదర్శులు పి కృష్ణయ్య, కే ఆదిరెడ్డి, కే రఘునాథ్, యు.వెంకటనారాయణ, ఎం.ధర్మారావు ఎస్.రాజబాబు పి.దేముడు ఖండించారు. ప్రభుత్వం గిరిజనుల విద్య ఉన్నతికి దెబ్బ తీసే

## రాష్ట్రానికి మళ్లీ జగనే సీఎం కావాలి : శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



పాడేరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

అర్హులందరికీ సంక్షేమ పథకాలను ఇంటివద్దకే అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే రాష్ట్ర ప్రజలంతా కోరుకుంటున్నారని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండల కేంద్రంలో జగనన్నే మా భవిష్యత్తు- మా నమ్మకం నువ్వే జగన్, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పీపుల్స్ సర్వేలో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు అందించిన పుస్తకాల్లో పలు ప్రశ్నలు చదివి వినిపించి వాటి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. గృహ యజమానుల అనుమతి మేరకు ఇళ్లకు స్టిక్కర్లను అంటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్న నేపథ్యంలో ప్రతి గడపలోనూ మళ్లీ జగన్మోహన్ రెడ్డి సీఎంగా రావాలని బలంగా కోరుకుంటున్నారని ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి అన్నారు. వైఎస్ఆర్‌సీపీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షులు, స్థానిక జెడ్పీటీసీ డా.మత్స్యరాస వెంకటలక్ష్మి, సర్పంచ్ కిముడు రాంబాబు, ఎంపీటీసీ మత్స్యరాస విజయకుమారి, మండల అధ్యక్షుడు నూర్మనీ మత్స్యకొండంనాయుడు, మాజీ మార్కెట్ కమి టీ మాజీ చైర్‌పర్సన్ మత్స్యరాస గాయత్రీ, లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, సచివాల యం కన్వీనర్ అడపా బాబురావు, సీనియర్ నాయకులు మత్స్యరాస బంగార్రాజు, కురిడే వలసయ్య, లకే అబ్బాయి దొర, వంజరి శ్రీనివాస్ నాయుడు, సోషల్ మీడియా కన్వీనర్ సాగేని లక్ష్మణ్, నూర్మనీ శ్రీని వాస్ నాయుడు, వార్డు మెంబర్ మంజెలిమణి, గృహసారథులు కొర్రప్రసాద్, పాపిటిరాజు పాల్గొన్నారు.

## రంపచోడవరం మినీ విద్యాశాఖ కార్యాలయం ఏర్పాటు చేయాలి



పాడేరు, ఏప్రిల్ 28,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా భౌగోళికంగా వైవిధ్యంగా ఉన్న పరిస్థితుల్లో ఉపాధ్యాయుల సమస్యల ప్రాతినిధ్యం కొరకు సుమారు 250కిలోమీటర్లు ప్రయాణం చేసి జిల్లా విద్యా కార్యాలయానికి చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కావున జిల్లా విద్యాశాఖ అధికారి వారు రంపచోడవరం కేంద్రంగా జిల్లా మినీ విద్యాశాఖ కార్యాలయాన్ని నిర్వహించాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారి సలీం భాషను కలిసి వినతిపత్రాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.మహేశ్వరరావు, సహా అధ్యక్షులు సి.హెచ్.నాగేశ్వరరావు టి.చిట్టిబాబు, కె.రఘునాథ్, ఎం.ధర్మారావు, పి.దేవుడు, ఎస్.కన్నయ్య అందజేశారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డీఈఓను కోరారు.

## జనసేన పార్టీ నాయకులు కుమారుడిని ఆశీర్వదించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు

భీమునిపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు భీమిలి నియోజకవర్గం నాయకులతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. శుక్రవారం జనసేన పార్టీ 2వ వార్డ్ నాయకులు నీలాపు శంకర్ రెడ్డికి కుమారుడు జన్మించాడని తెలుసుకొని, వారు బిడ్డని ఆశీర్వదిస్తూ నీలాపు శంకర్ రెడ్డి దంపతులకు అభినందనలు తెలిపారు. కె.నాగబాబుకి, పంచకర్ల సందీప్‌కి శంకరరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

## బాధితులకు ఆర్థిక సహాయం



భీమునిపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

జీవీఎంసీ 2వ వార్డు సంతపేట రెడ్డి వీధిలో కొయ్య మాలతి అనే వ్యక్తి 27న మరణించింది. ఆమెకు వైఎస్సార్ భీమా పథకం కింద లక్ష రూపాయలు మంజూరు అయిందని తక్షణ సాయం క్రింద రూ.10వేలు మరణించిన వ్యక్తి కుమారుడు కొయ్య ఉదయకుమార్‌కు వార్డ్ అధ్యక్షులు చిల్ల భాస్కరరెడ్డి, ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్ చేతులమీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యనారాయణ స్వామి టెంపుల్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ సరగడ నాగిరెడ్డి, బీసీ షెల్ సెక్రటరీ తెడ్లపు అప్పలరాజు, ఎస్. నాగిరెడ్డి, చేట్ల ఎల్లయ్య రెడ్డి సూరిబాబురెడ్డి, యూత్ నాయకులు నీలాపు సురేష్‌రెడ్డి, ఎస్.అప్పారావు, సచివాలయ సెక్రటరీ శ్రీహరి, వాలంటీర్ పాల్గొన్నారు.

## భారీ బైక్ ర్యాలీలో అవంతి

భీమునిపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమం రేపటితో ముగియనున్న నేపథ్యంలో శుక్రవారం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తగరపువలస అంబేద్కర్ విగ్రహం నుంచి భీమిలి జోన్ అంబేద్కర్ విగ్రహం వరుకూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహంకి పూలమాలలు వేసి సుమాంజలి ఘటించి అవంతి చేతులు మీదుగా మా నమ్మకం నీవే జగనన్న కేకు కటింగ్ చేసి జై జగన్ జై అవంతి నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ర్యాలీగా జై జగన్ జై అవంతి నినాదాలతో తమ ప్రియతమ నేత అవంతితో పాటుగా బైక్‌లతో భారీ ర్యాలీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంను ఉద్దేశించి అవంతి శ్రీనివాస రావు మాట్లాడుతూ పాదయాత్రలో ఏవైతే మాటిచ్చారో వాటిని మాట తప్పకుండా మడం తిప్పకుండా ఇచ్చిన హామీలు కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హతే ప్రామాణికంగా నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని ప్రజలకు ఎంత చేసినా తృప్తి చెందకుండా ఇంకా ఏదైనా చేయాలనే ఆలోచనతో మా నమ్మకం నీవే జగనన్న అనే వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టి యంయల్ఏ నాయకులు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు గడప గడపకు వెళ్ళి ఈ నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై వివరించి ప్రచారం చేసి 175 నియోజకవర్గాలలో ఏ సమస్యలు ఉన్నా ఆయా ఆయా నియోజకవర్గాల వారీగా గుర్తించి వాటిని సంపూర్ణంగా నెరవేర్చి వారి కళ్ళల్లో ఆనందం చూడటమే ఆయన లక్ష్యం అని మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమం రాబోయే ఎన్నికల్లో గెలుపుకు ఎంతో దోహద పడుతుందని గడప గడపకు వెళ్ళినప్పుడు ప్రజలు నుంచి వైసిపి ప్రభుత్వంపై మంచి స్పందన రావడం మాకు చాలా సంతోషంగా ఉందని పేద మధ్యతరగతి ప్రజలు మహిళలు ఇలా ప్రతీ ఒక్కరు మళ్ళీ జగనే ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వైసిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్నను మళ్ళీ దీవించండి

### జగనన్నే మా నమ్మకంలో పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి

విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ఎటువంటి అవినీతి లేకుండా సంక్షేమ పథకాలను నేరుగా ఇంటికి అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని వైఎస్సార్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. మంత్రి అమర్నాథ్ నేతృత్వంలో కసింకోట మండలం తాళ్లపాలెంలో శుక్రవారం నిర్వహించిన జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో సుబ్బారెడ్డి వెంట మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రభుత్వం విప్ కరణం ధర్మశ్రీ తదితరులు ఉన్నారు. తాళ్లపాలెం జంక్షన్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తర్వాత వీరు గడప గడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మమ్మల్నీ మీ దగ్గరికి పంపించారు ప్రభుత్వ పథకాలు సమక్రమంగా అందుతున్నాయా? అంటూ సుబ్బారెడ్డి ఆయా ఇళ్ల యజమానులను ప్రశ్నించారు. పథకాలన్నీ బాగా ఆదుతున్నాయని వారి సమాధానం ఇచ్చారు. ప్రజామద్దతు పుస్తకంలో ఉన్న ప్రశ్నలను సుబ్బారెడ్డి లబ్దిదారులను అడిగారు గత ప్రభుత్వం పాలన ఎలా ఉందని ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి పథకాలు అవినీతికి తావులేకుండా అందుతున్నాయా అని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో మళ్లీ జగన్మోహన్‌రెడ్డికి ప్రశ్నించగా లబ్దిదారులు అందరూ ప్రభుత్వానికి జగన్మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ పథకాలు ఇలా కొనసాగలంటే తిరిగి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని సుబ్బారెడ్డి విజ్ఞాప్తి చేశారు. అనంతరం సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం జగనన్నే మా నమ్మకం వంటి కార్యాక్రమాలతో ప్రజల్లోకి వెళ్లినప్పుడు ప్రజల నుంచి మంచి స్పందన కనిపిస్తుందని ప్రభుత్వం అందజేస్తున్న పథకాల వల్ల కుటుంబాలు బాగుపడ్డాయని వారికి అందిన లబ్ది మొత్తాన్ని అంకెలతో సహా చేప్తున్నారని సుబ్బారెడ్డి చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై చంద్రబాబునాయుడు ఎల్లో మీడియా తప్పుడు ప్రచారాలు చేస్తోందని అవి కరెక్ట్ కాదని కార్యక్రమాలకు హాజరవుతున్న ప్రజల స్పందనే స ్పష్టం చేస్తోందని సుబ్బారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా జనం తరలివచ్చారు.

## టీడీపీ శ్రేణులు బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తూ భవిష్యత్తు ఎన్నికలకు సిద్ధమవ్వాలి

### దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గండి బాబ్జీ

విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

వార్డు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్లు, క్లస్టర్ అండ్ యూనిట్ ఇన్‌చార్జిలు బూత్ కన్వీనర్లు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన ట్రైనర్లు విశాఖ పార్లమెంట్ ఐటీడీపీ అధ్యక్షులు కోట నరేష్, విశాఖ పార్లమెంట్ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి పాశర్ల తరుణ్ ఆదిత్య, విశాఖ పార్లమెంట్ ఆర్‌టిఎస్ కోఆర్డినేటర్ మహమ్మద్ గౌస్ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ వినీత్ తదితరులు శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈసమావేశంలో గండి బాబ్జి మాట్లాడుతూ నూతన ఓటర్ల చేరిక ఓటర్ల తొలగింపు అంశాలపై వార్డు పార్టీ అధ్యక్షులు క్లస్టర్ అండ్ యూనిట్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. అదేవిధంగా ఓటర్ల హౌస్ హోల్డ్ మాపింగ్ నిర్వహించి పార్టీ కార్యక్రమాలను ప్రభుత్వ వైఫల్యాలను వారి దృష్టికి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా తొలగింపుల జాబితా సరిగా జరిగిందా లేక పార్టీ ఓటర్లు ఎవరైనా అక్రమంగా తొలగింపబడ్డారా అనేది పరిశీలించి అవసరమైతే వారిని తిరిగి చేర్చేలా కృషి చేయాలన్నారు.

## సతీ సహగమనం చేస్తానన్న జవాన్ భార్య

### దండ కారణ్య అటవీ ప్రాంతంలో హృదయ విదారకర ఘటన -భర్తతో పాటే తనువు చాలిస్తానంటున్న డీఆర్‌జీ జావాన్ భార్య -రోధనలతో మిన్నంటిన అటవీ ప్రాంతం -ఒప్పించిన బంధువులు

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

మావోయిస్టులు దంతెవాడ జిల్లాలో మందుపాతర పేల్చిన ఘటనలో హృదయ విదారకర ఘటన చోటు చేసుకుంది. ఈఘటనలో మృత్యువు ఒడిలో చేరిన ఓ జవాన్ భార్య సతీసహగమనం చేస్తానంటూ ఛితి పైకి చేరిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. నిండు నూరేళ్లు కలిసి జీవనం సాగిస్తామని ఏడగడుగులు వేసిన తన భర్త కానరాని లోకాలకు వెల్లడాన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోయారామె. దీంతో ఆమె తన భర్తతో పాటే తననూ కూడా సజీవ దహనం చేయాలంటూ కన్నీరు మున్నీరుగా విలపిస్తూ చితిపై పడుకోవడం స్థానికులను కలిచి వేసింది. అత్యంత విషాదకరమైన ఈ సన్నివేశాన్ని చూసిన స్థానికులు ఒక్కసారిగా ఘొల్లుమని ఏడవడంతో ఆ అటవీ ప్రాంతమంతా కూడా అర్తానాదాలతో దద్దరిల్లిపోయింది. దంతెవాడ జిల్లా అటవీ ప్రాంతంలో మందుపాతర పేల్చిన ఘటనలో 10 మంది డీఆర్జీ జవాన్లు, ఒక డ్రైవర్ మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. మందుపాతర పేల్చివేత ఘటనలో చనిపోయిన జవాన్ల మృతదేహాలకు నివాళులు అర్పించిన తరువాత వారి స్వగ్రామాలకు పంపించారు అధికారులు. బీజాపూర్ జిల్లా నిరం గ్రామానికి చెందిన లఖ్ము మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లారు. జవాన్ లఖ్ముకు అంత్యక్రియలు నిర్వహించేందుకు గ్రామ సమీపంలో చితిని సిద్ధం చేయగా ఆయన భార్య తులే మద్కామి తాను కూడా భర్తతోనే కలిసి అనంతవాయువులో కలిసిపోతానంటూ చితిపై పడుకున్నారు. జీవిత భాగస్వామిగా ఇద్దరం ఒక్కటైన రోజు చివరి శ్వాస వరకూ కలిసే జీవిస్తామనికున్నామని, మందుపాతర రూపంలో తన భర్త తనకు దూరం అయ్యాడంటూ మద్కామి కన్నీరుమున్నీరుగా విలపించారు. వైవాహిక బంధంతో ఒక్కటైనందును తాను కూడా ఆయనతో పాటే చివరి శ్వాస విడుస్తానంటు రోధించిన తులే మద్కామి తన భర్తతో పాటు తనను కూడా ఇదే చితిపై దహనం చేయాలంటూ అభ్యర్థించిన తీరు స్థానికులను కలిచివేసింది. సతీసహగమనాన్ని మరిపించే విధంగా లఖ్ము భార్య తులే మద్కామి భర్తతో పెనవేసుకున్న బంధాన్ని గుర్తు చేసుకున్న వారి బంధువులూ, లఖ్ము చివరి చూపు చూసేందుకు వచ్చిన వారంతా చలించిపోయారు. ఓ వైపున రోధిస్తూనే మరో వైపున తులే మద్కామిని మెప్పించేందుకు ఆదివాసీ బిడ్డలు తీవ్రంగా శ్రమించారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోవాలని, వారిని దిక్కులేని వారిని చేయకూడదంటూ బంధువులు సర్ది చెప్పి ఒప్పించడంతో చివరకు ఆమె చితిపై నుండి కిందకు దిగారు. ఆ తరువాత జవాన్ లఖ్ము అంత్యక్రియలు నిర్వహించారు వారి బంధువులు. 2016 నుండి డీఆర్జీ జవాన్‌గా సేవలందిస్తున్న లక్మకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని తెలిపారు.

## అయ్యో పాపం... ఎంతో వేధించారు..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని ఆర్కే బీచ్‌లో అనుమానాస్పద స్థితిలో శవమై కనిపించిన గర్భిణీ శ్వేత మరణంపై ఉన్న ట్విస్ట్ లను పోలీసులు ఛేదించారు. అత్యంత వేగంగా దర్యాప్తు గావించి శ్వేతది ఆత్మహత్యగా నిర్ధారించారు. అయితే శ్వేత ఆత్యహత్యకు గల కారణాలను మాత్రం ఛేదించారు. శ్వేత ఆత్మహత్య చేసుకోవడానికి ప్రధాన కారణాలు ఆడపడచు భర్త నుండి లైంగిక వేధింపులు, అలాగే భర్త, అత్తమామల నుండి వరకట్న వేధింపులుగా దర్యాప్తులో తేల్చారు. దీంతో శ్వేతా మరణం చుట్టూ పరిభ్రమిస్తున్న ట్విస్టులన్నీ తొలగిపోయి నేరస్తులు అరెస్ట్ అయ్యారు. శ్వేత కేసుకు సంబంధించిన వివరాలను శుక్రవారం సాయంత్రం సిటీ పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నగర పోలీస్ కమిషనర్ సీఎం త్రివిక్రమ వర్మ తెలియజేసారు. లాంఛనంగా కట్నకానుకలతో వివాహం జరిపించారు. విశాఖ నగరంలోని దొండపర్తి, పాలకవీధికి చెందిన భగాది రామ(47) డిఆర్ఎమ్ రైల్వే ఆసుపత్రిలో అటెండర్‌గా పనిచేస్తుంది. ఆమె చిన్న కుమార్తె శ్వేత మంగళగిరి నాగార్జున యూనివర్సిటీలో బీటెక్ సివిల్ ఇంజనీర్ చేసింది. ఈ మేరకు నడుపూరు, ఆర్.హెచ్ కోలనికి చెందిన గురువెల్లి మణికంఠతో గత ఏడాది ఏప్రిల్ 15వ తేదీన ఉక్కు కళ్యాణమండపంలో శ్వేతను ఇచ్చి వివాహం జరిపించారు. వివాహం సమయంలో కట్నంగా రూ.12 లక్షల 50 వేలు, 20 తులాల బంగారం, 90 సెంట్ల భూమిని ఇచ్చారు. పెళ్ళైన తర్వాత శ్వేతపెదగంట్యాడలోని నడుపూరులో భర్త, అత్తమామలతో కలిసి ఉంటోంది

### లైంగిక, వరకట్న వేధింపులు

ఎన్నో కొత్త ఆశలతో మెట్టింటిలో అడుగుపెట్టిన శ్వేతకు అడుగడుగునా భర్త, అత్తమామల నుండి వరకట్న వేధింపులు మొదలయ్యాయి. అదనపు కట్నంతో పాటుగా శ్వేత పేరుపై ఉన్న 90 సెంట్ల భూమిని తన పేరు మీదకు మార్చాలని భర్త మణికంఠ ఇబ్బంది పెట్టాడు శ్వేతను శారీరకంగా, మానసికంగా వేధిస్తూ వచ్చారు. ఇదిలా ఉండగా శ్వేతకు ఆడపడుచు భర్త ఎన్ని సత్యనారాయణ అలియాస్ సత్యం రూపంలో లైంగిక వేధింపులు మొదలయ్యాయి. గత ఏడాది ఆగస్టు నెల శ్రావణ మాసంలో శ్వేతతో ఆడపడుచు భర్త సత్యం అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో ఆ విషయాన్నీ భర్త, అత్తమామలకు చెప్పినప్పటికీ శ్వేతా మాటలను పట్టించుకోకుండా తిరిగి సత్యంకే మద్దతు తెలిపారు. అంతేకాకుండా అత్తమామల నుండి శారీరిక, మానసిక వేధింపులకు గురౌతూ వచ్చింది. ఒక సారి శ్వేత పుట్టింటికి వెళ్ళినప్పుడు చిన్న వివాదానికే భర్త, శ్వేతతో పందెం కాసి మానసికంగా వేధించడంతో ఆమె భరించలేక ఆత్మహత్యకు ప్రయత్నించగా స్థానికుల సహకారంతో తల్లి రామ తన కుమార్తెను రక్షించుకోగలిగింది. ఇదిలా ఉండగా గత ఏడాది డిసెంబర్‌లో శ్వేత గర్భం దాల్చింది. ఐదు నెల తర్వాత శ్వేతను తన భర్త మణికంఠ పుట్టింటిలో విడిచిపెట్టాడు. ఉన్నటుండి భర్త మణికంఠ ఆఫీస్ పని నిమిత్తం భార్యకు చెప్పకుండా హైదరాబాద్ కు వెళ్ళాడు. భార్యకు తరచూ ఫోన్ చేస్తూ ఏదోవిధంగా మానసికంగా వేధిస్తూ వచ్చాడు. అదే రకంగా ఈ నెల 25న కూడా శ్వేతకు ఫోన్ చేసి గొడవ పడ్డాడు. ఇటు భర్త పెడుతున్న మానసిక వేధింపులు, అటు అత్తమామలు పెడుతున్న వరకట్న వేధింపులతో పాటుగా అన్నిటికన్నా ఆడపడుచు భర్త పెట్టిన వేధింపులు భరించలేకపోయింది. తనువు చాలించాలని నిర్ణయించుకొని ఈ నెల 25న అత్తవారింటి నుండి అదృశ్యమై ఆర్కే బీచ్‌లోకి వెళ్లి ఆత్మహత్య చేసుకొంది. మరుసటి రోజు శ్వేతా మృతదేహాన్ని వై.ఎం.సి.ఏ ఎదురుగా ఉన్న సాగర తీరానికి శ్వేతా విగత జీవిగా కొట్టుకొచ్చింది.

### పోలీసుల వేగవంతమైన దర్యాప్తు...

విశాఖ నగరంలో సంచలనం సృష్టించిన వివాహిత శ్వేత మృతి కేసు అనేక మలుపులు తిరిగింది. శ్వేత మరణంపై ఎన్నో సందేహాలు తలెత్తాయి. దీంతో విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన మూడవ పట్టణ పోలీసులు అత్యంత వేగంగా దర్యాప్తు గావించి ట్విస్టులను బయటపెట్టారు. రెవెన్యూ అధికారులతో కలిసి పంచనామా నిర్వహించారు. మృతురాలి తల్లి రామా ఇచ్చిన ఫిర్యాదు మేరకు అన్ని కోణాల్లో విచారణ జరిపారు. శ్వేత ఆడపడుచు భర్త సత్యం లైంగిక వేధింపులకు పాల్పడినట్టు విచారణలో తేల్చారు. అలాగే భర్త, అత్తమామలు కూడా వరకట్న వేధింపులకు పాల్పడినట్టు తేల్చారు. ఈ మేరకు భర్త మణికంఠ, అత్తమామలు శాంతరావు, పుష్పావతి, ఆడపడుచు భర్త సత్యంలపై గృహ, లైంగిక వేధింపుల కింద మేం కేసు నమోదు చేశారు. ఐపీసీ సెక్షన్ 354, 498(ఏ) కింద కేసు రిజిస్టర్ చేసి నిందితులను అరెస్ట్ చేశారు.

### శ్వేతాది ఆత్మహతే : సీపీ త్రివిక్రమ వర్మ

విశాఖ ఆర్కే బీచ్‌లో అనుమానాస్పద స్థితిలో శవమై కనిపించిన ఇరవై నాలుగేళ్ల శ్వేత మృతదేహానికి వైద్యులచే పోస్టుమార్టం నిర్వహించారు. కేజీహెచ్‌లో ముగ్గురు వైద్యుల బృందం పోస్టుమార్టం నిర్వహించి, ప్రాథమిక నివేదికను పోలీసులకు అందించారు. శ్వేత మృతదేహాన్ని తల్లి రమ, బంధువులకు అప్పగించారు. గురువారం శ్వేతా మృతదేహానికి కాన్వెంట్ కూడలి సమీపంలో స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. శ్వేత ఒంటి మీద ఎలాంటి గాయాలు లేవని, పోస్టుమార్టం మొత్తాన్ని వీడియోగ్రఫీ చేయించామని కావున శ్వేతాది ఆత్మహత్యగా నిర్ధారించామని ఈ సందర్భంగా సీపీ త్రివిక్రమ వర్మ మీడియాకు తెలియజేశారు.

## సినిమాలు చూసి చైన్ స్నాచింగ్స్

విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త

చైన్ స్నాచింగ్స్ ఎలా చేయాలో క్రైమ్ సినిమాలు, యూట్యూబ్ వీడియోలు చూసి నేర్చుకొన్నారు. నడుచుకొని వెళ్తున్న మహిళలను టార్గెట్ చేసి గొలుసు దొంగతనాలకు పాలపడ్డారు. విసక నగరంలో గాజువాక, దువ్వాడ ప్రాంతాలలో జరిగిన చైన్ స్నాచింగ్స్‌పై దృష్టి పెట్టిన పోలీసులు నేరస్తులను కనిపెట్టి అరెస్ట్ చేశారు. వీటికి సంభందించిన వివరాలను శుక్రవారం ఫాలోయిన్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపి త్రివిక్రమ వర్మ వెల్లడించారు. సంధ్యా నగర్ జంక్షన్, దువ్వాడ సెక్టార్-1 ప్రాంతానికి చెందిన వడ్డాది సుజాత(47) ఈ నెల 19వ తేదీ మధ్యాహ్నం 3.40 గంటల సమయంలో దువ్వాడ, సంధ్యానగర్ జంక్షన్ నుండి తన ఇంటికి నడుచుకొని వెళ్తుంది. ఆ సమయంలో ఇద్దరు వ్యక్తులు ఒక పల్సర్ బైక్ మీద తన దగ్గరకు వచ్చి ఈ రోడ్ ఎటువైపు వెళుతుంది అని అడగ్గా, ఆమె సమాధానం చెప్తున్న సమయంలో బైక్ వెనుక కూర్చున్న వ్యక్తి ఆమె మెడలో ఉన్న సుమారు 25గ్రాముల బంగారు గొలుసును తెంపుకొని పరారయ్యారు. అలాగే సుందరయ్య కాలనీ బస్సు స్టాప్, శ్రీనగర్, గాజువాకకు చెందిన ద్రాక్షరపు రమణమ్మ (40) ఈ నెల 25న మధ్యాహ్నం 2.45గం.ల సమయంలో శ్రీనగర్, ఆఫిసిఅల్ కాలనీ రోడ్ నెం.5లో నడుచుకొని వెళ్తుండగా, ఇద్దరు వ్యక్తులు ఒక బైక్ మీద తన ఎదురుగా వచ్చి, బైక్ వెనుక కూర్చున్న వ్యక్తి ఫిర్యాది మెడలో గల సుమారు 2 తులాలు బంగారు పుస్తుల త్రాడును తెంపుకొని పరారయ్యారు. దీంతో బాధితులు సంబంధిత పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ఆదేశాల మేరకు గాజువాక, దువ్వాడ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు గావించి చైన్ స్నాచింగ్స్ చేసింది విజయనగరంకు చెందిన శ్రామిక్ నగర్, చినగంట్యాడ, గాజువాకలో నివాసం ఉంటున్న బెహార మణికంట శ్రీనివాస రావు(27), మోర్ సూపర్ మార్కెట్ దగ్గర, చినగంట్యాడ, గాజువాకకు చెందిన సూరిశెట్టి జగదీశ్వర రావు (27) లుగా గుర్తించారు. నిందితులను చినగంట్యాడ వద్ద శుక్రవారం అదుపులోకి తీసుకొని చోరీ సొత్తును స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

### యూట్యూబ్, సినిమాల్లో చూసి నేరాలు..

నేరస్తులు చెడు వ్యసనాలకు బానిసై, తమ వ్యసనాలకు సంపాదన చాలక, సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గొలుసు దొంగతనాలు చేయడానికి సిద్ధమైయ్యారు. నిందితుల్లో ఒకరైన జగదీశ్వరరావు నడుపూరులో గల సంస్కార్ స్కూల్ బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మరో నేరస్తుడు బెహార మణికంఠ శ్రీనివాసరావు జోమాటో ఫుడ్ సంస్థ ఫుడ్ డెలివరీ బాయ్ గా పనిచేస్తున్నాడు. చైన్ స్నాచింగ్ నేరాలు ఎలా చేయాలో అని యూట్యూబ్, క్రైమ్ సినిమాల ద్వారా చూసి నేర్చుకొని ఈ గొలుసు దొంగతనాలకు పాల్పడినట్టు దర్యాప్తులో వెల్లడించారు. నింతులకు గతంలో ఎలాంటి పాత నేర చరిత్ర లేదని పోలీసులు వెల్లడించారు.

### పెందుర్తి, నరవలో దొంగతనం చేసిన మరో ఇద్దరు అరెస్ట్..

పెదనరవ గ్రామం, పెందుర్తికి చెందిన ముదెండ్ల వెంకటలక్ష్మి (30) ఇంటిలో ఉండే గవర జయలక్ష్మి అనే మహిళ ఈ నెల 24న ఇంటికి వెళ్లి కాసేపు మాట్లాడి వెళ్ళిపోయింది. అనంతరం వెంకటలక్ష్మి అత్త ఇంటి లోపల నుండి తలుపు దగ్గరగా వేసి పడుకున్నారు. మరుసటి రోజు ఉదయం నిద్రలేచి చూసేసరికి ఇంటి తలుపులు తీసి ఉండి వెంకటలక్ష్మి మెడలో బంగారం పుస్తుల తాడు దొంగిలించబడినట్టు గుర్తించారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెందుర్తి క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నేరస్తులు ఎన్.ఏ.డి కొత్తరోడ్‌కు చెందిన అకుళ్ళ రితిక్ (24), గండిపేట, పెద్దనరవ, పెందుర్తికి చెందిన గవర జయలక్ష్మి (26)లుగా గుర్తించారు.

## సీతం ఎన్.ఎస్.ఎస్. యూనిట్ కొండకరకంలో ప్రత్యేక శిబిరం



మాధవధార, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. యూనిట్ కొండకరకం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం 5వ రోజు కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు గ్రామ ప్రజలకుఇ విద్యార్థులకు బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరంలో సర్పంచ్ రాంబాబు, హెడ్మాస్టర్ సతీశ్వరరావు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థపై ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లను సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రా మింగ్ ఆఫీసర్ ఎన్.సతీష్ కుమార్ అభినందించారు.

### కలెక్టర్ ఎ.మల్లిఖార్జున్‌ను కలిసిన రీజనల్
## జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ డా.వి.సుందర్



మాధవధార, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
ప్రభుత్వం డా.వి.సుందర్‌ని విశాఖపట్నం రీజనల్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గా పదోన్నతి కల్పించగా శుక్రవారం విశాఖపట్నంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు.

## రవాణా శాఖలో వాహనాల వేలం

మాధవధార, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
వివిధ తనిఖీలలో స్వాధీనం చేసుకున్న వాహనాలన్ని 8వతేదీ మధ్యాహ్నం 4గం.కు ఉప రవాణా కమీషనర్ కార్యాలయంలో వేలం వేసేందుకు నిర్ణయించామని జిల్లా రవాణా శాఖ ఉప రవాణా కమీషనర్ ఇన్‌చార్జి విజయ ప్రకాష్ పత్రిక ముఖంగా తెలిపారు. గడువు పూర్తయినా నిబంధనల మేరకు అపరాధ రుసుము, పన్నులు చెల్లించకుండా వాహనాలను వదిలివేసిన వారి నుంచి స్పందన లేక పోవడంతో బహిరంగ వేలానికి నిర్ణయించామని తెలియజేశారు. రవాణా శాఖ నిబంధనల ప్రకారం వేలం వేయబడును. వేలం రోజునకు ముందు సదరు యజమానులు/ పైనాన్షియర్స్ కట్టవలసిన పన్నులు, అపరాధ రుసుము చెల్లించి వాహనాన్ని తీసుకు వెళ్ళవచున్నని తెలిపారు. లేనిచో తదుపరి ఎటువంటి తాఖీదు లేకుండా వాహనాలను వేలం వేయబడునని ఇతర అంశాలన్ని నోటీసు బోర్డులో పరిశీలించు కోవాలన్నారు. సీజు చేసిన వాహనాలను మద్దిలపాలెం, విశాఖపట్నం, వాల్తేర్, సింహాచలం 110 డిపోలలో, గంభీరం మరియు ఆఫీసు డ్రైవింగ్ ట్రాక్ నందు ఉంచామన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు ధరావత్తు మొత్తం రూ.10వేలు చెల్లించి వేలం పిదప పాట మొత్తము సొమ్ము అదే రోజు చెల్లించి వాహనాలను 3 దినములలో తీసుకొని వెళ్ళనిచో పాటదారుని సొమ్ము ప్రభుత్వంనకు జమచేయబడును తిరిగి ఇవ్వబడదని తెలయజేయడమైనది మరిన్ని వివరాలకు రవాణా శాఖ కార్యాలయం, విశాఖపట్నం నందు పని వేళల్లో సిబ్బందిని అడిగి తెలుసుకోవచ్చునన్నారు వాల్తేరు డిపోలో ఉంచిన వాహనాల మొత్తం వేలం ఉంటుందని తెలిపారు.

## ప్రజల సమస్యలు పరిష్కారమే నా ధ్యేయం
### చోడవరం నియోజకవర్గం అభివృద్ధి నా లక్ష్యం -ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



చోడవరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
ప్రజల సమస్యలను పరిష్కరించి తద్వారా చోడవరం నియోజక వర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చోడవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు ధర్మశ్రీ చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం ఆరు గంటల నుంచి బుచ్చయ్యపేట మండలం దిబ్బిడి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని గడపగడపలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సర్పంచ్ మాణిక్యం భాష, వైస్ ఎంపీపీ గొంప చినబాబుతో కలిసి ఎమ్మెల్యే ప్రతి గడపకు పర్యటిస్తున్నారు. దిబ్బిడి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ప్రజలకు ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తెలియపరిచారు. అతి ముఖ్యంగా నాడు నేడు లోదిబ్బిడి జిల్లా పరిషత్ హైస్కూలు కార్పొరేట్ స్కూలు మించి అభివృద్ధి చేశామన్నరు. అలాగే నాడు నేడులో ఎంపీపీ స్కూల్ అభివృద్ధి చేశామన్నరు. జగనన్న కాలనీ దిబ్బిడి గ్రామంలో ఇల్లు లేని వాళ్ళకి ఇల్లు స్థలాలు ఇచ్చి, ఇల్లు కట్టుకోవడానికి ఇల్లు స్కీమ్ ఇచ్చి పేదలకు ఎంతో ఉపకారం చేశామన్నరు. గ్రామ సచివాలయం నూతన భవన నిర్మాణం, రైతు భరోసా రైతులకు నష్టపోకూడదని రైతు భరోసా ద్వారా ఆర్థిక చేయూతనిస్తున్నామన్నారు. అదే రైతు భరోసా ద్వారా రైతులు పండించిన పంట కొనుగోలు, పండించడానికి విత్తనాలు సరఫరా చేస్తున్నారు. అలాగే నూతన రైతు భరోసా భవనం నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమాలు పథకాలు, అభివృద్ధి పనులు దిబ్బిడి గ్రామంలో జరుగుతున్నాయనీ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అందుబాటులోకి వచ్చామని, ఇన్ని చేస్తున్న ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణ చేస్తున్నాయని వాటిని ప్రజలంతా ఏకస్తులై తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## మేడిచర్లలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



మాడుగుల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కె.కోటపాడు మండలం మేడిచర్ల గ్రామంలో శుక్రవారం జరిగిన ఇదేమి ఖర్మ రచ్చబండ కార్యక్ర మంలో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైలా మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ విధానాల మూలంగా నిరుద్యోగ యువత, రైతులు,దళిత, గిరిజన వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి పీవీజీ కుమార్, కె.కోటపాడు మండలం పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్, మాజీ ఎంపీటీసీ, గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు పూడి నారాయణమూర్తి, అనకాపల్లి పార్లమెంటరీ యువత ఆర్గనైసింగ్ సెక్రటరీ పూడి శ్రీను, క్లస్టర్ ఇన్చార్జి లెక్కల మల్లేశ్వరరావు, జూరెడ్డి రాము, సబ్బవరపు రామునాయుడు, లెక్కల అవతారమూర్తి, లెక్కల అప్పల నాయుడు, బందారు నరసింహనాయుడు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మే 1 నుండి చోడవరంలో ఉషా మార్షల్ ఆర్ట్స్‌లో ఉచిత శిక్షణ శిబిరం



చోడవరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ, అనకాపల్లి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు మే 15 తేదీ నుండి 31 వ తేదీ వరకు చోడవరం లో గణేష్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉషా మార్షల్ ఆర్ట్స్‌లో 16సం.ల లోపు బాల బాలికలకు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ శుక్రవారం తెలియజేశారు. ప్రతిరోజు ఉదయం 6గం.ల నుండి 8గం.కు వరకు సాయంత్రం 5గం.ల నుండి 6 గం.ల వరకు శిక్షణ కొనసాగుతుందని శిక్షణ అనంతరం అనకాపల్లి జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ద్వారా ధ్రువపత్రాలు అందజేయడం జరుగుతుందని జిల్లా క్రీడా అధికారి సూర్యారావు తెలియజేశారు. ఆసక్తి కలిగిన బాలబాలికలు ఆధార్ కార్డు జిరాక్స్, రెండు ఫోటోలతో గణేష్ డిఫెన్స్ అకాడమీ వద్ద సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

## శ్రీ ఎర్ని తల్లమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవానికి డిప్యూటీ సీఎంకు ఆహ్వానం



మాడుగుల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
మాడుగుల నియోజకవర్గ పరిధిలోగల దేవరాపల్లి మండలంలోని వ్రడపాలెం గ్రామ ఆరాధ్య దైవం శ్రీ ఎర్ని తల్లమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం ఈనెల 30 తేదీన నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు శుక్రవారం తారువా క్యాంపు కార్యాలయంలో కమిటీ ప్రతినిధులు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుని కలిసి ఆహ్వానించారు. ఇందుకు సంబంధించిన గోడ పత్రికను కూడా మంత్రి ముత్యాల నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఎడ్ల పందాల పోటీలు, పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మంత్రికి వివరించారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని కమిటీ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కె.సత్యారావు, మాజీ సర్పంచ్ కె.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## టీబీ రోగులకు పోషకాహారం



యలమంచిలి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
యలమంచిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ప్రధానమంత్రి టిబి ముక్తభారత్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం హెటిరో కంపెనీ 72 మంది టీబీ రోగులకు పోషకాహారం అందించారు. ఈ పోషకాహారం ప్రతినెల టీబీ పేషెంట్లకు ఆరు నెలలపాటు హెటిరో కంపెనీ వారు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి పరిధిలో ఉన్న టీబీ రోగులకు పాల్గొన్నారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్ అనకాపల్లి ఎండిటిసి కిషోర్ కుమార్, హెటిరో కంపెనీ ప్రతినిధులు, టిబి సూపర్వైజర్స్ పి.సత్యనారాయణ గ్రామ రోజారమణి పాల్గొన్నారు.

## ఫ్యామిలీ కాన్సెప్ట్‌పై ప్రజలకు అవగాహన కల్పించండి



మాడుగుల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
ఫ్యామిలీ కాన్సెప్ట్ విధానంపై ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.హేమంత్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన మాడుగుల మండలంలో గల కేజే పురం కింతలి పీహెచ్సీలు పరిధిలోగల కే వల్లాపురం, జీడిపేట గ్రామాలలో జరుగుతున్న ఫ్యామిలీ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం ఫ్యామిలీ కాన్సెప్ట్ కార్యక్రమం ప్రారంభించిందని, ఇందువల్ల జరిగే ఉపయోగం కార్యక్రమం తీరు తెన్నులు గురించి ప్రజలకి వివరించిన నాడు వారు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగ పరచుకోగలరని చెప్పారు. అలాగే పాఠశాలలకు సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ప్రతి గురువారం అందించే ఐరన్ మాత్రలను ఉపాధ్యాయులకు అందజేసి వేసవిలో విద్యార్థులు ఉపయోగించుకున్న విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే పిహెచ్‌సీల పరిధిలో అమలవుతున్న వివిధ ఆరోగ్య పథకాల గురించి, ఆసుపత్రులకు వస్తున్న రోజువారి రోగుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. జేడీపేట సబ్ సెంటర్లో నీటి సదుపాయం కల్పించాలని పలువురు డిఎం అండ్ హెచ్ఓకు విజ్ఞప్తి చేశారు.

### అల్లూరి సీతారామరాజు జిల్లా కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు
## దూనబోయిన రమణకు జాతీయ రత్న అవార్డు



చింతపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
వివిధ రంగాలలో నిష్టాతులైన ప్రముఖులకు డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా జాతీయ సేవా రత్న పురస్కారాలు 2023 సంవత్సరానికి, దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో విశాఖలో పలువురికి అవార్డులు అందజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో వివిధ సేవా కార్యక్రమాలు చేసిన దూనబోయిన రమణకు అవార్డును అందచేసి ఘనంగా సన్మానించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి గ్రామానికి చెందిన కాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దూనబోయిన రమణకు, విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో జాతీయ రత్న అవార్డును అందచేశారు. ఈయనకు జాతీయ రత్న పురస్కారాన్ని మాజీ డిప్యూటీ మేయర్ విశాఖ ఏపీ మూవీ ఆర్ట్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డా.పిఏ భాస్కరరావు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. అవార్డును అందుకున్న రమణ ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఏజెన్సీలో మారుమూల ప్రాంతాలలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ఈ అవార్డు ప్రోత్సాహానిస్తుందని, అలాగే బాధ్యత పెరిగిందని అవార్డును అందజేసిన అసోసియేషన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త విఎంఆర్డిఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటమూరి సతీష్, అంబేద్కర్ సేవకులు అందే శ్యామ్, రాష్ట్ర ఎంబీసీ గౌరవ అధ్యక్షులు నాని, జాలాది కళాపరిషత్ వ్యవస్థాపకులు డా.విజయ లక్ష్మి జాలాది, అంబేద్కర్ భవన్ ఉపాధ్యక్షులు కే.సాధురావు తదితరులు పాల్గొన్నారు.

### పారిశుద్ధ కార్మికులకు సెక్యూరిటీ గార్డులకు కాంట్రాక్టు విధానం రద్దుచేసి
## వైద్య విధాన పరిస్థితి ద్వారా జీతాలు చెల్లించాలి
### సిఐటియు అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్



చింతపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
ఆసుపత్రిలో పారిశుధ్య కార్మికులు సెక్యూరిటీ గార్డులకు కాంటాక్ట్ విధానం రద్దుచేసి వైద్య విధాన పరిషత్ ద్వారా జీతాలు చెల్లించాలని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. శుక్రవారం పారిశుధ్య కార్మికులు సెక్యూరిటీ గార్డులు సమస్యలపై చింతపల్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఆదిత్యకీర్తికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ వేతానాలు కాంట్రాక్ట్ ద్వారా తీసుకొని పని ఆసుపత్రిలో చేయడం మంచిది కాదన్నారు. మధ్యవర్తిత్వం కాంట్రాక్ట్‌ను రద్దుచేసి వైద్య విధాన పరిషత్తు ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లాలో పాడేరు అరకు ముంచంగిపుట్టు చింతపల్లి ఆసుపత్రులలో 20 సంవత్సరాల నుండి పారిశుద్ధ్య కార్మికులు గాను సెక్యూరిటీ గార్డులుగాను పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.16వేలు చెల్లిస్తున్నామని చెప్పుతున్నప్పటికీ పారిశుద్ధ్య కార్మికులకు గరిష్టంగా రూ.9వేలు నుండి రూ.10,700 సెక్యూరిటీ గార్డులకు, రూ.836 మాత్రమే కాంట్రాక్టర్లు చెల్లిస్తున్నారన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ కార్మికుల నుండి వసూలు చేస్తున్నప్పటికీ యాజమాన్యం పిఎఫ్ ఈఎస్ఐ చెల్లించడం లేదని అన్నారు. పాడేరు జిల్లా ఆసుపత్రిలో 200 పడకలకు గాను వంద పడకల సిబ్బంది మాత్రమే పనిచేస్తున్నారని. అరకు ఏరియా ఆసుపత్రిలో 150 పడకలు గాను వంద పడకల సిబ్బందితోనే పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. ఆస్పత్రి సిబ్బంది జోక్యం చేసుకొని సరిపడ్డ సిబ్బందిని నియమించాలని జీతాలు పెంపుదలకు చొరవ తీసుకోవాలని అన్నారు. ఇటువంటి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఫేసియల్ యాప్ రద్దు చేయాలని ప్రతీనెల జీతాలు క్రమంగా చెల్లించాలని పని పరికరాలు యూనిఫామ్ సక్రమంగా పంపిణీ చేయాలని జీతంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది మంగ వేణి, ఎస్.సుగుణమ్మ, ఎల్.ప్రియాంక ఎస్కే బేబీ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీని గెలిపించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు : గిడ్డి ఈశ్వరి



చింతపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కోటాలో చిరంజీవిరావుని గెలిపించిన ఉపాధ్యాయులకు తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలకేంద్రంలోని సిఐహెచ్ పాఠశాల జడ్పీహెచ్ పాఠశాల డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల ఉపాధ్యాయుల అందరినీ కలిసి, ఆమె చిరంజీవి రావును గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సోమేశ్, భూషణం, మండల పార్టీ అధ్యక్షుడు పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం చంద్రబాబుకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



యలమంచిలి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు మంగళగిరి పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని కలిసి తన కుమారుడు వివాహానికి హాజరు కావలసిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్ ఎమ్మెల్సీ రామారావు పాల్గొన్నారు.

## గిరిజన మిత్ర ఆధ్వర్యంలో కళ్ళజోళ్ల పంపిణీ



రంపచోడవరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
రంపచోడవరం గిరిజన మిత్ర వెల్ఫేర్ సొసైటీ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం లో వైద్య పరీక్షలు చేయించుకున్న పేద ప్రజలకు చిన్నారులకు వృద్దులకు మేనేజింగ్ డైరెక్టర్ డా.ఉదయ్ శ్రీనివాస్ చేతులమీదుగా ఉచితంగా కళ్ళజోళ్ళు అందించడం జరిగింది. మీడియాతో మాట్లాడుతూ ముక్యంగా మన్యం ప్రాంతంలో కంట్టి చూపు సమస్యలు ఉన్నా గ్రామాల్లో గిరిజనమిత్ర సిబంది సర్వే చేసి ఆ గ్రామాల్లో ఉచిత కంట్టి వైద్యం శిబిరాలు ఏర్పాటు చేస్తాహ్నమని తెలిపారు. గిరిజన మిత్ర సిబంది నాగేశ్వరవు రాజు లోవ అరుణ శివకృష్ణ లింగరాజు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి, మోదీ జోడి ఆదివాసీ చట్టాలకు గండి : సిపిఎం



విఆర్ పురం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోది ఇద్దరు జతకట్టి, ఆదివాసీలకు రక్షణ కవచాలుగా ఉన్న చట్టాలకు గండికొడుతున్నారని, గిరిజన సంఘం సీనియర్ నాయకులు, సిపిఎం నేత కుంజా నాగిరెడ్డి విమర్శించారు. మోదికు హటావో... దేశ్‌కు బచావో (మోదిని దించండి... దేశాన్ని కాపాడండి) అనే నినాదంతో ఈ నెల 14 నుండి 30 వరకు సిపిఐ, సిపిఎం కార్యాచరణలో భాగంగా మండలంలో సిపిఎం చేపట్టిన ప్రచార భేరి 15వ రోజుకు చేరింది. శుకృవారం ప్రచార భేరి బృందం చిన్నమట్టపల్లి గ్రామ పంచాయితీ పరిదిలోని గుండుగూడెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ప్రచార భేరి బృందం ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్న ప్రదేశాలను సందర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రచార భేరి బృందం ముందు ఉపాధి కూలీలు తమ సమస్యలను వెళ్ళబుచ్చారు. ఈ సందర్భంగా కుంజా నాగిరెడ్డి, సిపిఎం మండల నాయకులు వడ్లాది రమేష్ లు మాట్లాడారు. తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనకోసం జగన్, మోడీలు ఆదివాసీల చట్టాలను, హక్కులను భంగం కలిగిస్తూ ముమ్ముందు గిరిజనుల మనుగడకు ముప్పు తలపెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను చాటి చెప్పి ప్రజల్లో చైతన్యం నింపేందుకే, సిపిఎం, సిపిఐలు సంయుక్తంగా ప్రచార భేరి నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యాకర్తలు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## వరదలకు కొట్టుకొనిపోయిన ఇళ్ళ పునాదులను సర్వేచేసి పరిహారం అందివ్వాలి
### నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం : ఎంపిపి కారం లక్ష్మి



విఆర్ పురం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
మండలంలో గత జూలై, ఆగష్టు, సెప్టెంబర్ మూడు మాసాల్లో వరసగా, మూడుసార్లు సంభవించిన గోదావరి వరదలకు ఇళ్ళు కొట్టుకొనిపోయిన పునాదులను సైతం సర్వే చేసి బాధితులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని, ఎంపిపి కారం లక్ష్మి డిమాండ్ చేశారు. శుకృవారం ఎంపిపి లక్ష్మి, సిపిఎం నాయకుల బృందంతో కలిసి, సర్వే జరుగుతున్న ఒడ్డుగూడెం పంచాయితీలోని ఒడ్డుగూడెం కాలనీ, ధర్మతాల గూడెం, గొల్లగూడెం గ్రామాలల్లో పర్యటించారు. అధికారులు సర్వే చేసే విధానాన్ని ఆమె స్వయంగా పరిశీలించి, వారు సర్వే చేసే విధానాన్ని తప్పు పట్టారు. ప్రభుత్వమే నిర్వాసితులకు అన్యాయం చేస్తుందంటే, క్షేత్ర స్థాయిలో సర్వే చేసే అధికారులు సైతం తప్పుల తడాకాగా సర్వే చేస్తు, నిర్వాసితులకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. సర్వే చేసేటప్పుడు ఇంటి పొడవు, వెడల్పులు మాత్రమే కాకుండా, ఇంట్లో ఉన్న గోడలు సిమెంట్‌తో కట్టినవో, మట్టితో కట్టినవో చూడటంతో పాటుగా, ప్రహరీ గోడలను, ఆరుబయటి పరిసరాల పరిస్తితిని అంచనా వేయాలన్నారు. సర్వే చేస్తున్న తీరుపై అనుమానాలు కలిగి ఇంటి యజమానులు అభ్యంతరం పెట్టిన సర్వే సిబ్బంది పట్టించుకోకపోవటం దారుణమన్నారు. సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, నాయ కులు పంకు సత్తిబాబు, గుండెపుడి లక్ష్మణరావు, పోడియం శ్రీరామూర్తి, సోడి మల్లయ్య పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం : ప్రిన్సిపాల్ కే.సంజయ్

పీఎం పాలెం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
2023-24 విద్యాసంవత్సరంలో జవహర్ నవోదయ విద్యాలయలో ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జిల్లా వ్యాప్తంగా 29 శనివారం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కే.సంజయ్ తెలిపారు. ప్రవేశ పరీక్ష ఉదయం 11.30 నుండి 1.30 వరకు ఉంటుందని, అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్లను, ఆధార్ కార్డు జెరాక్సు కాపీ తీసుకునిరావాలని, ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించటం జరగదని, విద్యార్థులు పరీక్షను బ్లూ లేదా బ్లాక్ ఇంకు పెన్నుతో మాత్రమే రాయాలని పెన్సిల్‌తో రాయడానికి అనుమతించమని తెలిపారు. గతంలో పరీక్ష రాసిన అభ్యర్థులు రెండోసారి రాయకూడదని అలా ఎవరైనా ప్రయత్నిస్తే సమితి వారిని గుర్తించి ప్రవేశం నిరాకరించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ అన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా 39 కేంద్రాలలో పరీక్షను నిర్వహిస్తారని నిర్వహణ సిబ్బందికి జిల్లా విద్యా శాఖాధికారి చంద్రకళతో కలిసి శిక్షణ ఇవ్వడం జరిగిందని, పరీక్ష జరిగే రోజు ఉదయం బ్యాంకుల నుండి నేరుగా పరీక్షా కేంద్రాలకు ప్రశ్న పత్రాలను అందించేందుకు రూట్ ఆఫీసర్‌ను నియమించామని ప్రిన్సిపాల్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 8543 మంది అభ్యర్థులు 80 సీట్లకు గాను రిజిష్టర్ చేసుకున్నారు. హాల్ టికెట్లను డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.నవోదయ.జిఓవి.ఇన్ వెబ్‌సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చు.

## శంకర్ ఫౌండేషన్‌లో గ్లూకోమా కుటుంబ కంటి వైద్య శిబిరం



పీఎం పాలెం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
ఉత్తరాంధ్ర జిల్లాల్లో నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించడంలో పేరుగాంచిన శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ అండ్ ఇనిస్టిట్యూట్, నాయుడుతోట, విశాఖపట్నం, గ్లూకోమా వ్యాధి నిర్మూలించడంలో కుటుంబ కంటి వైద్య శిబిరం కార్యక్రమాన్ని నెలలో ప్రతీ ఆఖరి ఆదివారం ఆసుపత్రిలో నిర్వహించబడుతోంది. ఆదివారం 30న ఈ కంటి వైద్య శిబిరాన్ని రోగుల సౌకర్యార్థం ప్రారంభిస్తారు. గ్లకోమా వ్యాధి కలిగిన రోగులు వారి కుటంబంలోని ప్రతీ ఒక్కరు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని దృష్టి లోపాన్ని సరిదిద్దుకోవాలని కే.బంగార్రాజు, డీజీఎం(పి.ర్.) తెలిపారు. శంకర్ ఫౌండేషన్ గ్లూకోమా స్పెషలిస్ట్ డా.తమ్మినేని రవీంద్ర ఆధ్వర్యంలోని డాక్టర్స్ గ్లకోమా వ్యాధిని నివారించడంలో తగిన చికిత్స, సలహాలను రోగులకు అందచేస్తారు. గ్లకోమా అనేది నిశ్శబ్దంగా కంటి చూపును అపహరించేవ్యాధి అని, ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు, తగిన సమయంలో కంటి శస్త్ర చికిత్సలు చేయించుకొని, గ్లకోమా వ్యాధి నిరోధానికి ప్రజలు కృషి చేయాలనీ తద్వారా కంటి చూపును కాపాడుకోవాలని డా.రవీంద్ర తెలిపారు. గ్లకోమా వ్యాధిపై ప్రజలలో అవగాహనా, పరిజ్ఞానాన్ని కలిగించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. శంకర్ ఫౌండేషన్ గ్లకోమా వ్యాధిని నిరోధించడంలో ప్రజల్లో అనేక అవగాహనా కార్యక్రమాలను చేపడుతూ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రస్తుతం వున్నసమాచారం ప్రకారం భారత దేశంలో సుమారు 40సం.లు, వయస్సుపై బడినవారు సుమారు కోటి పదిలక్షలు జనాభా గ్లకోమా వ్యాధితో బాధపడుతున్నారు. సుమారు యాభై శాతం ప్రజలు గ్లకోమా వ్యాధి గురించి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోలేదని సమాచారం. కేటరాక్ట్ తరువాత గ్లూకోమా కంటి చూపుని హరించే వ్యాధి అని డాక్టర్స్ తెలియచేస్తున్నారు. ప్రపంచంలో 45లక్షలు జనాభా గ్లకోమా వ్యాధితో కంటి చూపును పోగొట్టుకున్నారని సమాచారం ఉందన్నారు.

## పిల్లల వైద్య నిపుణుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

పీఎం పాలెం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో చిన్న పిల్లల వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్ నిపుణులు నియామకాన్ని గూర్చి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరబడుచున్నవని అర్హులైన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లతో జిల్లా విశాఖపట్నం వైద్య ఆరోగ్య కార్యాలయంలో మే 2న సాయంత్రం 5గం. లోపు సబ్మిట్ చేయగలరని తెలిపారు.

## స్పందనకు వినతులు వెల్లువ
### స్పందనలకు హాజరు కాని అధికారులకు షోకాజ్ నోటీసులు



పాడేరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
పాడేరు సమీకృణ గిరిజనాభివృద్ధిలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు 75 అర్జీలు వచ్చాయి. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీవాత్సవతో కలిసి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ మాట్లాడుతూ స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులకు అధికారులు జవాబుదారిగా వ్యవహరించాలన్నారు. కంట్మెట్ కోర్టు కేసులకు కౌంటర్ దాఖలు చేయాలని సూచించారు. ప్రతీ శుక్రవారం ఐటిడిఏలో నిర్వహించే స్పందనకు శాఖాధికారులు తప్పని ఉదయం 10గం.కు హాజరు కావాలని ఆదేశించారు. స్పందనకు హాజరుకాని ఎనిమిది మంది అధికారులకు షోకాజ్ నోటీస్ జారీ చేస్తామన్నారు. అత్యవసర పనులుంటే జిల్లా కలెక్టర్ వారి అనుమతి తీసుకోవాలన్నారు. ఐటిడిఏ పరిధిలోని అధికారులు పిఓ అనుమతి తీసుకుని వెళ్లాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా స్పందనకు గైర్హాజర్ ఐతే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

#### స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులు

కొయ్యూరు మండలం కొప్పుకొండ కొత్త వీధికి అంగన్వాడీ కేంద్రం మంజూరు చేయాలని గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. డుంబ్రిగుడ మండలం కండ్రుం గ్రామ పంచాయతీ ఖాంకగుడ గ్రామానికి అంగన్వాడీ కేంద్రం మంజూరు చేసి అంగన్వాడీ టీచరును నియమించాలని గ్రామస్తులు టి.పొరన్న, కె.భాస్కరరావు అర్జీని అందజేశారు. హుకుంపేట మండలం కేంద్రంలోని సర్వేనెం.49/4 ఉన్న స్మశాన వాటికను ఆక్రమించి గుడాలు ఏర్పాటు చేస్తున్నారని వై.ప్రభాకరరావు సి.హెచ్.మన్మధ పేరులు ఫిర్యాదు చేశారు. పెదబయలు మండలం పెదకోడాపల్లి పంచాయితీ మెండి కోట, చెక్కురాయి, బొడ్డపుట్టు గ్రామాలకు తారురోడ్డు నిర్మించాలని ఎం.మత్స్యలింగం వినతిపత్రం సమర్పించారు. డుంబ్రిగుడ మండలం కండ్రుం పంచాయతీ సర్రాయి, జాకర వలస తాగునీటి పథకానికి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని, దండగూడ, బైలుగూడ గ్రామాలకు సోలార్ తాగునీటి పథకం మంజూరు చేయాలని సర్పంచ్ కిముడు హరి వినతి పత్రం అందజేశారు. డుంబ్రిగుడ మండల చంపపట్టి గ్రామం వాగుపై ఉన్న వంతెన హుద్ హుద్ ఆఫానులో శిధిలమైపోయిందని దానిని తిరిగి నిర్మించి పంచా యతీలలోని చంపపట్టి, జాంకర వలస, సీలా గొంది, ఉయ్యాలగూడ, కోసంగి గ్రామాలకు రహదారి సదుపాయాలు కల్పించాలని టి.దొబ్బన్న, టి.రాజు వినతిపత్రం సమర్పించారు. డిఆర్ఓ, పి. అంబేద్కర్, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జమాల్ బాషా, గిరిజన సంక్షేమ శాఖఇఇలు డి.వి.ఆర్.ఎం.రాజు, కె.వేణుగోపాల్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలా కృష్ణ, డివిజనల్ పంచా యితీ అధికారి పిఎస్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బిఎస్ నంద్, ఐడిడిఏ పరిపాలనాధికారి హేమలత పాల్గొన్నారు.

### పాడేరు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన
## విశాఖ జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఓ డి.సత్యనారాయణ



పాడేరు, ఏప్రిల్ 28,ప్రభాతవార్త
విశాఖ జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఓ డి.సత్యనారాయణ పాడేరు పట్టణంలో ఉన్న గ్రామ సచివాలయం-3ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం రికార్డులను పరశీలించారు. అనంతరం సచివాలయం ద్వారా అమలు అవుతున్న వివిధ సంక్షేమ పథకాలు అమలు తీరును పరశీలించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఇఓ కృష్ణారావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి జాతర మహోత్సవాలు, ఆలయ సప్తమ వార్షికోత్సవం సందర్భంగా స్వతంత్రనగర్ మధురవాడలో ఘనంగా జాతర మహోత్సవాలు 27గురువారం ప్రారంభమయ్యాయని ఈ కార్యక్రమాలు 29 వరకు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 30న ఆదివారం అన్నసమారాధన జరుగుతుందని భక్తులు పాల్గొవాలని తెలిపారు.

# లబ్ధిదారుల దీవెనలే ప్రభుత్వానికి శ్రీరామరక్ష

## ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య



బొండపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులే ప్రభుత్వానికి శ్రీరామరక్ష అని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నర్సయ్య అన్నారు. శుక్రవారం మండలం లోని ముద్దూరు సచివాలయ పరిధిలో గల తమటాడ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో ఉండాలన్నది తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, ఎంపిపి చల్లచలంనాయుడు, జడ్పీటీసీ సభ్యులు రాపాక సూర్యప్రకాశరావు, బి.వి ప్రభూజీ, వైస్ ఎంపిపి ఈశ్వరరావు, తహాశీల్దార్ శ్రీనివాసమిశ్రా, ఎంపిడిఒ ఎ.వేదవతి తదితరులు పాల్గొన్నారు.

# మానవ జన్మను సార్ధకం చేసుకోవాలి

## – ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చిట్టేట కోదండరామయ్య

## – ఘనంగా ఈశ్వరీమాత ద్వితీయ వార్షికారాధన



నెల్లిమర్ల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు అహంకారాన్ని విడిచి పెట్టి మానవ జన్మను సార్ధకం చేసుకోవాలని నెల్లూరుకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త,అచలబోద వాచస్పతి చిట్టేట కోదండరామయ్య అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో విమలాంబ పోలుబోతు ఈశ్వరీమాత ద్వితీయ వార్షికారాధన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన కోదండరామయ్య తొలుత ఈశ్వరీమాత సమాధి వద్ద పూలమాలలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బోదానంద చింతల రాజశేఖర ఆర్యులు అధ్యక్షతన జరిగిన సత్సంగ సభలో కోదండరామయ్య మాట్లాడారు.84 లక్షల జీవరాశుల్లో మానవ జన్మ ఉత్కృష్టమైనదని అన్నారు.ప్రతి ఒక్కరు 'నేను', 'నాది' అనే అహం వీడి ఇతరులకు సహాయ కారిగా వ్యవహరించాలని అన్నారు. ప్రధానంగా మానవత్వంతో వ్యవహరించి ఇతరులను ఆదుకునేందుకు సమయం కేటాయించాలని అన్నారు. సత్యమైన దైవాన్ని అన్వేషించి ఇతరులకు సేవ చేసే మార్గాన్ని ఎంచుకోవాలని కోదండరామయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో గరివిడి మండల విద్యాశాఖాధికారి అచలానంద పోలుబోతు రామారావు ఆర్యులుతో పాటు సత్యజ్ఞానానంద గంజి శ్రీను (మహబూబ్‌నగర్), కాకినాడకు చెందిన బాలకృష్ణ, శ్రీకాకుళానికి చెందిన అక్షర విలక్షణానంద రామారావు, బుడబట్లపాలెంనకు చెందిన సమరస నిర్మలానంద చిట్టిబాబు,బొబ్బిలికి చెందిన పూర్ణానంద మారోతు భావనారుషి , నెల్లిమర్లకు చెందిన దుర్గా మహాపీఠం ఉత్తర పీఠాధిపతి శ్రవణ చైతన్య చిన్నస్వామి,వైసిపి నాయకుడు జమ్ము సన్యాసిరావు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 200 మంది భక్తులు పాల్గొన్నారు. ఈశ్వరీమాత ద్వితీయ వార్షికారాధన కార్యక్రమాల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈశ్వరీమాత చిత్రపటంతో పలువురు భక్తులు శుక్రవారం జరజాపుపేటలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు.

# డైరీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి

## – ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ



శృంగవరపుకోట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : డైరీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఎస్.కోటలోని సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పాల రైతులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు సూర్య నారాయణ పాల్గొని మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో పాలడైరీలు నిర్వీర్యం అయిపోయిందన్నారు. గుజరాత్ రాష్ట్రానికి చెందిన అమూల్ పాలడైరీని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహించడం తగదన్నారు. ఎన్నికల ముందు డైరీల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం జగన్ డైరీల ఉసేత్తలేదని ఇది అన్యాయమని తెలిపారు. పాల రైతులకు అన్యాయం చేస్తే ఉరుకోనేది లేదని వెంటనే పాల రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి మద్దిల రమణ,ఏపీ జీడీ పంటల రైతు సంఘం జిల్లా కార్యదర్శి జె.గౌరీష్, జిల్లా ఉపాధ్యక్షుడు సిరికి రామ్మూర్తి, ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనువాసరావు, విశాఖ డైరీ భవానీనగర్ ప్రెసిడెంట్ విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

# సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం ప్రారంభించిన ఎంపీపీ



గంట్యాడ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : మండల కేంద్రమైన గంట్యాడలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం ఎంపీపీ పీరు బండి హైమావతి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ హైమావతి మాట్లాడుతూ సమ్మర్‌లో నీటి ఎద్దడి నివారణ కోసం క్రాస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చెప్పారు. సంబంధిత గ్రామాల్లో ఎక్కడైనా బోర్లు పాడైనట్లు సిబ్బందికి సమాచారం తెలియజేస్తే షెడ్యూల్ ప్రకారం బాగు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్, జడ్పిటిసి నరసింహమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ సునీల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉమకు ఘన సన్మానం



గుర్ల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన మునకాల ఉమ జిల్లాలోని 24 ప్రభుత్వ కళాశాలలో జిల్లా టాపర్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో విద్యార్థినిని ఎంపిపి పొట్నూరు ప్రమీల, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణ రాజు (పులిరాజు),జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదలతో చదివిన వారు ఎప్పుడూ ర్యాంకులు సాధిస్తారన్నారు. చదువులో రాణించాలంటే కృషి, పట్టుదల ఎంతో అవసరమన్నారు. మండలంలో శివారు గ్రామం నుంచి కష్టపడి చదివి జిల్లాలో ఫస్ట్ ర్యాంకు సాధించి తల్లిదండ్రులకు, కాలేజీకి, మండలానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చిన ఉమను తోటి విద్యార్థులంతా స్ఫూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకుడు పొట్నూరు సన్యాసి నాయుడు, పశుగణాభివృద్ధి చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, ఎంపిడిఓ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్‌లో పుట్టినరోజు వేడుకలు



సాలూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : సాలూరు పట్టణ రామకోలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వ డాక్టర్ రమ్య కూతురు యశస్విని పుట్టిన రోజు వేడుకలు అంగన్వాడి అధ్యక్షరాలు బలగ రాధ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ పిల్లలందరికీ డాక్టర్ రమ్య దంపతులు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం రమ్య మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో పరిసరాలు నచ్చి తన కూతురైన యశస్విని రోజు ఇక్కడకు పంపిస్తున్నన్నారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లల మధ్య యాక్టివ్‌గా ఉంటూ అనేక విషయాలు తెలుసుకుంటుందని అందువలన పుట్టినరోజు వేడుకలు ఇక్కడ జరపాలని నిర్ణయించుకున్నామన్నారు.తరువాత రాధ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రమ్య అనేక సేవలు అందిస్తున్నారని, అందరికీ ఆదర్శ ప్రాయంగా తమ అమ్మాయి పుట్టినరోజును అంగన్వాడీ సెంటర్‌లో జరపడం అలాగే వాటర్ ఫిల్టర్ వితరణ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. పద్మజ, జ్యోతి, చిలకమ్మ పాల్గొన్నారు.

# మూడు ప్రాంతాల పేరుతో అమరావతి అదోగతి

## – జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున విమర్శ



గుర్ల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : మూడు ప్రాంతాల అభివృద్ధి, మూడు రాజధానులు అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమరావతి అదోగతి పాలు చేశారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున విమర్శించారు. ధమరసింగి గ్రామంలో గురువారం రాత్రి ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ప్రతిఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై మోపుతున్న పన్నుల భారం, కరంటు ఛార్జీలు పెంపు, నిత్యావసర వస్తువులు ధరలు పెరుగుదలపై ప్రజలకు వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో గ్రామానికి చేసిన అభివృద్ధిని వివరించారు. ఆనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలన చూసి పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు తలలు పట్టుకుంటున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే చంద్ర బాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వంలో చీపురుపల్లి నియోజకవర్గం కేంద్రం స్వరూపాన్ని మార్చడానికి మంత్రి బొత్సా సత్యనారాయణ ఏమి చేసారని ప్రశ్నించారు. పాలకులు ప్రజలు జీవిన ప్రమాణాలను పెంచే విధంగా పరిపాలన చేయలన్నారు.ఒక్కసారి నన్ను గెలిపించండి అభివృద్ధి చేసి చూపించి, నేనేమిటో నిరూపించు కుంటానన్నారు.అంతరం గ్రామంలో పలువురు వైసీపీ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.వారిలో సంచన పాపి నాయుడు,పిన్నింటి రమణ, పొదిలాపు అప్పారావు కుటుంబాలకు కండువాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్నె సన్యాసి నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు చనమల్ల మహేశ్వరరావు, కురిమినెల్లి బంగారునాయుడు, గొర్లి రామునాయుడు, మండల అప్పల నాయుడు, కెల్ల గోవింద్, నాగుల పల్లి నారాయణ రావు టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు గ్రాట్యూటీ చెల్లించాలి



గజపతినగరం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారము అంగన్వాడీలకి గ్రాట్యూటీ చెల్లించాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ వద్ద శుక్రవారం అంగన్వాడీలు ధర్నా చేపట్టారు. అనంతరం ఐసిడిఎస్ పీఓకి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లను కార్మికులుగా పరిగణించాలని, గ్రాడ్యుటి చెల్లింపు చట్టం 1972 ప్రకారం గ్రాడ్యుటీకి తాము అర్హులమనే పేర్కొన్నారు. అంగన్వాడీలకు మెరుగైన సేవా పరిస్థితులు కల్పించేందుకు విధివిధానాలు రూపొందించాలని, సుప్రీంకోర్టు ఆదేశించి ఒక సంవత్సరం అవుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలను భేఖాతరు చేస్తున్నాయన్నారు. దేశంలో దాదాపు 26 లక్షల మంది మహిళా కార్మికుల జీవితాలను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తున్న ఈ ఉత్తర్వులను ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోవడం మానేసిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, లేని పక్షంలో తమ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.జ్యోతి, రాములమ్మ, సన్యాసమ్మ, సుజాత, వాణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్, గ్రోత్ సెంటర్

# కాలుష్యంపై అధికారులు స్పందించండి

## – ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



బొబ్బిలి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : విద్యుత్ గ్రోత్ సెంటర్ కాలుష్యంపై అధికారులు స్పందించాలని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌రావు అధికారులను ఆదేశించారు.శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్యసమావేశం ఎంపిపి శంబంగి లక్ష్మి ఆద్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంపీ బెల్లాన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టి కృషితో పనులు చేపట్టిననాడే ప్రాంతం అభివృద్ధి చెందుతోందన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో తాగునీరు, సాగునీరు, విద్యుత్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీలపై చర్చించి పరిష్కారం తెలియ జేశారు. విద్యుత్ సమస్యలపై ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు విద్యుత్ ఏఇ సమాధానంపై సభలో గంటపాటు ఆనేక ఆంశాలపై చర్చించారు. ప్రతీ గ్రామంలో ఒక హెల్పర్‌ను పెట్టుకుని వాడిచేత మమూళ్లు వసూలు చేస్తున్నారని ప్రజా ప్రతినిధులు ఏకరవు పెట్టారు. అనంతరం బొబ్బిలి మండలం కింత రవి ఇటీవల మృతి చెందగా ఆయనకు జగనన్న బీమాపథకం మంజూరైన సొమ్ము ఎంపి చేతులు మీదుగా భార్యకు అందజేసారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ నాయకులు శంబంగి వేణుగోపాలనాయుడు, తహాశీల్దార్ రాజారావు, ఎంపిడిఓ అల్లు భాస్కరరావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు పాల్గొన్నారు.

# పేదల పక్షమే జగనన్న ప్రభుత్వం

## – జక్కువ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



మెంటాడ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : మండలంలోని జక్కువ గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి రాజన్నదొర నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి జక్కువలో ఇంటింటికి వెళ్లిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా ఇప్పటివరకు చేకూరిన లబ్ధిని లబ్ధిదారులకు వివరించారు. పేదల పక్షమే జగనన్న ప్రభుత్వమని అర్హులై ఉండి ఏ పథకమైన ఎవరికైనా అందనట్లయితే తెలియజేయాలని తక్షణమే అధికారులను ఆదేశించి అర్హులైన వారికి అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతిపక్షాలు లేనిపోని కల్లబొల్లి మాటలు చెబుతాయని నమ్మకుండా జగనన్న చేస్తున్న అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని ప్రతి ఇంటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ సారికి ఈశ్వరరావు, సర్పంచ్ లచ్చిరెడ్డి సత్యవతి, ఎంపీటీసీ కర్రి సంధ్య, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు రత్నాకర్, తహాశీల్దార్ ఆదిబాబు,ఎంపీడీవో త్రివిక్రమరావు, సీఐ లెంక అప్పలనాయుడు, ఎస్ఐ సిద్ధార్థ కుమార్, హౌసింగ్ ఏఈ డేవిడ్‌రాజ్ వివిధ గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# అవయవ దానానికి కోనూరు శ్రమజీవులు అంగీకారం



గరివిడి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : మండలంలోని కోనూరు గ్రామ ప్రజలు తాము మరణానంతరం అవయవ, నేత్ర దానానికి సంసిద్ధులయ్యారు. మేము మరణించినా మా అవయవాలు, నేత్రాలు ఇతరులకు ఉపయోగపడాలని వారు తలచారు. ఇతరుల జీవితాలు నిలవాలని వారు సంకల్పించారు. కోనూరుకి చెందిన 500 మంది ఉపాధి కూలీలో ఈ మేరకు అంగీకారం తెలుపుతూ హామీ పత్రాలు మానవీయత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బి.వి. గోవిందరాజులుకి అందజేసి గొప్ప మనసుని, ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. తమ అవయవ దానంతో ఆపద, విషమ పరిస్థితుల్లో ఉన్న మానవ జీవులకు జీవితాలు నిలబట్టే అవకాశం రావడం గొప్ప నిర్ణయంగా వారంతా భావించారు. కోనూరు గ్రామ శ్రమ జీవులు అవయవ, నేత్రదానానికి అంగీకారం తెలిపే బృహత్తర కార్యక్రమంలో బల్లా వెంకట గోవిందరాజులు, కోనూరు సర్పంచ్ బూడి శ్రీరాములు నాయుడు, ఉపాధి హామీ పథక క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



# మే 1న వాహనాలు వేలం

రామభద్రపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : స్థానిక రామభద్రపురం పోలీస్ స్టేషన్లో సీజ్ చేసిన వాహనాలను వేలం వేస్తున్నట్లు ఎస్ఐ సురేంద్రనాయుడు అన్నారు. గతంలో సారా, బ్రాందీ, అక్రమంగా తరలించిన రెండు ద్విచక్ర వాహనాలు, ఒక టీవీఎస్ ఎక్స్ఎల్ వాహనం మే 1వ తేదీన ఉదయం 10 గంటలకు రామభద్రపురం పోలీస్‌స్టేషన్లో వేలం వేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా ఈ వేలంలో పాల్గొవచ్చన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
శనివారం, 29 ఏప్రిల్ 2023

# మంచినీటి సరఫరాపై రగడ

## – అధికార, ప్రతిపక్ష సభ్యురాలు మధ్య వాదోపవాదాలు

## – 'స్వామి' భక్తి చాటుకున్న కార్పొరేటర్లు





విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : నగరంలో మంచినీటి సరఫరాపై నగర పాలకసంస్థ పాలకవర్గ సాధారణ సమావేశంలో అధికార, ప్రతిపక్ష సభ్యురాలు మధ్య వాదోపవాదాలు జరిగాయి.ఇంతకు ముందుఎన్నడూ లేని విధంగా అధికార,ప్రతిపక్ష సభ్యురాలు విమర్శ, ప్రతి విమర్శలు చేసుకున్నారు. మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన నగరపాలకసంస్థ సమావేశం మందిరంలో శుక్రవారం పాలకవర్గ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 32 అంశాలను పొందుపర్చగా, రెండు అంశాలను వాయిదా వేయగా, మిగిలిన 30 అంశాలను సమావేశం ఆమోదించింది. అజెండాలో పొందుపరిచిన అంశాల వారీగా ప్రస్తావన జరుగుతున్న సమయంలో టీడీపీకి చెందిన వార్డుసభ్యురాలు కర్రోతు రాధామణి మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగరంలో మంచినీటి ప్రాజెక్టులను ఏర్పాటు చేశారా? అని ప్రశ్నించారు. మంచినీటి ప్రాజెక్టుల విషయమై సమావేశంలో వివరించాలని అధికారులను ఆమె కోరారు. దీంతో సభ ఒక్కసారిగా వేడెక్కింది. ప్రతిపక్ష సభ్యురాలు ప్రశ్నలకు స్పందిస్తూ అధికారపక్ష సభ్యులు ధ్వజమెత్తారు. తాగునీటి పంపిణీ విషయమై తెలుగుదేశంపార్టీ సభ్యులకు మాట్లాడే హక్కేలేదని 15వ డివిజన్ కార్పొరేటర్ అల్లు చాణక్య అన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో తాగునీటి ఇబ్బందులతో అల్లాడిన ప్రజలు రెండు వేల ఖాళీ బిందెలతో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసిన విషయాన్ని మర్చిపోయారా? అని ప్రశ్నించారు. మసిపూసి మారేడు కాయ చేసే విధంగా 200 రూపాయల కుళాయిలు కనెక్షన్లు ఇప్పిస్తామని ఖాళీ గొట్టాలను విడిచిపెట్టిన చరిత్ర తెలుగుదేశం పార్టీదేనని విమర్శించారు. నగరంలో రోజు విడిచి రోజు నీటి పంపిణీ జరగటంలేదని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని మరో కార్పొరేటర్ సుంకరి నారాయణస్వామి (బాబు) సవాల్ విసిరారు. బీసీ కాలనీలో తాగునీటికి ఎన్నో ఇక్కట్లు ఎదుర్కొనే ప్రజలు ప్రస్తుతం హాయిగా మంచినీటిని పొందుతున్నారని 37 వ డివిజన్ కార్పొరేటర్ కడియాల రామకృష్ణ అన్నారు. తాగునీటి విషయమై తెలుగుదేశం పార్టీ సభ్యులు ఆత్మవిమర్శ చేసుకోవాలని 21వ డివిజన్ కార్పొరేటర్ కంటుభుక్త తవిటిరాజు అన్నారు. ఈ విధంగా అధికారపార్టీ సభ్యులు 'స్వామి' భక్తిని చాటుకున్నారు. అధికార పార్టీ సభ్యుల విమర్శలపై స్పందించిన రాధామణి మాట్లాడుతూ నాడు తెలుగుదేశం పార్టీ హయాంలో ఏర్పాటు చేసిన నీటి పథకాలే తప్ప ఒక్క కొత్త ప్రాజెక్ట్ కూడా నిర్మించలేని వైసిపి నాయకులకు టిడిపిని విమర్శించే హక్కులేదన్నారు. నేడు నగరంలో ప్రజలకు మంచి నీరు అందుతుందంటే కేవలం టిడిపి, మాజీ కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు కృషి మాత్రమేనని చెప్పారు. నగరంలో నీటి పంపిణీ విషయమై ఈఈ కె.శ్రీనివాసరావు సమాధానం చెబుతూ అమృత పథకం కింద అనేక వాటర్ ట్యాంకులను నిర్మించామన్నారు. నీటి పంపిణీ కెపాసిటీని పెంచి రోజు విడిచి రోజు నగరమంతా నీటిని పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కమిషనర్ రెడ్డి శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి స్వీయ పర్యవేక్షణలో నగరాభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 35 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని, వచ్చే ఆర్థికసంవత్సరంలో మరో 45 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సాధారణ సమావేశంలో 30 అంశాలలో 18.47 కోట్లతో అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు.

## ఆక్రమణదారుల గుప్పెట్లో

# బీసీ కాలనీ శ్రీనివాసనగర్ రోడ్డు



విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : నగరంలోని 17వ వార్డు పరిధిలో బీసీ కాలనీ శ్రీనివాసనగర్ రోడ్డు అక్రమణకు గురైంది. 33 అడుగులు వెడల్పు ఉండాల్సిన ఈ రోడ్డు సుమారు 18 అడుగులకు కుదించుకుపోయింది. దీంతో ఈ రోడ్డుపై రాకపోకలు సాగించలేక స్థానికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ కాలువ నిర్మాణానికి ఆరు నెలల క్రితం 19.25 లక్షల రూపాయలు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మంజూరు చేశారు. నిధులు మంజూరైన కాలువ నిర్మాణానికి అవసరమైన హద్దులను చూపించడంలో నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు చొరవ చూపడం లేదు. దీంతో కాలువ నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. హద్దులు చూపించడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఆరు నెలలుగా కాలువ నిర్మాణ పనులు జరగకపోవడంతో మురుగునీరు రోడ్డుపైనే ప్రవహిస్తోంది. స్థానిక కార్పొరేటర్ కడియాల రామకృష్ణ కాలువ నిర్మాణంపై దృష్టి సారించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాలువ నిర్మాణ పనులు చేపట్టాలని కాలనీ వాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు

## – మాజీ మంత్రి, కురుపాం ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి



గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : పార్టీలకతీతంగా అన్ని వర్గాల పేద ప్రజలకు నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందించే ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందని కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. శుక్రవారం ఆమెతో పాటు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిచర్ల బాపూజీ నాయుడు లోవ ముఠా ప్రాంతంలో గల మారుమూల పంచాయతీలైన వనకాబడి, చిన్నగిసాడా గ్రామపంచాయతీ పరిధిలోగల గిరిజన గ్రామాలోని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వనకాబడి పంచాయతీ పరిధిలో గల దిగువ దేరువాడ, తుమ్మిగూడా గ్రామాలను పర్యటించగా అనంతరం చిన్నగిసాడా పంచాయతీ పరిధిలో గల గద్రజోల, చినగి సాడా గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఈ నేపథ్యంలో అధికారులు గ్రామ సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి నాలుగేళ్లలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు వివరించారు. ఈ మేరకు ఆమె ప్రతి లబ్ధిదారు ఇంటికి వెళ్లి బుక్ లెట్ ను అందజేశారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యేకు పలు గ్రామాల ప్రజలు సమస్యలను వివరించారు దీన్ని స్పందించిన ఆమె వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె దీనమయ్య, వైస్ ఎంపీపీ లక్ష్మణరావు, జడ్పిటిసి ఎం రాధిక, సచివాలయ మండల కన్వీనర్ గోరిశెట్టి గిరిబాబు, ఎంపీడీవో సాల్మన్‌రాజ్ లోవ ముఠా వైసిపి ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ క్షేత్రంలో గజలక్ష్మి దేవికి పంచామృత అభిషేకాలు

విజయనగరం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రం లో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గజలక్ష్మి దేవికి పంచామృత అభిషేకాలు,అర్చన, ప్రత్యేక పూజలు గమనించారు. వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు ,చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా గజలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**- ఎంపీపీ హైమావతి**



**గంట్యాడ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరికీ ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీపీ హైమావతి సూచించారు. గంట్యాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తదితర సిబ్బందితో పలు విషయాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ హైమావతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేటర్ స్కూల్స్ దీటుగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి తీర్చిదిద్దారన్నారు. ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రవేశపెట్టి విద్యలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. 10వ తరగతి పరీక్షా ఫలితాలు త్వరలో వెలువడనున్నందున ప్రభుత్వ పాఠశాలలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను జూనియర్ కళాశాలలో వేరే విధంగా చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు అధ్యక్షులు జైహింద్ కుమార్, జడ్పిటిసి సభ్యులు నరసింహమూర్తి, ఎంఈఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న మా భవిష్యత్ - జగనన్న మా నమ్మకం



**రామభద్రపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
కోటశిర్లాం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన మా భవిష్యత్తు నువ్వే జగనన్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు అందించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలకి వివరించిన కోటశిర్లాం గ్రామ సచివాలయం కన్వీనర్ తాడ్డి శ్రీనివాసరావు, మీసాల రామారావు, బప్పడాల చిన్నం నాయుడు, రౌతు తవుడు, వాలంటీర్లు, గృహ సారథులు, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు మరణాల నివారణే లక్ష్యం



**పార్వతీపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
మాతా శిశు మరణాల నివారణకు సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.జగన్నాథరావు సూచించారు. ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సీడీపీఓల పర్యవేక్షకులకు నిర్వహించిన సమన్వయ సమావేశంలో డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ గర్భిణి నమోదైన నాటి నుంచి ప్రసవం వరకు అన్ని రకాల వైద్య పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు చేయాలన్నారు. సక్రమంగా నిర్వహించాలి. గర్భిణులను సత్వరమే గుర్తించి నమోదు చేసేందుకు అవసరమైన పరీక్ష కిట్లను అన్ని గ్రామాల్లోని వైద్య సిబ్బంది వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. అందువల్ల హైరిస్క్ గర్భిణీ స్త్రీలను త్వరగా గుర్తించి నివారణ చర్యలు చేపట్టి వెంటనే పర్యవేక్షించాలి. ప్రతి గర్భిణీ స్త్రీని ప్రతిరోజు సమయానికి ఐరన్ మాత్రలు వేసుకునేలా పర్యవేక్షించాలి, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీలకు హిమోగ్లోబిన్ శాతం సాధారణ స్థాయికి వచ్చే వరకు అవసరమైన చర్యలు తీసుకోవాలి మాతా శిశు సంరక్షణ కార్డులో వివరాలను నమోదు చేయాలి. ఎప్పటికప్పుడు. గిరిశిఖర గ్రామాలు, రవాణా సౌకర్యం లేని ప్రాంతాల్లో గర్భిణులు, హైరిస్క్ ఉన్న గర్భిణులు ప్రసవానికి వారం రోజుల ముందు సంబంధిత రిఫరల్ ఆస్పత్రి, గర్భిణుల వసతి కేంద్రాల్లో చేరాలని సూచించారు. నవజాత శిశువులను తరచుగా పర్యవేక్షిస్తూ శ్వాసకోశ వ్యాధులను గుర్తించడం, తల్లిపాలు సరిగా లేని, బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి అవసరమైన చికిత్సను వెంటనే అందించడం, మూఢనమ్మకాలపై అవగాహన కల్పించడంతోపాటు శిశువుల తగ్గింపునకు మాతా శిశు సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిణి కె.విజయగౌరి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార ప్రాముఖ్యతను వారికి వివరించి రక్తహీనత నివారణకు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ జివి రమణ, ప్రోగ్రాం అధికారి డా.వినోద్ పాల్గొన్నారు.

## తూడిలో ముమ్మరంగా ఇంటింటా ఆరోగ్య సర్వే



**వీరఘట్టం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
వీరఘట్టం మండలం బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని తూడి గ్రామంలో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఆరవ విడత కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం పంచాయతీ సర్పంచ్ కుద్దిగాన వెంకటరమణమూర్తి, సిగ్మా సంస్థ, ఐఐపిఎస్ ఎపి స్టేట్ రీసెర్చ్ అధికారి డి.విక్టర్‌బాబు ఆధ్వర్యంలో సర్వేను మరింత వేగవంతం చేశారు. యాళ్ల కిరణ్‌కుమార్ సారధ్యంలో పృధ్వీ, స్వామి బృందం వారితో గత రెండు రోజులుగా ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో కుటుంబాల వారీగా మ్యాపింగ్ జాబితాలను తయారు చేస్తున్నారు. దీని ఆధారం చేసుకుని తదుపరి ప్రధానమైన వైద్య సర్వే చేయడం జరుగు తుందని బృందం సభ్యులు విలేకర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిటివాడ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎ.మానస, ఎంఎల్‌హెచ్‌పి ఆర్.భార్గవి, ఎఎన్ఎం బూరాడ లక్ష్మి, ఆశా వర్కర్, ఆర్.కమలకుమారి, పంచాయతీ కార్యదర్శి ఎ.చిన్నారావు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆర్థిక స్వాలంబన అవసరం : ఎంపీ



**బొబ్బిలి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
మహిళలు ఆర్థిక స్వాలంభన అవసరమని విజయనగరం పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్‌రావు అన్నారు. బొబ్బిలి వెలుగు కార్యాలయం ఆద్వర్యంలో భారత్ డైనమిక్, డిఆర్‌డిఎ సౌజన్యంతో కుట్టుశిక్షణ కార్యక్రమం చేపట్టి శిక్షణ పూర్తిచేసుకున్న 30మంది మహిళలకు సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంభనకు కృషిచేయాలని ప్రతీ మహిళా స్వశక్తితో ఆర్థికంగా అభివృద్ధి చేకూరాలంటే ఏదోఒక శిక్షణ పొంది ఉండాలన్నారు. ఈ కుట్టుశిక్షణతో మరో పదిమందికి ఉపాధి కల్పించడానికి కృషిచేయాలని అన్నారు. ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు, ఎంపిపి శంబంగి లక్ష్మి, వేణుగోపాలనాయుడు, ఎపిఎం పిఎ స్వామి, ఎంపిడిఓ అల్లుబాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలకు 100% జాబ్ కార్డులు

**గజపతినగరం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు 100% జాబ్ కార్డులు అందజేస్తున్నామని ఏపీవో రామారావు తెలిపారు. శుక్రవారం మండలంలోని మరుపల్లి, పాతబగ్గాం గ్రామాల్లోని ఎస్సీ కాలనీలో ఎస్సీ ,ఎస్టీ జాబ్ కార్డులపై అవగాహన ర్యాలీ చేపట్టారు. వందశాతం జాబ్ కార్డులు తీసుకుని, వందరోజులు పనిదినాలు పొందాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పప్పు సుదర్శన్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాలు వార్షిక రుసుం నెలాఖరు నాటికి చెల్లించాలి

**పాచిపెంట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
మోటార్ వాహన యజమానుల తమ వాహనాల వార్షిక రుసుముల ఏప్రిల్ 30 తేదీ నాటికి తప్పనిసరిగా చెల్లించాలని, సాలూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె .ప్రసాద్, తెలిపారు. మండలంలో జాతీయ రహదారి పీకోనవలస గ్రామం సమీపంలో, శుక్రవారం ఆయను తన సిబ్బందితో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి గుండా నిత్యము అనేక వాహనాలు ఇతర రాష్ట్రాల ప్రయాణం చేస్తుంటాయని తమ విధుల్లో భాగంగా ఈరోజు జాతీయ రహదారులో వాహన తనిఖీలు నిర్వహించామని తెలిపారు. వాహన రుసు ము చెల్లించన వారి నుండి అపరాధ రుసుం తో వాహనాల నుండి కట్టించుకున్నట్లు ఆయన తెలిపారు. వాహనం కలిగిన ప్రతి ఒక్కరు ప్రభుత్వంకి చెల్లించవలసిన రుసుము లు సకాలంలో కట్టని యెడల అపరాధ రుసుముతో చెల్లించాల్సి వస్తుందని ఆయన అన్నారు.

### అత్యవసర సమావేశంలో

## రూ.4.71 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం





**విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
నగరపాలకసంస్థ పాలక వర్గ అత్యవసర సమావేశంలో 11 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. వాటిలో ప్రధానంగా వివిధ డివిజన్లలో 55 రోడ్లు, కల్వర్టు,కాలువ నిర్మాణ పనులకు రూ. 4.60 కోట్ల రూపాయలతో ఆమోదించారు. అదే అదనంగా విలీన పంచాయితీ వార్డుల్లో నియమించిన పారిశుధ్యకార్మికుల వేతనాలు కాంట్రాక్ట్ కార్మికులతో సమానంగా చెల్లించేందుకు, నగరంలో మొక్కల సంరక్షించే బాధ్యత కోసం 15 మందిని నియమించేందుకు, వాటి మెయింటేన్స్ కోసం సిబ్బందిని నియమిస్తూ ఆమోదించారు. మరో 11 లక్షలతో కాలువ,రోడ్డు పనులకు సమావేశం ఆమోదం తెలిపింది. సమావేశం ముగింపు సందర్భంగా ఇంతవరకు 585 ఇంటర్ కనెక్షన్ లను ఏర్పాటు చేసి అవసరమైన వారందరికీ కుళాయిల ద్వారా నీటిని పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. 200 రూపాయల కుళాయి కనెక్షన్లు విరివిగా ఏర్పాటు చేసి నీటి సౌకర్యాన్ని మెరుగుపరిచామని గుర్తు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ఇసరపు రేవతిదేవి, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు సి.హెచ్.మధుసూధనరావు, పి.అమ్మాజీరావు, ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్, డీఈ అప్పారావు, మేనేజర్ ప్రసాద్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం



**సీతంపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
సీతంపేట మండలం దేవనాపురం సచివాలయం పరిధిలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించబడింది. సీతంపేట మండలం దేవనాపురం సచివాలయం పరిధిలోజగతపల్లి, పక్కలజంతిలిగూడ, నాయుడుగూడ, దీసరగూడ, రుక్మిణీ గ్రామాల్లో ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. జగతపల్లి గ్రామంలో 3లక్షల అంచనా విలువతో నిర్మితమైన రచ్చబండను శాసనసభ్యులు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ వాహనాలను అడ్డుకున్న మహిళలు.. యువకులు



**పాచిపెంట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన పాచిపెంట బైపాస్ రోడ్డు మీదుగా గ్రీన్‌ఫీల్డ్ రహదారులకు నిత్యం భారీ వాహనాలు రాక పోకలు సాగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం వల్ల భారీ వాహనాలను శుక్రవారం మహిళలు యువకులు అడ్డుకున్నారు. నిత్యం రాత్రి పగలు తేడా లేకుండా ఈ వాహనాలు ఈ రహదారి గుండా ప్రయాణించడం వలన మండల కేంద్రంలో గల బైపాస్ రోడ్డు పూర్తిగా శిధిలావస్థకు చేరుకోవడంతో ఏప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తోందన్న భయబ్రాంతులకు ప్రజలు గురవుతున్నారు. అదేవిధంగా ఈ వాహనాలు గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణం కోసం, దుగ్ధసాగరం, పాంచాలి, జి.ఎన్ పేట, మాతుమూరు కోటికి పెంట జంక్షన్ కేసలి మీదుగా గ్రావెల్ మెటలు, ఇనప పరికరాలు తదితర వస్తువులు గతంలో ఈ వాహనాల ద్వారా తీసుకొచ్చేవి. దుద్గాసాగరం నుండి కేసలి వరకు భారీ వాహనాలు రాకపోకలతో ఈ రహదారి గుమ్ములు గోతులు కావడంతో రహదారి పూర్తిగా మరమ్మతులు గురైంది. అప్పటినుండి గ్రీన్‌ఫీల్డ్ రహదారికి తీసుకొస్తున్న మెటీరియల్ , సాలూరు జాతీయ రహదారి పి.కోనవలస కర్రివలస మీదుగా, పాచిపెంట బైపాస్ రోడ్డు మీదుగా వాహ నలు రాకపోకలు సాగిస్తున్నారు. గ్రీన్ ఫీల్డ్ రహదారి వల్ల కెపాసిటీ మించి వచ్చినటువంటి వాహనాలు వల్ల ప్రజలు తీవ్రమైనటువంటి ఇబ్బందులు పడుతున్నారని ఈరోజు పాచిపెంట ప్రధాన రహదారి వద్ద వాహనాలను ఆపి యువజన సంఘం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం యువజన సంఘం నాయకులు సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వర రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ పాచిపెంట ప్రధాన రహదారి సంబంధించి 15 టన్నుల నుండి 20 టన్నుల వరకు బరువు గల వాహనాలు కెపాసిటీ ఉన్న రోడ్డు అయినా అంతకుమించి 50 టన్నులు నుండి 60 టన్నులు కెపాసిటీ కలిగిన వాహనాలను గ్రీన్ ఫీల్డ్ రహదారి మెటీరియల్ నిరంతరం తీసుకువెళ్లడం వలన రోడ్డు కెపాసిటీ చాలక మొత్తం రోడ్లన్నీ పాడైపోయాయని దీనిపైన అధికారులు చూచి చూడనట్లుగా వదిలేస్తున్నారన్నారు. ఇప్పటికే ఈ వాహన రాకపోకలను అనేకసార్లు వాటరింగ్ చేయండి దుమ్ముధూళిని అరికట్టండి అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ రోడ్డు కెపాసిటీ పరిస్థితిని బట్టి చిన్న వాహనాలను అనుమతి కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా వాటరింగ్ చేసే విధంగా చర్యలు చేపట్టి విధంగా ప్రజలకు రక్షణ కల్పించాలని అన్నారు. ఎస్.ఐ మామిడి వెంకటరమణ చొరవతో సమస్య పరిష్కారం జరిగింది ఎస్.ఐ మాట్లాడుతూ జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమం వలన దాదాపు 30 నిమిషాలు అనగా అర్ధగంట పైగా వాహనాలు నిలిచిపోవడం జరిగింది. ఉన్నతాధికారులు కలుగజేసుకొని ఈ వాహనాల్లో రాకపోకలకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## స్వచ్ఛభారత్, పరిశుభ్రతపై అవగాహన



**రేగిడి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
మండలం మునకలవలస గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా శుక్రవారం గ్రామంలో ఉచిత చర్మ వ్యాధుల పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. రాజాం జిఎంఆర్ కేర్ ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ వావిలపల్లి చంద్రశేఖరరావు ప్రారంభించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలు తమ చర్మ సమస్యలను పరీక్ష చేయించుకుని వైద్య సేవలు పొందారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేర్ ఆసుపత్రి డాక్టర్ వినోద్ మరియు వారి సిబ్బంది సేవలు అందించారు. అనంతరం నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా సచివాలు సిబ్బందితో కలిసి గ్రామ సచివాలయ ప్రాంగణం పరిశుభ్రం చేసి, మొక్కలు నాటారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత పాటించాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.వి.ఎస్.ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో 50 మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు తమ సేవలందించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ యువత, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో మెరిసిన తాటిపూడి విద్యార్థినులు



**శృంగవరపుకోట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
మండలంలో తాటిపూడి గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ ప్రధమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల ఫలితాల్లో విద్యార్థునులు మెరుగైన ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ సి.శారదా భాయ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 76 మందికి గాను 65 మంది ఉత్తీర్ణత సాధించి 85.53 శాతం నమోదు చేశారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో 112 మందికి గాను 93 మంది ఉత్తీర్ణత సాధించి 83.04 శాతం నమోదు చేశారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మండే ఎండలో ఆ విద్యార్థి శ్రమ..



**గరుగుబిల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
తీవ్రమైన ఎండలో... కాలిపోతున్న నేలపై చెప్పులు లేకుండా 20 లీటర్ల బరువుగల నీటిక్యాన్‌ను భుజంపై వేసుకుని అతికష్టం మీద వెళుతున్నాడు ఆ విద్యార్థి. గరుగుబిల్లి బి.సి వసతి గృహంలో తాగునీరు లేక పోవడంతో బయట నుంచి ఇలా ప్రతిరోజూ రక్షిత మంచినీరు తెచ్చుకుంటున్నట్లు అక్కడి విద్యార్థులు చెబుతున్నారు. శుక్రవారం వసతి గృహంలో తాగడానికి నీరు లేక పోవడంతో విద్యార్థి పోలీస్టేషన్ సమీపంలో సురక్షిత మంచినీటి ట్యాంకర్ నుంచి నీరును తెస్తున్నాడు. దీంతో ఆరా తీయగా గత కొద్ది రోజులుగా వసతి గృహంలో తాగునీటిస సమస్య నెలకొంది. స్నానపు గదులు, మరుగుదొడ్లు సైతం అస్తవ్యస్థంగా ఉన్నాయి. అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై వార్డెన్ శ్రీనివాసరావుని వివరణకోరగా వసతి గృహంలో ఆర్.ఒ ప్లాంటు పాడైందన్నారు. అందుకే బయట నుంచి నీరు తెచ్చుకోవాల్సి వస్తోందన్నారు.

### రాజీవ్‌నగర్ కాలనీకి

## ప్రత్యేక వాటర్ పైప్‌లైన్ ఏర్పాటు



**విజయనగరం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
నగరంలోని రాజీవ్ నగర్ కాలనీ కి 60 లక్షలు రూపాయలు నిధులతో దాసన్నపేట వాటర్ ట్యాంక్ నుండి ప్రత్యేక పైప్ లైన్ల ఏర్పాట్లు చేస్తున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి వెల్లడించారు. శుక్రవారం ఉదయం 28వ డివిజన్ రాజీవ్‌నగర్ కాలనీ ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సాగుతుందన్నారు. ఇదే పరిస్థితుల్లో మా నమ్మకం నువ్వే జగనన్న అంటూ పార్టీ పరంగా కూడా ఇంటింటికి వెళ్లే కార్యక్రమాలు ముమ్మరం అయ్యాయన్నారు. ప్రజలందరూ ఎంతో సంతోషంగా జగనన్న స్టిక్కర్లను ప్రతి ఇంటికి వారి సమ్మతితోనే అంటించుకోవడం ఎంతో ఆనందాన్నిస్తోందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. గురువారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్లానింగ్ సెక్రటరీ వ్యవహార శైలి సక్రమంగా లేకపోవడంతో సస్పెండ్ చేయమని అధికారులకు ఆదేశించామన్నారు. రాష్ట్రంలో అవినీతి లంచగొండితనం లేని పాలన సాగుతోందని, ఈ పరిస్థితుల్లో విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. గత నాలుగేళ్లుగా నగరంలో వేసవికాలంలో కూడా తాగునీటికి ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తిస్థాయిలో జరిగినట్లయితే ఆయా డివిజన్లకు 20 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. వాటిని మౌలిక సదుపాయాలు కల్పనకు వెచ్చిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, సహాయ కమిషనర్ ప్రసాద్‌రావు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారనాయుడు, స్థానిక కార్పొరేటర్ జకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లు పనులను సక్రమంగా చేపట్టారు



**ప్రెసైడింగ్ అధికారి శారదా దేవి**

**దత్తిరాజేరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
35 గ్రామ పంచాయతీలో ఉపాధి పనులను ఎటువంటి తప్పుదాలకు తోవ లేకుండా పనులు చేపట్టారని సామాజిక తనిఖీ ప్రజావేదిక ప్రిసైడింగ్ అధికారి శారదా దేవి అన్నారు. మండల పరిషత్ ఆవరణలో ఏపీవో సత్యవతి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ, ప్రజా వేదికను ఆడిట్ బృందం శుక్రవారం నిర్వహించారు. 2021 ఏప్రిల్ 1 నుంచి 2022 మార్చి 31 వరకు ఉపాధి పనులకు సంబంధించిన వివరాలను డిఆర్పిలు చదివి వినిపించారు. 35 పంచాయతీలుగాను పనుల్లో ఎటువంటి తప్పిదాలు జరగలేదని అక్కడక్కడ మస్తర్లు దిద్దిబాట్లు జరిగాయని కొన్ని పంచాయతీల్లో నేమ్ బోర్డులు పెట్టి కూడా ఫీల్డ్ అసిస్టెంట్లు ఫోటోలు తీయకపోవడం వల్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి తప్పిదాలు ఎప్పుడు చేయకూడదని మందలించారు. అలాగే మొక్కలు ను సంరక్షణలో లేకపోవడం వల్ల కొన్ని పంచాయితీలో ఎక్కువ మొక్కలు చనిపోయాయని డిఆర్ఓలు తెలియజేశారు. మండలంలో ఉపాధి పనులకు సంబంధించి 1198 పనులకుగాను 15 కోట్ల 92 లక్షల 64 వేల 293 వెజ్ పేమెంట్ మెటీరియల్ గాను 12 కోట్ల 24 లక్షల 20 వేల పదిహేను రూపాయలు మొత్తం పేమెంట్ 17 కోట్ల 15 లక్షల 6, వేల 308 రూపాయల పనులకు సంబంధించి ఆడిట్‌ను చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అంబుడ్సమెన్ అన్నపూర్ణ దేవి మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి కూలీలకు పని లేకుండా చేయవద్దని వారి కడుపు మంటలు తీర్చాలని వేతనాలు గిట్టుబాటు వచ్చేలా సహకరించాలని పంచాయతీని అభివృద్ధి చేయాలని ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పెంచాలని డాక్యుమెంట్ ద్వారా పంచాయతీని అభివృద్ధి చేయాలని ఉపాధి సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిఓ రవీంద్ర ఏపిడి టిజనార్ధన్‌రావు, దుమా సూపరిండెంట్ రమణమూర్తి ఎస్ఆర్‌పి చిరంజీవి రామునాయుడు పాల్గొన్నారు.

### ఎంవీజీఆర్ ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ఆధ్వర్యంలో

## వెంకన్నపేట గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు



**విజయనగరంటౌన్, ఏప్రిల్28 (ప్రభాత వార్త) :**
ఎంవీజీఆర్ ఎన్.ఎస్.ఎస్.యూనిట్, మిమ్స్ హాస్పిటల్‌తో కలిసి ఎన్.ఎస్.ఎస్. ప్రత్యేక శిబిరంలో భాగంగా వెంకన్నపేట గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఇందుకోసం కంటి వైద్యం, ఆర్థోపెడిక్స్, కార్డియాక్, జనరల్ మెడిసిన్ సంబంధిత వివిధ వైద్యులు శిబిరాన్ని సందర్శించి 110 మందికి ఓపీ చూశారు. ఇందులో భాగంగా, ఆసుపత్రిలో తదుపరి చికిత్స కోసం ముగ్గురు రోగులను ఆర్థోకు, ఆరుగురు రోగులను కంటి వైద్యానికి, ముగ్గురు రోగులను కార్డియాక్‌కు రిఫర్ చేశారు. డెంగ్యూ, మలేరియా, టిబి, కలరా, కరోనా వంటి అంటు వ్యాధులు, విటమిన్ లోపంపై గ్రామస్తులకు ఎంవీజీఆర్ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థి వాలంటీర్లు ఫిట్‌నెస్, స్పోర్టివ్‌నెస్‌ను ప్రోత్సహించడానికి పాఠశాల పిల్లలకు వివిధ ఆటలను నిర్వహించారు. పిల్లలకు వివిధ స్పోర్ట్స్ కిట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ ఎన్.షణ్ముఖరావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ జాబ్ కార్డులు పొందిన వారికి పని కలిపిస్తాం



**కార్డులు పొందండి : ఎంపీడీఓ**

**లక్కవరపుకోట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
మండలంలోని ఉపాధి హామీ పథకము ద్వారా ఉపాధి పొందాలనుకున్న వారు జాబ్ కార్డు కోసం దరకాస్తు చేసుకంటే పని కల్పించేందుకు సిద్ధంగా వున్నామని ఎంపీడీఓ జ్ఞానేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఎల్.కోటలో ఎస్సి, ఎస్టిలకు ప్రభుత్వం ఉపాధి హామీ ద్వారా కల్పిస్తున్న పనులు జాబ్ కార్డులు ఎలా పొందాలి, అర్హతలపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాబ్ కార్డు కోసం అర్హులు దరఖాస్తు చేసుకోవాలని, జాబ్ కార్డు పొందిన వారికి ఉపాధి హామీ చట్టం ప్రకారం పనులు కల్పన తమ బాధ్యతన్నారు. ఎస్సి, ఎస్టిల కుటంబాలకు 100 రోజులు పని కల్పిస్తున్నట్లు ఏపీఓ రమ్య తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో అర్హత వున్న అన్ని కులాల వారు జాబ్ కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పని కావాలన్న కార్డు దారులకు పని కల్పించడంతో పాటు కూలి డబ్బులు సకాలంలో అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్.కోట ఫీల్డ్ అసిస్టెంట్ సిసిలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## మే 1వ తేదీ నుంచి ఉచిత యోగా శిక్షణ శిబిరం

**సంతకవిటి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మందరాడలో మే 1 నుంచి జూన్ 3 వరకు ఉచిత యోగా శిక్షణ శిబిరం ప్రారంభిస్తున్నట్లు బుద్ధ యోగ ఫౌండేషన్ యోగ శిక్షకులు పుట్ట అనంత్ శంకర్రావు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 7 వరకు తిరిగి సాయంత్రం 5గంటల నుంచి 6 గంటల వరకు ఉచిత యోగ శిక్షణ శిబిరం ఉంటుంది అని తెలిపారు.ఈ యోగ తరగతులు మండలంలోని విద్యార్థులు. యువకులు, పెద్దలు. పిల్లలు. ప్రతి ఒక్కరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చును. కాబట్టి ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పరిపూర్ణ ఆరోగ్య వంతులు కాగలరని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి కృష్ణ రావు తెలిపారు మరిన్ని వివరములకు 6302636359.9676042252 నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

## గ్రామ సచివాలయంలో విద్యుత్ కట్... నిలిచిన సేవలు



**మక్కువ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**
మండలం లో సీబిల్లి పెద్దవలస నంద గ్రామపంచాయతీల గ్రామ సచివాలయంలో గత ఐదు రోజులు బట్టి విద్యుత్ సరఫరా లేక సేవలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని గ్రామస్తులు తెలియ జేశారు. విద్యుత్ లేకపోవడం వలన అటు సేవలకు ఇటు సిబ్బందికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. విద్యుత్ అధికారులు బకాయి చెల్లించాలని పలుమార్లు సచివాలయంలో తెలియజేసిన ప్పటికీ విద్యుత్ బకాయి చెల్లించని కారణంగా విద్యుత్ సిబ్బంది సరఫరా నిలిపివేశారు. వెంటనే ఉన్నతాధికారులు చొరవ తీసుకొని విద్యుత్ బకాయిలను చెల్లించి విద్యుత్‌ను పునరుద్ధరించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## గీతం అధ్యాపకులకు మెంటారింగ్‌పై శిక్షణ

రుషికొండ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందే ప్రతి విద్యార్థికి మొదటి ఏడాది నుంచి కోర్సు పూర్తి చేసి వెళ్లేంత వరకు ఉద్యోగ అవకాశాలు ఉన్నత చదువులో వెనుక పడకుండా ఉండటం వరకు ప్రతి అంశంలోనూ వెన్నంటి ఉండేలా మెంటారింగ్ (మార్గదర్శకులు) విధానం అమలు చేయనున్నట్లు గీతం కెరీర్ కౌన్సిలింగ్ మరియు మెంటారింగ్ విభాగం డైరెక్టర్ ఉమాదేవి తెలిపారు. దీనికి సంబంధించి గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ అధ్యాపకులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గీతంలో విద్యాభ్యాసం చేసే విద్యార్థులలో ప్రతి 20మందికి ఒక అధ్యాపకుడు మెంటార్‌గా వ్యవహరిస్తారని ఇందుకు గాను మొత్తం 200మంది అధ్యాపకులకు మెంటారింగ్ పై శిక్షణ ఇస్తున్నామన్నారు. గీతం నుంచి ఏటా వందల సంఖ్యలో విద్యార్థులు గేట్ వంటి పరీక్షలతో పాటు సివిల్స్ తదితర పోటీ పరీక్షల పట్ల ఆసక్తి కనబరిస్తే అందుకు తగిన శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టాలెంట్ మెట్రిక్స్ (ముంబై) శిక్షకురాలు వినోరా లోబో, యోగితా మాట్లాడుతూ ఉన్నత విద్యారంగంలో మెంటార్ బాధ్యత కీలకంగా మారిందన్నారు. విద్యాలయాలలో మెంటార్ లుగా వ్యవహరించే అధ్యాపకులు విద్యార్థులకు సరైన మార్గదర్శకం వహిస్తే పరోక్షంగా సమాజానికి మేలు జరుగుతుందన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటే మెంటార్‌లుగా వ్యవహరించే అధ్యాపకులు ఆత్మసంతృప్తి ఉంటుందన్నారు. కార్యక్రమంలో గీతం ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శ్రీ గణేష్ విద్యాసంస్థల సంచలన విజయాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 28. ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ గణేష్ జూనియర్ కాలేజ్ ఎం వి పి కాలనీ విశాఖ నుంచి ప్రథమ ద్వితీయ సంవత్సర ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రథమ ఇంటర్ ఎమ్‌పిసి విభాగంలో షేక్ హైదర్ 465/470పాలూరి లలితాశ్రీ ఆదిత్య 463/470 కొన లక్ష్మిసాయి లహరి 463/470, టి శరత్‌కుమార్ 462/470 మార్కులు సాధించగా 458/470, 457/470, 453/470, 449/470, 449/470 మార్కులతో మిగిలిన విద్యార్థులు హవా చూపించారు. బైపిసి విభాగంలో ఎస్ జారోలి 409/470 వి దీపికా 404/440, సాధించారు. ద్వితీయ సంవత్సరం విభాగంలో బి నిహారిక ప్రియ, 971/1000 సిహెచ్ ప్రణావ్‌కుమార్, 965/1000 జె తరుణ్ 962/1000 ఈ ఫలితాలు విశాఖ నగరంనకు గర్వకారణమని శ్రీ గణేష్ జూనియర్ కాలేజీ ఛైర్మన్ శ్రీ లక్ష్మీ గణేష్ ప్రకటనలో తెలిపారు. ఈ విజయం సాధించడంలో దోహదపడిన ప్రిన్సిపాల్ డా.కె కృష్ణ చైతన్య అధ్యాపక సిబ్బందికి ఉత్తమ ఫలితాలు సాదించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు.

## బీజేపీ విశాఖ నగర ఉపాధ్యక్షురాలుగా తాలాడ గిరిజ నియామకం

విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



బీజేపీ మహిళ మోర్చా సీనియర్ నాయకురాలు విజయనగరం జిల్లా మహిళా మోర్చా ఇన్చార్జ్ తాలాడ గిరిజ పార్టీకి అందించిన సేవలను దృష్టిలో ఉంచుకొని విశాఖ నగర బీజేపీ అధ్యక్షుడు మేడపాటి రవీంద్రరెడ్డి గిరిజని విశాఖ నగర ఉపాధ్యక్షురాలుగా నియామక పత్రమును లాసన్స్ బే లో గల పార్టీ కార్యాలయం నందు మహిళా నేతలు కార్యకర్తలు అందరి సమక్షంలో అందజేశారు. ఈసందర్భంగా గిరిజ ప్రసంగిస్తూ పార్టీ తన సేవలను గుర్తించి నాకు ఈ పదవి ఇవ్వడము ఆనందదాయకము అని అన్నారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కార్యకర్తలను సమీకరించి ప్రధాని మోడా పేద ప్రజల కోసము ప్రవేశపెడతున్నా సంక్షేమ పథకాలు వారికి అందేలా కృషి చేస్తానని తెలియజేసారు. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు కి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి విష్ణుకుమార్‌రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీఎన్ మాధవ్ కి నగర అధ్యక్షుడు ఎం రవీంద్రారెడ్డి, భారతీయ జనతాపార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సైన్స్ విద్యార్థులకు మెరుగైన అవకాశాలు

### -తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు నియామకపత్రాలు
### -తల్లిదండ్రులకు పాదాభివందనం చేసిన విద్యార్థులు

ఏయూ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సైన్స్ కోర్సులను అభ్యశించే ప్రతీ విద్యార్థికి మెరుగై ఉద్యోగ అవకాశాలు కల్పన దిశగా నిరంతరం పనిచేస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన సైన్స్ కళాశాల ఎచీవర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ గతేడాది కంటే అధికంగా ప్లేస్‌మెంట్ సాదించడం జరిగిందన్నారు. ఉద్యోగ సాధన ఉద్యోగ కల్పన చేసే స్థాయికి ప్రతీ విద్యార్థి ఎదగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్షిస్తున్నారని, దీనిని సాకారం చేసే దిశగా ఏయూ పనిచేస్తున్న విధానం వివరించారు. సకాలంలో తరగతులు, పరీక్షలు నిర్వహించి నేడు 761మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను ఈ వేదికపై ఇవ్వడం ఆనందన్ని ఇస్తోందన్నారు. మరొక 100మందికి పైగా విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ ఇంకా రావాల్సి ఉందని, మరికొన్ని సంస్థలు నియామక ప్రక్రియను సైతం కొనసాగిస్తున్నామన్నారు. నేడు విద్యార్థి దశ నుంచి ఉద్యోగిగా నూతన బాధ్యతలను చేపట్టడం జరుగుతోందన్నారు.



ఉద్యోగ సాధన, ఉద్యోగ కల్పన చేసే స్థాయికి ప్రతీ విద్యార్థి ఎదగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్షిస్తున్నారని దీనిని సాకారం చేసే దిశగా ఏయూ పనిచేస్తున్న విధానం వివరించారు. సకాలంలో తరగతులు పరీక్షలు నిర్వహించి నేడు 761 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను ఈ వేదకపై ఇవ్వడం ఆనందాన్ని ఇస్తోందన్నారు.మరికొన్ని సంస్థలు నియామక ప్రక్రయిను సైతం కొనసాగిస్తున్నామన్నారు. నేడు విద్యార్థి దశ నుంచి ఉద్యోగిగా నూతన బాధ్యతలను చేట్టడం జరుగుతోందన్నారు. వాస్తవిక సమాజంలో ఆగుగిడే మీరంతా నిరంతర అధ్యయనం చేయడం జ్ఞానాన్ని పెంపొందించుకోవడం లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా మిమ్మల్ని తీర్చిదిద్ది వర్సిటీకి అందించిన తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు.విశ్వవిద్యాలయం మాది అనే భావనతో ప్రతీ విద్యార్థి ఉండాలని సూచించారు. భవిష్యత్తులో మీ జ్ఞానం మేధస్సును విశ్వవిద్యాలయం అభ్యున్నతికి వినియోగించాలని సూచించారు. పూర్వవిద్యార్థుల సంఘంలో సభ్యులుగా చేరి వర్సిటీతో అనుబంధం కొనసాగించాలని అన్నారు. ఉన్నత విద్య మండలి ఛైర్మన్ ఆచార్య ఆచార్య కె హేమచంద్రారెడ్డి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఏయూ రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు మార్గదర్శిగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె శ్రీనివాసరావు, రెక్టార్ ఆచార్య కె సుమత, రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్, ప్రిన్సిపాల్స్ డీన్స్, విభాగాధిపతులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కళాతపస్వి కె.విశ్వనాథ్‌కు 'స్వరాభిషేకం' సినీ సంగీత విభావరి

జగదాంబ, ఏప్రిల్ 28,ప్రభాతవార్త

మెలోడి క్రియేటర్స్ సాంస్కృతిక సినీ సంగీత సంస్థ విశాఖపట్నం ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీ సాయంత్రం 6 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, కళాతపస్వి కీశే కె.విశ్వనాథ్‌కు స్వరాభిషేకం పేరిట సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యాపకులు సిహెచ్.వి.సత్యనారాయణ, కార్యదర్శి ఎం.వి.రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రముఖ సినీ నటులు ఎస్‌కె.మిశ్రో, గౌరవ అతిధులుగా ఎస్‌కెఎంఎల్ దేవాలయం మాజీ ఛైర్మన్ వంకాయల సన్యాసిరాజు,పబ్లిక్ లైబ్రరీ కార్యదర్శి డిఎస వర్మ,విశిష్ట అతిధులుగా పీలా తిలక్ నిర్మాత,శుభప్రదం చిత్రం విశాఖపట్నం,సౌభాగ్య హోటల్‌ప్రప్రొయిటర్ పి.వెంకటరావు, స్టీల్‌ప్లాంట్ మాజీ జిఎం జి.మాల్యాద్రి, ఆత్మీయ అతిదులుగా కొణతాలరాజు, ఎస్ఎస్ఎన్ రాజు, యాదకుమార్,(ప్రముఖ దర్శకులు),ఫణిస్వామి,సోమరాజు, తిలక్‌పట్నాయక్, చెన్నా తిరుమలరావు, సన్‌మూర్తి,లు హాజరౌతారన్నారు. ఈ కార్యక్రమంలో గాయనీ, గాయకులు కడలి, వి.ప్రభాకర్; ఎం.పుండరీకుమార్, ఎంఎస్‌మాధవ్, సిహెచ్‌వ.సత్యనారాయణ, కొణతాల వెంకటసురేష్, శ్రీనివాస్, జి.జ్యోతి, ఎన్.రాజేశ్వరి, డా.నిహారిక, లక్ష్మిసాత్విక,కుమారి నిషితలు పాల్గొని కె.విశ్వనాథ్ చిత్రాల్లోని పలు సినీ గీతాలను ఆలపిస్తారని తెలిపారు.

## అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు...

### 49వ వార్డు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు

విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డు బరా ్మ క్యాంప్ కోలనీ సచివాలయం పిఆర్ గార్డెన్స్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు 49వ వార్డు కార్పొరేటర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు తో కలిసి పర్యటించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లా ముందుకు సాగుతున్నారని ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో యువజన విభాగం జోనల్ ఇంచార్జి యం సునీల్, డైరెక్టర్లు ఎన్ రవికుమార్, రాయుడు శ్రీను, 49వ వార్డు నాయకులు కుమల కుమారి సరస్వతీ శకుంతల మెరిసి ఢిల్లీరావు, చంద్ర మౌళి, పావని, చైతన్య శంకం తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన బుద్ద నాగజగదీష్ చలపతిరావు

అనకాపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



మంగళగిరి కేంద్ర కార్యాల యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకుఅనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్దనాగజగదీశ్వరావు పుష్పగుచ్చం అందించి యలమంచిలి నియోజకవ్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు కుమారుడు వివాహం ఆహ్వానపత్రికను అందించి మే 11వ తేదీన రావాల్సిందిగా కోరుతూ మెమెంటోను పప్పల చలపతిరావు, దువ్వారపు రామారావు అందించారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్గించాలి

### జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి

అనకాపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



జిల్లాలో ప్రజలందరూట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించే విధంగా అవగాహన కల్పించాలని జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కార్యాలయంలో నిర్వహించిన రోడ్డుభద్రతకమిటి సమావేశంలో ఆయనజిల్లాఎస్పీ కెవి మురళీకృష్ణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి పాఠశాల, కళాశాల , స్వయం సహాయక సంఘా సమావేశాలలో అవగాహనకార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలన్నారు. పారిశ్రామిక వాడలోని డ్రైవర్లు, ద్విచక్రవాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. అధేవింగా అవసరమైన చోట్లస్పీడ్ బ్రేకర్లు, కూడళ్ళలో హెచ్చరిక బోర్డులు, సిగ్నల్‌లైట్లుఏర్పాటు చేయాలన్నారు. తరచు తనిఖీలు నిర్వహిస్తు ఉండాలన్నారు. అవగాహన, నిర్మాణం,తనిఖీలు (ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్) ఫార్ములాను పాటించినట్టయితే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయన్నారు. ఆర్ అండ్ బి పోలీఉ, ట్రాన్స్‌పోర్ట్, నేషనల్‌హైవేస్ శాఖలుసంయుక్తంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న స్థలాలను పరిశీలించి తగినజాగ్రత్తలు చేపట్టాలన్నారు. అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో 24 గంటలు ఆర్థో ఫిజీషియన్ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎంవి.మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన ప్రమాద అవకాశాలున్న దేశాలలో ముందస్తు చర్యలను చేపట్టినట్టు తెలిపారు. ఈకాసమావేశంలో అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్, డిఆర్ఒ పి.వెంకటరమణ, జిల్లా రవాణా అధికారి వీర్రాజు,ఆర్‌అండ్‌బి ఇఇ రమేష్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, డిఆర్ డిఎ పిడి లక్ష్మీపతి, జిఎం డిఐసి శ్రీదర్, రవాణా, పోలీస్ శాఖల దికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిసినికాడ, కశింకోట గ్రామాలలో గ్రామ సభలు నిర్వహణ

విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



కశింకోట మండలంలోని పిసినికాడ, కశింకోట గ్రామలలో బాబు జగజీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ నిర్మాణము కొరకు భూసేకరణపై ఇటీవల ప్రకటించిన ప్రిలిమినరీ నోటీఫికేషన్‌లో వచ్చిన తప్పులు సవరణ చేయుటకొరకు సంబంధిత రైతుల నుంచి అభ్యంతరములను స్వీకరించుటకు గ్రామ సభలను పిసినికాడ కశింకోట గ్రామాల రైతులతో శుక్రవారం గ్రామసభను నిర్వహించడమైంది. ఈ గ్రామసభలో రైతులు గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు, మరియు ఇంజనీరింగ్ సిబ్బందిఅదే విధంగా స్పెసల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.షే) జె డి లివింగ్ స్టన్, స్పెషల్ డిప్యూటీ తహాశీల్దార్, ఎఫ్ఏసి కశంకోట, అసిస్టెంట్ ఇంజనీర్, పైపిల్‌ఎంసి, విశాఖ వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సభలో మాట్లాడుతూ రైతులు తమ అభ్యంతరం లిఖిత పూర్వకముగా ఇవ్వాలని అదేవిధంగా తమ ఫీల్డ్ సిబ్బందికి రైతులు సహకరించాలని కోరియున్నారు.



## ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన జూనియర్ కళాశాల విద్యార్థులు

జగదాంబ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



తమ కళాశాల విద్యారు ్థలు ఇంటర్ పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ మార్కులను సాధించారని దీక్ష జూనియర్ కళాశాల ఛైర్మన్ శ్రీధర్‌తెలిపారు. గతంలో ఐఐటి, నీట్ పరీక్షా ఫలితాల్లో కూడా తమ కళాశాల విద్యర్థులు మంచిర్యాంకులు సాధించారన్నారు. ఉపాధ్యాయుల కృషి, తల్లితండ్రులు అందిస్తున్న సహాయ సహకారాలతో తమ కళాశాల విద్యార్థులు అన్ని పరీక్షల్లోను మంచి ఫలితాలు సాధిస్తున్నారన్నారు. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఇంటర్ ప్రధమ, ద్వితీయ సంవత్సర పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళ్శాశాల యాజమాన్యం కూడా అభినందించింది.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కళాశల ఛైర్మన్ డాక్టర్ శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లలిత శ్రీధర్ మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 470 మార్కులకుగాను ముగ్గురు విద్యార్థులు 465 మార్కులుసాధించారని తెలిపారు.37 మంది విద్యార్థులు 450 మార్కులకు పైగా మార్కులు సాధించారన్నారు. అధేవిధంగా ఫస్టియర్ బైపిసిలో 440కి 431 మార్కులు ఒకరు, 420 మార్కులు ఆరుగురు విద్యార్థులుసాధించారనితెలిపారు. అధేవిధంగా సీనియర్ ఇంటర్లో ఎంపిసిలో వెయ్యి మార్కులకుగాను982 మార్కులనుతమ విద్యార్థులుసాధించి తమ సతా ్త చాటారన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థ ప్రతినిధులు చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌తోపాటు తోటి సిబ్బంది, అధ్యాపక బృందం అభినందించింది.


వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, VELIGOTLA PRABHAKARA RAO father of Veligotla Sarah Abbishiktha D/o Veligotla Prabhakara Rao, R/o 401E, Ukkunagaram, Vizag changing my daughter name from Veligotla Sarah Abbishiktha to Veligotla Sarah Abhishiktha henceforth my daughter being called as VELIGOTLA SARAH ABHISHIKTHA for all purposes. (Ro.No.4284)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

పెదగంట్యాడ, ఉక్కునగరం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 06-05-2023 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్లు 9848306312, 8500297996



यूनियन बैंक యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మద్దిలపాలెం బ్రాంచ్, డి.నెం.54-11-59/2, వి.ఎస్. కృష్ణా గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ఎదురుగా, మద్దిలపాలెం, విశాఖపట్నం-530022

స్వాధీనత ప్రకటన

[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 31/05/2022వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 15,73,723.45 (అక్షరాల పదిహేను లక్షల డబ్బై మూడు వేల ఏడు వందల ఇరవై మూడు రూపాయలు మరియు నలభై ఐదు పైసలు)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): **శ్రీమతి అంబటి అనురాధ** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **26-04-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మద్దిలపాలెం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బకాయి రూ. 15,73,723.45 (అక్షరాల పదిహేను లక్షల డబ్బై మూడు వేల ఏడు వందల ఇరవై మూడు రూపాయలు మరియు నలభై ఐదు పైసలు)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

స్థిరాస్తి వివరములు:

గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, నల్లపాడు ఎస్.ఆర్.ఒ., నల్లపాడు గ్రామం, బ్లాక్ నెం. 3, నమీప డి.నెం. 2-16-83, డి.నెం. 256 & 273, మొత్తం 7937. 6 చ॥గ॥ లేదా 6636.62 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 40.5 చ॥గ॥ లేదా 33.86 చ॥మీ॥ వాటాతో "స్కై లార్క్ టవర్స్", 2వ అంతస్తులో 1000 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) ప్లింత్ ఏరియా గల డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం. 301. **స్థలానికి హద్దులు:** తూర్పు: చేబ్రోలు గాంధీ చౌదరి యొక్క ఆస్తి, దక్షిణం: రోడ్డు, పడమర: చేబ్రోలు రామయ్య అమ్మిన ఆస్తి సరిహద్దు 607'-3" క్రాస్ డిట్టో సరిహద్దు 33'-0", ఉత్తరం: పంచుమర్తి వెంకటరామయ్య కుమారుల యొక్క ఆస్తి. **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: మెట్లు మరియు శూన్యాకాశం.

తేది: 26-04-2023
ప్రదేశం: విశాఖపట్నం

సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



यूनियन बैंक యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అక్కయ్యపాలెం బ్రాంచ్, కెవిఆర్ మాన్షన్, లలితానగర్, అక్కయ్యపాలెం 1, విశాఖపట్నం-530016. ఫోన్: 0891-2546820

స్వాధీనత ప్రకటన

[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 02.01.2023వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 17,06,561.35 (అక్షరాల పదిహేడు లక్షల ఆరు వేల ఐదు వందల అరవై ఒక్క రూపాయలు మరియు ముప్పై ఐదు పైసలు)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): **శ్రీ తాతా వెంకట సుబ్రహ్మణ్య కామేశ్వరరావు** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **28-04-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అక్కయ్యపాలెం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బకాయి రూ. 17,06,561.35 (అక్షరాల పదిహేడు లక్షల ఆరు వేల ఐదు వందల అరవై ఒక్క రూపాయలుమ మరియు ముప్పై ఐదు పైసలు)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

స్థిరాస్తి వివరములు:

**సూరుపల్లి జ్యోతి కుమార్‌కి చెందిన ఆస్తి:** విశాఖపట్నం, ద్వారకానగర్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, జివిఎంసి పరిధి, మాధవధార గ్రామం, బ్లాక్ నెం. 3, పాత సర్వే నెం. 49/2, ప్రస్తుత సర్వే నెం. 49/2ఎఫ్, ఫ్లాట్ నెం. 8, 9 నందు మొత్తం 714.7 చ॥గ॥ లేదా 597.58 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 43.27 చ॥గ॥ లేదా 36.17 చ॥మీ॥ వాటాతో "సాయి శ్రీనివాసం", 1వ అంతస్తులో 1090 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు, బాల్కనీలు కలుపుకొని) ప్లింత్ ఏరియా గల ఫ్లాట్ నెం. 4. **స్థలానికి హద్దులు:** తూర్పు: ఫ్లాట్ నెం. 10, దక్షిణం: ఫ్లాట్ నెం. 2 & 3, పడమర: ఫ్లాట్ నెం. 7, ఉత్తరం: 30 అ॥ రోడ్డు. **1వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 4కు హద్దులు:** తూర్పు: సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్, దక్షిణం: సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్, పడమర: లిఫ్ట్, ఉమ్మడి వరండా మరియు మెట్లు, ఉత్తరం: సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్.

తేది: 28-04-2023
ప్రదేశం: విశాఖపట్నం

సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



यूनियन बैंक యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
విశాఖపట్నం మెయిన్ బ్రాంచ్ (eCB)
29-2-35, గ్రౌండ్ ఫ్లోర్, జిల్లా కోర్టు ఎదురుగా, జగదాంబ సర్కిల్, విశాఖపట్నం-530020
☎ 0891-2567558/2563406 & ఇ-మెయిల్: ubin0901580@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :
(1) M/s. శ్రీ రాఘవ ఆటోమొబైల్స్, ప్రొప్రయిటర్: జి. శ్రీనివాసరావు, ఫ్లాట్ నెం. 94/ఎ, ఐడిఎ ఇ-బ్లాక్, ఆటోనగర్, విశాఖపట్నం-530012. (2) గొర్రిపాటి శ్రీనివాసరావు, ఫ్లాట్‌నెం. 94/ఎ, ఐడిఎ ఇ-బ్లాక్, ఆటోనగర్, విశాఖపట్నం-530012. (3) గొర్రిపాటి శ్రీనివాసరావు, డి. నెం. 31-50-10/101, ఎస్‌టిబిఎల్, జగ్గురాజుపేట, విశాఖపట్నం-530046.

డియర్ సర్ / మేడమ్

**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా విశాఖపట్నం మెయిన్ (eCB) బ్రాంచ్ నందలి M/s. **శ్రీ రాఘవ ఆటోమొబైల్స్, ప్రొప్రయిటర్: జి. శ్రీనివాసరావు** అనే పేరు గల మీ లోన్ ఖాతాను తేది **18.01.2023**న NPA ఖాతాగా వర్గీకరించబడినదని తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 31.01.2023 నాటికి క్రింద చూపిన విధముగా **రూ.1,16,45,875.40 (అక్షరాల ఒక కోటి పదహారు లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల డబ్బై ఐదు రూపాయలు మరియు నలభై పైసలు)** మరియు ఛార్జీలు కలిపి మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| క్యాష్ క్రెడిట్ | రూ. 85.00 లక్షలు | రూ. 89,73,492.00 |
| టర్మ్ లోన్ (UGECL) | రూ. 16.00 లక్షలు | రూ. 10,06,285.40 |
| టర్మ్ లోన్(VL001) | రూ. 20.00 లక్షలు | రూ. 16,66,098.00 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ.1,16,45,875.40 (అక్షరాల ఒక కోటి పదహారు లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల డబ్బై ఐదు రూపాయలు మరియు నలభై పైసలు)** మరియు మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం తేది. 01.02.2023 నుండి ఒప్పందపు రేటు నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

ప్రైమరీ సెక్యూరిటీ ఆస్తి వివరములు

**తనఖా చేయబడిన ఇన్వెంటరీ కమ్ బుక్ డెట్స్ మరియు అన్ని ప్రస్తుత ఆస్తులు.**

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 03.02.2023, స్థలం: విశాఖపట్నం

సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## శారదా పీఠాన్ని సందర్శించిన రామదాసు



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

విశాఖ శ్రీ శారదా పీఠాన్ని పాడేరు వాస్తవ్యులు సంఘ సేవ కులు డైరెక్టర్ ఏఎంసీ కే రామదాసు విశాఖ శ్రీ శారదా పీఠాన్ని సందర్శించి శ్రీ రాజ శ్యామల స్వరూప శ్రీ శారద అమ్మవారిని దర్శించుకుని తదుపరి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి వారి దివ్య ఆశీస్సులను అందుకున్నారు. వీరితోపాటు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంపీ రాజశేఖర్ సింహాద్రి అప్పన్న ప్రచార సమైక్య ప్రతినిధులు ఎస్ నారాయణస్వామి ఎన్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.

## కూనవరం సిహెచ్‌సీలో మానసిక రోగులకు ప్రత్యేక వైద్య శిబిరం

### మానసిక వైద్యులు డా.రామిరెడ్డి ఆధ్వర్యంలో పరీక్షలు



కూనవరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

కూనవరం (కోటలగుట్ట) కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రతీ నెల నిర్వహించే డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా మానసిక వైద్యులు డా.రామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు మానసిక రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే మానసిక రోగులకు మందులు అందించడంతోపాటు కౌన్సిలింగ్ కూడా నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి కూనవరం, వర రామచంద్రాపురం, ఎటపాక, చింతూరు మండలాల నుంచి పలువురు పాల్గొన్నారు.

## పోలవరం ముంపు ప్రయారిటీ గ్రామాలలో కొనసాగుతున్న సర్వే

### సర్వేను సందర్శించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బారావు



కూనవరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

కూనవరం మండలంలోని పోలవరం ముంపు ప్రయారిటీ గ్రామాలలో గత రెండు రోజులుగా ప్రెక్టర్ వాల్యుయేషన్ సర్వే కొనసాగుతుంది. ఏడు ప్రయారిటీ గ్రామాలలో సర్వేను అధికారులు ముమ్మరం చేశారు. శుక్రవారం రోజున స్థానికంగా సర్వేలను నిర్వహిస్తున్న బృందాలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ) సుబ్బారావు సందర్శించారు. సర్వే నిర్వహిస్తున్న తీరును చూసి పలు సూచనలు చేశారు. ఆయన వెంట సచివాలయం కార్యదర్శి సురేష్, వీఆర్వో పెట్టా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించండి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు : పి బాలదేవ్




అరకులోయ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ప్రభుత్వ జిల్లా ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం అరకులోయ ఏరియా ఆసుపత్రి వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి బాలదేవ్, ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు రఘు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో పాడేరు జిల్లా ఆసుపత్రి, అరకు ఏరియా ఆసుపత్రి, చింతపల్లి, ముంచింగిపుట్టు ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఒక్కొక్క కార్మికునికి రూ.16వేలు జీతాలు ఇవ్వాలని ప్రస్తుతం ఒక్కొక్క కార్మికునికి రూ.9 వేలు నుండి రూ.10700 వరకు మాత్రమే జీతాలు చెల్లిస్తున్నారని, సెక్యూరిటీ గార్డులకు 8300 మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వ జీవో ప్రకారం జీతాలు చెల్లించాలని పిఎఫ్, ఈఎస్ఐ కార్మికుల నుండి వసూలు చేస్తున్నప్పటికీ యాజమాన్యం ఈఎస్ఐ చెల్లించడం లేదన్నారు. తక్షణమే కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి వైద్య విధాన పరిషత్ ద్వారా జీతభత్యాలు చెల్లించాలని, పాడేరు జిల్లా ఆసుపత్రిలో 200 పడకలకు గాను వంద పడకల సిబ్బందితోనే పని చేయిస్తున్నారని, అరకు ఏరియా ఆసుపత్రిలో 150 పడకలు గాను వంద పడకల సిబ్బందితో పని చేయిస్తున్నారని చెప్పారు. దీనివలన పని భారం ఎక్కువ అవడం వల్ల కార్మికులకు తీవ్రమైన ప్రభావం పడుతుందని, తగినంత సిబ్బందిని వెంటనే నియమించాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని, సంవత్సరానికి సరిపడా యూనిఫామ్ ఇవ్వాలని, జీతాలతో కూడిన సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులు మోహన్, కృప, సూర్య, కోటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రెండు కోట్లతో ఉప్మాకలో కళ్యాణ మండపం నిర్మాణం

### కొద్దిరోజుల్లో పనులు ప్రారంభిస్తాం : టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి







నక్కపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలో చరిత్ర కలిగిన ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఒక అందమైన కళ్యాణ మండపాన్ని నిర్మించేందుకు రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నామని కొద్ది రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని టీటీడీ బోర్డు చైర్మన్ వైకాపా ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి చెప్పారు. శుక్రవారం నక్కపల్లి వచ్చిన సందర్భంగా మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి వారిని దర్శించు కున్నారు. స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన స్వామివారిని దర్శిం చుకున్న సందర్భంలో ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో పల్లకి సేవ, పూర్ణకుంభంతో ఆహ్వానం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాయకరావుపేట శాసనసభ్యులు ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు సారాధ్యంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణల ఆధ్వర్యంలో ఉపమాక వెంకన్న ఆల యానికి వచ్చిన ఆయనకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. ఈ మేరకు గోదాదేవి అమ్మ వారి సన్నిధి వద్ద స్వామివారి శేష వస్త్రములు చైర్మన్ వైవి సుబ్బారెడ్డికి ఎమ్మెల్యే గొల్ల బాబురావు, వీసం రామకృష్ణ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ అయినంపూడి మణిరాజు, మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, ఎంపీటీసీ కొల్నాటి పార్వతి బుజ్జి, నక్కపల్లి ఉపసర్పంచ్ వీసం రాజులు చిత్రపటం అందజేసి ప్రధాన పూజారి ఆశీర్వచనము చేశారు. ఈ సందర్భంగా దేవాలయంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు విషయమై ప్రధాన అర్చకులు వరప్రసాద్ ఆచార్యులు చైర్మన్‌కు వివ రించారు. ముఖ్యంగా సుదీర ప్రాంతాల నుంచి దర్శనాలకు వచ్చే భక్తులు మరుగుదొడ్లు లేక చాలా అవస్థలు పడుతున్నారని అలాగే స్వామివారి బందుర సరస్సు విష వ్యర్థాలతో నిండి ఉందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇదిలా ఉండగా పాయకరావుపేట నియోజకవర్గంలో ఎంతోమంది భక్తులు ఈ దేవాలయంలో వివాహాలు చేసుకోవడం జరుగుతుందని కానీ ఇక్కడ సరైన కళ్యాణమండపం లేనందున, భక్తులు తీవ్ర అవస్థలు గురవుతున్నారని భక్తులు పరిస్థితులను వివరించారు. ఇదిలా ఉండగా గరుడాద్రి పర్వతంపై ఉన్నటువంటి స్వామి వారు ఆలయం చిన్నదిగా ఉన్నందున శిథిలావస్థకు చేరిందని నూత నంగా ఆలయం పునర్నిర్మాణం చేపట్ట వలసిన అవసరాన్ని ఆయనకు చెప్పారు. దేవాలయం ఎదురుగా ఉన్న స్థలంలో విశాలమైన డార్మెటరీ రూములు, భక్తుల వసతి గదులు లాకర్ సౌకర్యంతో పెద్ద భవనం నిర్మించవలసి ఉన్నది అని కోరారు. స్వామివారి భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా విశాలమైన హాలుతోపాటు వాహన మండపం, కేశఖండనశాల తదితర సౌకర్యాలతో పాటు భక్తులందరికీ నిత్యం ఉచిత అన్నదానం ఏర్పాటు చేయవలసి అవసరం ఎంతైనా ఉందని చైర్మన్ దృష్టిలో పెట్టారు. టిటిడి అధికారులకు ఇచ్చిన వినతి పత్రాన్ని టీటీడీ చైర్మన్‌కి అందచేయగా దీనిపై చైర్మన్ సుబ్బారెడ్డి స్పందిస్తూ భక్తులకు కనీస సౌకర్యమైన బాత్రూములు నిర్మాణం కోసం తక్షణమే టిటిడి ఇంజనీరింగ్ అధికారులను పంపించి త్వరగా నూతన నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం సుమారు రెండు కోట్ల రూపాయలతో విశాలమైన ఏసీ కళ్యాణమండపం నిర్మించడానికి గాను సుమారు రూ.40 లక్షలు భక్తుల సహకారంతో మ్యాచింగ్ గ్రాంటుతోను మిగిలిన ఒక కోటి అరవై లక్షల రూపాయలు టీటీడీ ద్వారా చెల్లించే విధంగా త్వరగా కళ్యాణ మండపం కూడా నిర్మించడానికి త్వరలోనే ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని చైర్మన్ చెప్పడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. స్పందించిన చైర్మన్ ఆలయంలో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులను దశలవారీగా చేయడం జరుగుతుందని చెప్పారు. స్వామివారి పుష్కరిణికి సంబంధించి త్వరలోనే ఇంజనీరింగ్ అధికారుల ద్వారా చక్కని కొలను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. వైవి పాల్గొన కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు బివి సత్యవతి, వైఎస్సార్సీపి జిల్లా అధ్యక్షులు, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, వైఎస్సార్సీపి పాయకరావుపేట కన్వీనర్ వెంకట రామయ్య, మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు, జిల్లా వ్యవసాయ సంఘం అధ్యక్షుడు చిక్కాల రామారావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కొప్పిశెట్టి హరిబాబు, వైకాపా నాయకులు శీరం నరసింహమూర్తి, ఎలమంచిలి తాతబాబు, గొర్ల బాబురావు, ఎల్లేటి సత్యనారాయణ, తుమ్మ కల్పన, మన బాల తాతారావు గంట తిరుపతిరావు, అల్లాడ కొండబాబు గొడుగులు బంగారాజు, సిద్ధ బత్తుల నూకతాత, సురకాసులు గోవిందు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, వెదుళ్ళ పాపారావు, జిల్లా టెక్నాలజీ విభాగపు చైర్మన్ పోతంశెట్టి రాజేష్, సింహాచల దేవస్థానం ప్రత్యేకతలు జనపరెడ్డి శేషారత్నం, నక్కపల్లి సర్పంచ్ నేతల జయ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణకై బిజెపిని సాగనంపాలి



ఎస్.రాయవరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

దేశంలో బిజెపి, ప్రధాని మోడీ విధానాలతో పేద, అట్టడుగు వర్గాల ప్రజల జీవితాలు నాశనం అవుతున్నాయని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ ఎం.సత్యన్నారాయణ అన్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారభేరి కార్యక్రమంలో భాగంగా రేవుపోలవరం గ్రామంలో ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడుతూ అంబానీ, అదాని వంటి కార్పొరేట్ శక్తులకు దేశ సహజ వనరులను తాకట్టుపెట్టి వారికి అప్పనంగా సమర్పించి భవిష్యత్ తరాలకు లేకుండా చేస్తున్నారన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి తొమ్మిదేళ్లగా ఉన్న ఉపాధికే ఎసరు పెట్టారని, రాబోయే ఎన్నికల్లో బిజెపిని ఓడిస్తేనే ప్రజలకు, దేశానికి మేలు జరుగుతుందని, కుల మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు రేపుతూ మోడీ, బిజెపి విధానాలు వ్యతిరేకించే వారిపై భౌతిక దాడులు, హత్యలు, హత్యాచారాలు, నిర్బంధ చర్యలు ప్రయోగిస్తున్నారన్నారు. కాబట్టి దేశంలో మోడీని తరిమికొట్టాల్సిన తరుణం ఆసన్నమైందని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ, మోడీ విధానాలకు పార్లమెంటులో చేతులెత్తి సమర్థిస్తుందన్నారు. దీంట్లో భాగంగానే గంగవరం పోర్ట్ అమ్మకం, రైల్వే స్టేషన్ల అమ్మకం, రైతులకు స్మార్ట్ మీటర్ల బిగింపు వంటి చర్యలన్నీ అమలవుతున్నాయని ఆయన అన్నారు. వైసీపీ ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను రక్షిస్తామని ఇక్కడ ప్రగల్భాలు పలుకుతూ అక్కడ ప్రైవేటీకరణ విధానాలకు పార్లమెంటులో చేతులెత్తుతున్నారని అన్నారు. చిత్తశుద్ధి లేకుండా రెండు నాల్కల ధోరణితో రాష్ట్రంలో పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ నిధులు పెంచాలని రూ.600 కూలీ 200 రోజుల పని దినాలు కల్పించాలని పనిచేస్తున్న చోట కూలీలకు నీడ ఏర్పాటు చేయాలని, పే స్లిప్పులు వారం రోజులకి డబ్బులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రోగులకు అందుబాటులో మెరుగైన వైద్యం: డిసిటిఓ డా.విశ్వేశ్వర నాయుడు



గూడెంకొత్తవీధి ఏప్రిల్ 28 ప్రభాతవార్త

క్షయ రోగులకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉందని జిల్లా క్షయ నివారణ అధికారి డా.విశ్వేశ్వర నాయుడు అన్నారు. శుక్రవారం దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిసిటిఓ సందర్శించారు. క్షయ రోగులకు అందుతున్న వైద్య సేవలను వైద్యాధికారి డీకే హిమబిందుని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిసిటివో మాట్లాడుతూ క్షయ రోగులను సకాలంలో గుర్తిస్తే నివారణ సులభమని ఆయన అన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం కలిగి ఉంటే కచ్చితంగా కళ్ళే పరీక్ష చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాలని ఆయన సూచించారు. క్షయ నివారణకు మంచి మందులు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. క్షయ రోగులు క్రమంగా మందులు వేసుకున్నది లేనిది స్థానిక ఆశా కార్యకర్త పరిశీలించాలని ఆయన తెలిపారు. క్షయ నిర్ధారణ అయిన వ్యక్తి కుటుంబ సభ్యులకు కూడా పరీక్షలు నిర్వహించాలని ఆయన తెలిపారు. క్షయ రోగులపై వైద్యాధికారి, క్షేత్ర సాయి వైద్య సిబ్బంది పర్యవేక్షణ ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యు హెచ్వో కన్సల్టెంట్ విగ్నేష్, పీహెచ్సీ వైద్యాధికారులు నాగభూషణం, డీకే హిమబిందు, స్టాఫ్ నర్స్ అప్పలమ్మ, ఫార్మసిస్ట్ మూర్తి, ఎంపిహెచ్ ఈఓ పోతురాజు పాల్గొన్నారు.

## దామనాపల్లి సర్పంచ్ రామకృష్ణకు నిరసన సెగ

### రహదారి నిర్మించాలంటూ సర్పంచ్‌ను నిలదీసిన పిప్పలదొడ్డి గ్రామస్తులు -రహదారి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి నా వంతు ప్రయత్నం చేస్తానని హామీ : సర్పంచ్ రామకృష్ణ



గూడెంకొత్తవీధి,ఏప్రిల్ 28, ప్రభాతవార్త

మండలంలో దామనపల్లి పంచాయితీ సర్పంచ్ కుందేరి రామకృష్ణకు నిరశన సెగ ఎదురైంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమ గ్రామాలకు రహదారి నిర్మాణం ఇతర మౌళిక సదుపాయాలు కల్పించలేదని దామనపల్లి పంచాయితీ పిప్పలదొడ్డి గ్రామస్తులు సర్పంచ్ కుందేరి రామకృష్ణను నిలదీశారు. పిప్పలదొడ్డి గ్రామాన్ని సందర్శించిన ఆయనను అడ్డుకున్నారు. 2013, 2019 ఎన్నికలలో రహదారి నిర్మాణ సమస్యను దృష్టిలో పెట్టుకొని మీరు ఇచ్చిన హామీ ప్రకారంగానే గెలిపించామని గ్రామస్తులు అన్నారు. ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీ ప్రకారం రహదారి నిర్మాణం జరగలేదని రహదారి సౌకర్యం లేకపోవడంతో అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు ఆసుపత్రులకు సకాలంలో చేరుకోలేక ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించేంతవరకు ఏ పార్టీ నాయకులు మా గ్రామాలకు అడుగుపెట్టొద్దని హెచ్చరించారు. రాబోయే సార్వత్రిక మా గ్రామానికి రహదారి నిర్మిస్తేనే ఓట్లు వేస్తామని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీల ప్రకారం రహదారి నిర్మాణానికి, మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని మండిపడ్డా రు. వారి సమస్యల పట్ల భావోద్వేగానికి గురైన సర్పంచ్ గ్రామ రహదారి సమస్యను మౌళిక సదు పాయాల కల్పనకు పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కా రానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల మనిషిగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల కారణంగా రహదారి నిర్మాణం కార్యరూపం దాల్చలేదని భవిష్యత్తులో రహదారి నిర్మా ణం జరిగేలాగా శతవిధాల ప్రయత్నలు చేస్తానని గ్రామస్తులకు బుజ్జగించారు.

## హిందీతో దేశంలో ఎన్నో స్వప్రయోజనాలు

### ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు



భీమునిపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

దేశంలో హిందీ భాష నేర్చుకోవడం ద్వారా ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి మండలం ఎంపిపి దంతులూరి వాసురాజు ఆర్థిక సహాయంతో భీమిలి జోన్ 3వ వార్డు సెకండ్ వార్డ్ పాఠశాల విద్యార్థులకు హిందీ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు, టి.నగరపాలెం సర్పంచ్ పొట్నూరు చంద్రశేఖర్‌లు హాజరయ్యారు. ముందుగా ఇరువురు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ హిందీ రాజభాష- జాతీయ భాష అని అన్నారు. ప్రస్తుతం దేశంలో హిందీ నేర్చుకోవడం ద్వారా ఎన్నో రకాలుగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. అందుకోసం ప్రతీ విద్యార్థి హిందీ నేర్చుకోవడం కోసం ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి ఎప్పుడూ అనుక్షణం మీకు అండగా ఉంటుందని చెప్పారు. టి.నగరపాలెం సర్పచ్ పొట్నూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ హిందీ నేర్చుకోవడం వలన దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా సుఖంగా బ్రతకడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. అందువలన ప్రతీ విద్యార్థి మీరు పాఠశాల చదువుతో పాటు హిందీ ప్రాథమిక, మాధ్యమిక పరీక్షలు కట్టి ప్రావీణ్యం పొందాలని అన్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణారావు మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థులు హిందీ నేర్చుకోవడం కోసం వారికి ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేయుటకు ఆర్థిక సహాయం చేసిన మండల ఎంపిపి దంతులూరి వాసురాజుకి హృదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఎన్.జయసుధ, ఉపాధ్యాయులు జె. రమాదేవి, బి.ఎస్. శ్రీగౌరీ, పి.శ్రీనివాసరావు, కె.సతీష్ కుమార్, ఎస్.సునీత, ఎమ్.వెంకట లక్ష్మి పాల్గొన్నారు.



ఉప్మాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చిన టిటిడి బోర్డు చైర్మన్ వైకాపా రీజినల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిని పార్టీ శ్రేణులు కలసి స్వామివారి చిత్రపటాన్ని వీసం రామకృష్ణతోపాటు వైకాపా నాయకులు సీరం నరసింహమూర్తి, జనపరెడ్డి శేషారత్నం, యలమంచిలి తాతబాబు, సొరకాసుల గోవిందు, బచ్చలరాజు, గొర్ల బాబురావు, కొప్పిశెట్టి రమణలు గజమాలతో సత్కరించి అందజేశారు. (నక్కపల్లి,ప్రభాతవార్త)



మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న టిటిడి బోర్డు చైర్మన్ వైకాపా రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డితోపాటు ఎమ్మెల్యే గొల్ల బాబురావు విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, అనకాపల్లి ఎంపీ బి.సత్యవతిలు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో దర్శించుకున్న దృశ్యం.. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



నక్కపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

మండలంలోని కాగిత ఎంపిటిసి ఆకేటి గోవిందరావు న్యాయంపూడి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనుల్లో ఉన్న కూలీలకు శుక్రవారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మండే ఎండలో ఉపాధి పనులు చేపడుతున్న కూలీలకు నీడ వసతి గాని, కూలీలకు అత్యవసర పరిస్థితుల్లో శిక్ష కొరకు ఫస్ట్ ఎయిడ్ కిట్ కానీ అందుబాటులో లేకపోవడం దారుణం అన్నారు. ఈ నిర్లక్ష్య ధోరణి వల్ల కూలీలకు ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని మండల ప్రజా పరిషత్ అధికారులు గ్రహించి ఉపాధి హామీ కూలీల వసతుకు సౌకర్యాలను కలుగచేయాలని మండల ప్రజా పరిషత్ అధికారులకు కోరారు.

## అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష... బాధ్యతలు తీసుకోండి...



నక్కపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

సచివాలయం నిర్వహణ అభివృద్ధి పనులపై వాటి నిర్వహణ వేగవంతంగా జరిగేటట్లు తీసుకోవాల్సిన చర్యలపై ఎండిఓ దెందుకూరి సీతా రామరాజు శుక్రవారం సమీక్ష నిర్వహించారు. నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ముందుగా విభాగాల వారీగా చర్చించారు. ఇందులో జిల్లా కలెక్టర్ నిత్యం పరిశీలన స్పందన దరఖాస్తులు, ఎస్టీజి సర్వే, సిటిజెన్ ఔట్ రీచ్, ఆయుష్మాన్ భారత్ కార్డ్స్, ప్రతీ గ్రామ పంచాయితీ నందు డ్రైన్స్ క్లీనింగ్, శానిటేషన్ తదితర విషయాలపై గ్రామాల వారీగా మాట్లాడుతూ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు, ఎస్టీజి సర్వే సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మజ్జి శ్రీను, ఎనర్జీ ఎస్ ఏపిఓ ఈశ్వరరావు, కార్యదర్శులు పివి రాజశేఖర్, నర్సింగరావు, సాయి లక్ష్మి, నరసింహరాజు, బాబురావు లతోపాటు పలువురు ఉన్నారు.

## గురజాడ జన్మస్థలాన్ని సందర్శించిన టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి



ఎస్.రాయవరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

మండల కేంద్రం, మహాకవి గురజాడ జన్మస్థలం అయిన ఎస్.రాయవరం గ్రామాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గురజాడ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన రచనలతో ప్రజలను జాగృతం చేసి, సమాజాన్ని మేల్కొలిపిన మన తెలుగు జాతి ముద్దుబిడ్డ, మహాకవి గురజాడ అప్పారావు జన్మస్థలం సందర్శించడం తన అదృష్టంగా భావిస్తున్నానని, అటువంటి మహనీయుడు పుట్టిన నేలపై నడయాడుతున్నందుకు గర్వంగా ఉందని, ఆయన అన్నారు. ఈయన వెంట పాయక రావుపేట శాసన సభ్యులు గొల్ల బాబురావు,అనకాపల్లి ఎంపీ డా.భీశెట్టి సత్యవతమ్మ, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పాయకరావుపేట వైసీపీ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు చింతలపూడి వెంకటరామయ్య, మాజీ ఎంపీపీ బోలిశెట్టి శారదా కుమారి, పార్టీ సీనియర్ నాయకులు కొణతాల శ్రీనివాస్, నూకి నాయుడు, శ్రీపతి రాజు, అల్లాడ నాగరాజు, పెద ఈశ్వర్రావు, మాతా గురునాధరావు, రాజా రమేష్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉపమాక వెంకన్న అభివృద్ధి మా బాధ్యత : టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి



నక్కపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ఉపమాక వెంకటేశ్వరస్వామి అభివృద్ధి విషయంలో ప్రధాన బాధ్యత తీసుకుంటామని టీడీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. నక్కపల్లి, ఉపమాకలో శుక్రవారం పర్యటించిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే అన్ని విషయాలు వివరించాలని, ప్రధానంగా పుష్కగిరితో పాటు కొండపైకి రోడ్డు వేయాలా లేదా అన్నది ఇంజనీర్లు వచ్చి చూసిన తరువాత నిర్ణయిస్తామని, అన్నదానం కోసం చర్యలు తీసుకుంటామ న్నారు. ఆయనతోపాటు ఎంపి సత్యవతి, ఎమ్మెల్యే గొల్లబాబూరావు, మాజీ ఎమ్మెల్సీ డివిఎస్ రాజు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ చిక్కాల రామారావు, వైకాపా నాయకులు అయినంపూడి మణిరాజు, గోసల కాసులమ్మ, వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, శీరం నర్సింహమూర్తి, సూరకాసుల గోవిందు, జనపరెడ్డి శేషారత్నం, ఎల్లేటి సత్యనారాయణ, బచ్చులరాజు, మనబాల తాతారావులు ఉన్నారు.



## రింతాడ సచివాలయ పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

### తీములబంధ గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా మంజూరైన వాటర్ ట్యాంకు ప్రారంభించిన నాయకులు



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

మండలంలో రింతాడ సచివాలయ పరిధిలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తీముల బంధ గ్రామంలో జలజీవన్ మెషన్ ద్వారా మంజూరైన నీటి ట్యాంకర్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో మారుమూల గ్రామాలలో సైతం త్రాగునీటిని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గడపగడపకు పర్యటించి ప్రజల యోగక్షేమాలు, సంక్షేమ పథకాల వివరాలు తెలుసుకుంటున్నామని తెలిపారు. లబ్ధిదారులందరికీ ప్రభు త్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధి చేకూరని వారు ఎవరైనా ఉంటే సంబంధిత సచివాలయ సిబ్బంది దగ్గరకు వెళ్లి నమోదు చేసుకుని లబ్ధి పొందాలని తెలిపారు. రాబోయే ఎన్నికలలో బ్రహ్మరథం పట్టి మరోసారి సీఎం పదవీని బహుమానంగా ఇవ్వాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారని ప్రజలందరూ గుర్తించుకోవాలని ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో ఘన విజయం సాధించి సీఎం జగన్మోహన్ రెడ్డికి పట్టం కట్టాలని కోరారు. జీకేవీధి వైస్ ఎంపీపీలు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఇర్మియా, సర్పంచుల పోరం అధ్యక్షులు కుందేరి రామకృష్ణ, రింతాడ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, సచివాలయ కన్వీనర్లు కేశవ్ చలపతి ఏఎంసి డైరెక్టర్ లక్ష్మణ్ కోటి పాల్గొన్నారు.

## దుచ్చరపాలెం వంతెన వద్ద ఆటో బోల్తా పలువురికి గాయాలు

### క్షతగాత్రులను చింతపల్లి సిహెచ్సికి తరలింపు

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

మండలంలో దుచ్చరపాలెం వంతెన వద్ద ఆటో బోల్తా పడి పలువురికి గాయాలయ్యాయి. జీకేవీధి మండలం తీములబంధ నుండి లంకపాకలు బంధువుల ఇంటికి ఆటోలో వెళుచుండగా ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తీములబంధ గ్రామానికి చెందిన గేమ్మెల రామారావు, చిలకమ్మా తీవ్ర గాయాలవ్వగా పలువురికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గమనించిన స్థానికులు హుటాహుటిన చింతపల్లి సిహెచ్సికి తరలించారు. గాయాలు పాలైన వారి ఆరోగ్యం నిలకడగానే ఉందని ప్రాణాపాయ పరిస్థితి లేదని వైద్యులు తెలిపారు.





మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమంలో భాగంగా నక్కపల్లిలో పర్యటించిన టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అల్లాడ కొండ గృహంలో ఆ గృహిణితో వైకాపా ప్రభుత్వంపై ఉన్న అభిప్రాయం అడిగి తెలుసుకున్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

# 5వేల కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు

5వ పేజీ తరువాయి

60 లక్షల మంది ప్రయాణించేలా రూ. 5,000 కోట్లతో పనులు చేపడతారు. ఇక రెండో దశలో 1.20 కోట్ల మంది ప్రయాణించేలా అభివృద్ధి చేస్తారు.

# ఉత్తరాంధ్ర అభివృద్దే లక్ష్యం

5వ పేజీ తరువాయి

చేతుల మీదుగా నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారని పేర్కొన్నారు.

**గ్రామ స్థాయిలో సుస్థిర ఆర్థిక ప్రగతి దిశగా అడుగులు:**

మహిళా సాధికారత దిశగా రాష్ట్రప్రభుత్వం పలు పథకాలను అమలుచేస్తుందని,వైఎస్ఆర్ చేయూత, ఆసరా, కాపునేస్తం,ఈబిసి నేస్తం, సున్నావడ్డీ ద్వారా జీవనోపాధి మార్గాలను మరింత విస్తృతం చేయాలని సిఎంజగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారని చెప్పారు. ఇప్పటివరకు చేయూత ద్వారా తొమ్మిది లక్షల మందికి స్వయం ఉపాధి లభించిందన్నారు.

**తల్లిదండ్రులకు వేదన మిగల్చొద్దు:**

విద్యార్థులు ఆత్మహత్యలపై విజయసాయిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సాధించాలన్న తపన ఉండాలేగాని ఇవాళ కాకపోతేరేపైనా సాధ్యమౌతుందని చెప్పారు. పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చినంద మాత్రాన క్షణికావేశానికి లోనుకావద్దని విద్యార్థులకు హితవు పలికారు. ప్రాణంపోతే తిరిగిరాదని తల్లిదండ్రులకు వేదన మిగల్చవద్దని కోరారు. ఇష్టపడి చదవండి,,కలలను సాకారం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# చంద్రబాబు బతుకంతా అబద్ధాలే...

5వ పేజీ తరువాయి

రాష్ట్రంలో చంద్రబాబు లోకేష్‌ల పర్యటనలకు ప్రజల నుంచి స్పందన రాకపోవడంతో పాపం ఆ తండ్రీకొడుకుల ఆరాటం చూస్తున్నాం పేదరికం దళితులు అంటూ కొత్త కొత్త మాటలు... సరికొత్త రాగాలు పలుకుతున్న చంద్రబాబు మాటలను చూస్తే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉంది. ఎన్నికలు ఓట్లు అవసరం అనుకున్నప్పడల్లా చంద్రబాబుకు కొత్తకొత్త మాటలు కొత్త హామీలు గుర్తుకొస్తున్నాయని అన్నారు. అందుకే ప్రజలు అమాయకులు తాను ఏం చెప్పినా నమ్ముతారనే భ్రమలో నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారు అని తెలిపారు. దళితుల పుట్టుకను అవమానించింది నువ్వు కాదా బాబూ ? గతంలో ఎవరైతే దళితుల్ని కించపరిచి అవమానపరిచారో నేడు వారే దళితులంటే ఎనలేని ప్రేమ ఉందంటూ మాయమాటలు చెబుతూ మభ్యపెట్టాలని చూస్తున్నారు. చంద్రబాబు దళితులిన ఉద్దేశించి గతంలో ఏమన్నాడో..అప్పట్లో దళితుల నుంచి చంద్రబాబు ఎంత బలమైన దళిత వ్యతిరేకి అనేది దళిత ద్రోహి అనేది అర్థమవడానికి ఈ వీడియోలు చూస్తే అర్థమవుతోంది. ఈ సందర్భంగా గతంలో దళితుల్ని ఉద్దేశించి హేళనగా అవమానకరంగా మాట్లాడిన చంద్రబాబు మాటల్ని టీవీస్క్రీన్‌పై ప్రసారం చేశారు. దళితుల్లో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా అని ఆనాడు చంద్రబాబు మాట్లాడిన మాటలు రికార్డుల్లో ఇప్పటికీ భద్రంగా ఉంటాయి కదా... మరి ఈరోజు మాత్రం తాను అలా అనలేదు ఇలా అన్నానని నాలుక మడతేయడం ఎంతవరకు సబబు అని అడుగుతున్నాను అని అన్నారు.నువ్వు దళితుల్ని చులకనగా మాట్లాడినప్పుడు వాళ్ళు నిన్ను ఛీత్కరించుకుంది నిజం కాదా..? అని చంద్రబాబుని ప్రశ్నిస్తున్నాను. అదే చంద్రబాబు కొడుకు లోకేష్...దళితులు ఏం పీకారు..ఎం పొడిచారు... అనిమాట్లాడిన మాటలు నిజం కాదా..? ఈ వీడియో, ఆడియో సాక్ష్యాలు కాదా..? వీడియో ఆడియో సాక్ష్యాలు ఉన్నా చంద్రబాబు దొరికిన దొంగలా తప్పించుకోవాలని చూస్తున్నాడు. బాబు బతుకంతా అబద్ధాలే.. 14ఏళ్ళు ముఖ్యమంత్రిగా వెలగబెట్టి ఫార్టీ ఇయర్స్ పొలిటికల్ ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు బతుకంతా అబద్ధాలతోనే నడిచింది అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు పెత్తందార్లకు వత్తాసు పలికి..అధికారంలో లేనప్పుడు పేదల పేరుతో ఓట్లు దండుకోవాలని చూసే నయవంచకుడు ఈ చంద్రబాబు అని అన్నారు. స్కీముల పేరుతో ప్రతిదీ స్కాము చేసిన వ్యక్తి చంద్రబాబు పేదలపేరుతో సంక్షేమ పథకాలుపెట్టి, వాటి ముసుగులో తన పార్టీ కార్యకర్తలకు ఇష్టానుసారంగా దోచి పెట్టిన వ్యక్తి తద్వారా రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టిన పెద్ద గజదొంగ ఈ చంద్రబాబు ఇతను ఈ రాష్ట్ర రాజకీయాల్లో ఉండటం ఎంత దురదృష్టమో అందరూ ఆలోచించాలి చంద్రబాబు ఎంత అబద్దాలకోరనేది అతను గతంలో మాట్లాడిన మాటలు చూస్తే తెలుస్తుంది వ్యవసాయం దండగన్నది ఈ ప్రభుద్ధుడే కానీ నా మాటల్ని వక్రీకరించారంటూ రైతుల దగ్గర మొసలికన్నీరు కారుస్తాడు బీసీల తోకలు కత్తిరిస్తానన్నది చంద్రబాబు కాదా..? కానీ తానున్న సందర్భం వాతావరణం వేరు అంటూ ఈ రోజు కొత్తకొత్తగా మాట్లాడుతున్నారు. ఏనాడైనా బాబు అధికారంలో ఉన్నప్పుడు దళితులు గానీ ఆయన పార్టీలో పనిచేసిన దళిత నేతలు గానీ తలెత్తుకుని తిరిగారా..? అని అడుగుతున్నాను ఇందుకు చంద్రబాబు నుంచి సమాధానంకావాలని నిలదీస్తున్నారు.

**పేర్లేమో దళితులది..ఇన్నోవా కార్లేమో పెత్తందార్లకు:**

చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీలకు చేసిన మేలేంటి ..? ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలేవి..? వాటిల్లో ప్రయోజనం పొందిన లబ్ధిదారుల పేర్లు చంద్రబాబు చెప్పగలరా..? అని ప్రశ్నిస్తున్నాను. ఐదేళ్ల అధికారం నడిపిన బాబు జమానాలో దళితులకు రూ. 33వేల కోట్లు ఖర్చుపెడితే అందులో ఎంత అవినీతి జరిగిందో పేదల పేరిట పెత్తందార్ల చేతికి ఇన్నోవా కార్లతో సహా దళితుల పేరుకు దక్కాల్సిన నిధులను తన అనునయులకు తన పార్టీ నేతలకు ఏ విధంగా కట్టబెట్టారో అందరికీ తెలిసిందే. అదే మా నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల కాలంలోనే ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి సంక్షేమం కోసం రూ. 53వేల కోట్లు ఖర్చు చేశామని మేం గర్వంగా చెప్పుకుంటున్నాం, ఎక్కడా మధ్యవర్తుల దళారుల లేకుండా ఒక్క రూపాయి అవినీతి లేకుండా ఒక్క రూపాయి అవినీతి లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో డీబీటీ ద్వారా సంక్షేమం జమ చేశాం. దళితపక్షపాతి జగన్ అణగారినవర్గాలు నిమ్నజాతుల శ్రేయస్సుకు ఆజన్మాంతం పనిచేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా నేడు దళిత పక్షపాతిగా మా నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల్ని ఆదుకుంటున్నారు. నామినేటెడ్ పనుల్లో వారికి అగ్రభాగం కల్పించి సామాజిక విప్లవానికి తెరతీసిన ఘనత మా నాయకుడికే దక్కుతుంది. అనాడు బీసీల తోకలు కత్తిరిస్తానన్న చంద్రబాబు కు తగిన బుద్ధిచెప్పేలా ఈ రోజు దేవాలయాల ట్రస్టు బోర్డుల్లో నాయీబ్రాహ్మణులకు ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు సగం పదవులు కట్టబెట్టారు. అంబేద్కర్ విగ్రహాన్ని పెడతానని మాయమాటలు చెప్పి తప్పించుకున్న చంద్రబాబు ద్రోహాన్ని దళితులెవరూ మరిచిపోలేదు మరి ఈరోజు మేం విజయవాడ నడిబొడ్డులో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు.

**ఛాలెంజ్ స్వీకరించలేని చంద్రబాబు:**

ఎస్సీ, ఎస్టీలకు టీడీపీ హయాంలో ఎంత నిధులు కేటాయించారు. ఏమేరకు అభివృద్ధికి పాటు పడ్డారు. మరి మా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకొచ్చిన నాలుగేళ్ల లో మేమెంత నిధులు కేటాయించి అభివృద్ధిలో తెచ్చామనే అంశంపై చర్చకు రమ్మని నేను ఇప్పటికే చంద్రబాబు కు ఛాలెంజ్ విసిరాను. ఆయన స్పందించకుండా వాళ్ల పార్టీలోని ఓ తాగుబోతు మాజీ మంత్రిని నా మీదకు ఉసిగొల్పుతారా..? దమ్ముంటే బాబు సమక్షంలోనే నేనూ ఆ మాజీమంత్రి వైద్యపరీక్షలు చేయించుకుని అసలైన తాగుబోతులెవరో తేలిపోతుందని సిద్ధమా..? అని నిలదీస్తున్నాను. బాబు హయాంలో హాస్టళ్ల మూసేసి దళిత పిల్లల్ని నిరక్షరాస్యులుగా మార్చిరి. మా నాయకుడు నాడు-నేడు పేరిట ఆ హాస్టళ్లను తెరిపించి సీబీఎస్ ఈ సిలబస్ తో ఇంగ్లీషు మీడియం చదివిస్తున్న గొప్ప విద్యావేత్తగా నిలిచారు. నువ్వు అధికారంలో ఉన్నప్పుడు దళితులకు ఏమి చేయలేక దళితద్రోహానని చర్చకు రమ్మని ఛాలెంజ్ చేశాను. ఏదిఏమైనా మా పరిపాలనలో జరుగుతున్న దళితుల అభివృద్ధి ని చూసి చంద్రబాబు తెలియనిరా మారాలని కోరుకుంటున్నాను లేదంటే మా ఛాలెంజ్ ను స్వీకరించాలని డిమాండ్ చేస్తున్నాం.

**2024లో బాబుకు ఓడగొట్టేందుకు ప్రజలు సిద్ధం:**

పేద బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి అహర్నిశం కృషిచేస్తున్న మా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పట్ల ఎస్సీఎస్టీ బీసీ, మైనార్టీ నేతల్లో ఆదరణ రోజు రోజుకు పెరుగుతుంది. మేం గడప గడపకు మన ప్రభుత్వం భవిష్యత్తు జగనన్నే కార్యక్రమంలో ఊరూరూ పర్యటిస్తున్నప్పుడు ఈ రోజు ఎక్కడ చూసిన సంక్షేమ పథకాలు అందుకుంటున్నాయని లబ్ధిదారులు ఆనందంగా చెబుతున్నారు. అమ్మఒడి, చేయూత, వేదోడు, ఆసరా విద్యాదీవెన,వసతిదీవెన లాంటి ఎన్నో పథకాలతో దళితుల జీవనశైలిలో మార్పును కళ్లారా చూస్తున్నారు పేదల శ్రేయస్సు కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుంటే చంద్రబాబు లోకేష్ లు కడుపుమంట తీవ్రమైనందునే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో 29 ఎస్సీ నియోజకవర్గాల్లో 28 చోట్ల కిందట ఎన్నికల్లో ఓడించిన చంద్రబాబును రాబోయే రోజుల్లో కూడా ఓటమి తప్పదని చెబుతున్నాను. 2024లో కూడా ఆయనన్న ఆయన పార్టీ రధచక్రాలను ఊడగొట్టి ఓడగొట్టేందుకు దళితులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరిస్తున్నారు.

# తప్పుల తడక జగన్‌రెడ్డి ప్రభుత్వం

## తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి

విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

తప్పుల తడక రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రభుత్వం అని తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు అన్నారు. ఈ క్రమంలో జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఇల్లు స్థలాలకు సంబంధించి ఇచ్చిన జీవోలు మీద నెంబర్లు లేకుండా జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇస్తుందని ఇది చాలా సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. అధికారులు వచ్చిన దగ్గర నుంచి నేటి వరకు కూడా సక్రమంగా చేయనటువంటి ప్రభుత్వం తప్పుల తడక ప్రభుత్వం జగన్‌రెడ్డి ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. విశాఖ లో పేదల ఇళ్ల సమస్యలు పరిష్కరించడానికి ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయినా ఈ ప్రభుత్వం అధికారులు పట్టించుకోవడం లేదు టీడీపీ హయాంలో జియో ట్యాగ్ చేసి లబ్ధిదారులకు పత్రాలు ఇచ్చినా ఇప్పుడు వాటిని రంగు మార్చి జగనన్న సంపూర్ణ భూ హక్కు కింద జగన్‌ఫోటో పెట్టి ఇవ్వటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో పేదలకు వంద గజాలు స్థలమిచ్చి పదేళ్ల తరువాత యాజమాన్య హక్కు ఇస్తాం అనడం దారుణం అని పేర్కొన్నారు. అదే టీడీపీ ప్రభుత్వంలో రెండేళ్లకే యాజమాన్య హక్కు ఇచ్చాం అని చెప్పారు. సుమారు 60నుంచి 70వేల మందికి లబ్ది దారుల విషయంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారు అని అన్నారు.

టీడీపీ హయాంలో టిడ్కో ఇళ్ళు కు అన్నీ పూర్తిచేస్తే కేవలం మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఈ వైసీపీ ప్రభుత్వానికి నాలుగేళ్ల సమయం పట్టిందని. అని అన్నారు. పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాలు కూడా 100గజాలకు ఒక ధర 300గజాలకు ఒక ధర పెట్టడం లేనిది పేదల పట్ల ఎంత చిన్నచూపు ఉన్నదో అర్ధమవుతుంది లబ్ది దార్లకు ఇచ్చిన యాజమాన్య హక్కులో కూడా తిరకాసు పెట్టింది ఈ జగన్‌రెడ్డి ప్రభుత్వం అని అన్నారు. ఇప్పటికైనా అధికారులు పేద లబ్ది దారులకు న్యాయం చేయాలి లేకపోతే న్యాయ పోరాటం చేస్తాను అని హెచ్చరించారు సమావేశంలో జోన్ 1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్నరెడ్డి తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు బొట్టా వెంకటరమణ కాళ్ల శంకర్, ఆళ్ల శ్రీనివాస్ మద్దిల రాజశేఖర్ ఒమ్మి అప్పలరాజు బుదుమూరు గోవింద తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీల సమస్యలు పరిష్కరించడం పట్ల కె కె రాజు చిత్తశుద్ధి అమోఘం, శ్లాఘనీయం

## రాష్ట్ర మైనారిటీ శాఖ ప్రధాన కార్యదర్శి ఐ హెచ్ ఫారుఖి

విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో పలు మసీదు ఈద్ గాహ్ సమస్యలను రాష్ట్ర మైనారిటీ శాఖ ప్రధాన కార్యదర్శి ఐ.హెచ్.ఫారుఖి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు దృష్టికి తీసుకుని వెళ్లారు. వెంటనే స్పందించిన కె కె రాజు మీవద్దకే నేను అంటూ అక్కయ్యపాలెం ఫారుఖీ కార్యాలయానికి కె కె రాజు విచ్చేసి సమస్యల వినతిపత్రాలను స్వీకరించి కలెక్టర్, సంబంధిత అధికారులతో ఫోన్‌లో సంభాసించి మసీదు ఈద్గా సమస్యలను పరిస్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ముస్లింల సమస్యలు విని వెంటనే స్పందించి తమ వద్దకే నేరుగా వచ్చి సమస్యలు పరిస్కరణ చర్యలు చేపట్టిన కె కె రాజును ఐ హెచ్ ఫారుఖీ భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ వక్ఫ్ బోర్డు చైర్మన్ కె వి బాబా వైసీపీ నాయులు ఇబ్రహీం నిజాం మసీదు కమిటీ పెద్దలు షరీఫ్‌అసిఫ్ భాషా అస్లాం సలీం బాషా, అహ్మద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాప్సీ ఎక్సెలెన్స్ అవార్డుల పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, ఏప్రిల్ 28,ప్రభాతవార్త

ఫ్యాప్సీ ఎక్సెలెన్స్ అవార్డుల ఆవిష్కరణ వేడుకలను శుక్రవారం అత్యంత సంబరంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పాల్గొన్న మంత్రివర్యులు ఆర్థిక,ప్రణాళిక, శాసనసభ వ్యవహారాలు, నైపుణ్యాభివృద్ధి, విక్షణ శాఖ, గుడివాడ అమరనాథ్, గౌరవ మంత్రివర్యులుపరిశ్రమలు, మౌళిక వసతులు, వాణిజ్య, సమాచార సాంకేతిక శాఖ ఎపి వారు ఫ్యాప్సీ ఎక్సెలెన్స్ అవార్డుల పోస్టరును, ఫిలింను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యులు అందరు ఈ వేడుకలలో పాలుపంచుకోవాల్సిందిగా సూచించారు. ఫ్యాప్సీ (ఎఫ్ఎపిసిసిఐ)-2023 సంవత్సరానికి ఎక్సెలెన్స్ వార్డులు ప్రకటించడానికి దరఖాస్తులను కోరుతుంది. ఈ సందర్భంగా ఫ్యాప్సీ అధ్యక్షులు కరుణేంద్ర ఎస్.జాస్తి మాట్లాడుతూ ఈ పురస్కారాలు గుర్తించిన మొత్తం 11 క్యాటగిరీలలో అందచేస్తామని, పరిశ్రమ, నూతన ఆవిష్కరణ, సాంకేతికత, పారిశ్రామికవేత్తల స్పూర్తి, విజయాలకు గుర్తింపుగా ఉంటాయన్నారు. ఈ పురస్కారాలు తాము అందచేస్తామన 11 పరిశ్రమలు ముందుకురావడం సంతోషదాయకం అన్నారు. ఈ అవార్డులకు ఎంట్రీలు పంపడానికి చివరి తేదీ 15 జూలై 23.ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫ్యాప్సీ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక ఉన్నత చాంబర్, విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో తమ కార్యాలయాలను కల్గి రాష్ట్రంలో వాణిజ్యం, పరిశ్రమలను ప్రోత్సహించే పనిలో నిమగ్నమై ఉన్నదని ఆయన తెలిపారు.న పారిశ్రామిక పర్యావరణకు మద్దతు అందించడానికి, పారిశ్రామిక వృద్ధి విజయాల వేడుకలు జరుపుకోవడానికి ఫ్యాప్సీ తొలిసారిగా ఎక్సెలెన్స్అవార్డులను వివిధ క్యాటగిరీలలో ప్రకటిస్తునా న్నరు. వేర్వేరు క్యాటగిరీలు, ఎంఎస్ఎంఇలు, పారిశ్రామికవేత్తలు నుండి ఎంట్రీలను ఆహ్వానిస్తుంది. ఈ పురస్కారాలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులను పొందుటకు ప్రేరణ కలిగిస్తాయన్నారు. ఈ పురస్కారాలు పర్శిమల అధినేతలు, కార్పొరేట్లు, సంస్థలు, పారిశ్రామిక వేత్తలు, వ్యక్తులు కనబరచిన అతు య్నత ప్రతిభకు గుర్తింపుగా అందచేయబడతాయని వివరించారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్, ఆదిత్యనాథ్ ఆం.ప్ర.ప్రభుత్వ సలహాదారు ప్రొఫెసర్ఎం.చంద్రశేఖర్, డైరెక్టర్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, విశాఖపట్నం,శ్రీనిరాజు, చైర్మన్ సిఈ (ప్రై)లిమిటెడ్, జి.జానకీరామచంద్రం, డైరెక్టర్, అకడమిక్ అడి మ్నిస్ట్రేషన్, క్రియా యూనివర్శిటీ వారున్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తారు. నామినేషన్ ఫారం/దరఖాస్తు స్వీకరణకు ఆఖరుతేది 15జూలై 2023 పూర్తి వివరాలకోసం శ్రీవల్లి సెల్:9381262426ను సంప్రదించాలని కోరారు.

ఎక్సెలెన్స్ ఇన్ ఆగ్రి అండ్ అక్వా బేస్డ్ ఇండస్ట్రీస్ ఇనిస్టిట్యూటెడ్ బై ఎన్ఎస్ఎల్ గ్రూప్, 2.ఎక్సెలెన్స ఇన్ ఎక్సెపోర్ట్ పెర్మార్మెన్స్ (ఎంఎస్ఇఎస్) ఇనిస్టిట్యూటెడ్‌బై పోకర్మ ఇంజనీర్డ్ స్టోన్ లిమిటెడ్.3ఎక్సెలెన్సీ ఇన్ ప్రొడెక్ట్ ఇన్నోవేషన్ ఇనిస్టిట్యూటెడ్ బై జిఎం మాడ్యులర్ ప్రైవేట్ లిమిటెడ్, 4 ఎక్సెలెన్స్ ఇన్ అవుట్‌స్టాండింగ్ వుమన్ ఎంట్రప్రీన్యూర్ ఇనిస్టిట్యూటెడ్ ఇన్‌ది నేమ్ ఆఫ్ శ్రీజెఎస్ కృష్ణమూర్తి (జెఎస్‌కె),5.స్టార్టప్ ఇనిస్టిట్యూటెడ్ బై లారస్ ల్యాబ్స్, 6.ఎక్సెలెన్స్ ఇన్ కార్పొరేట్ సోషల్‌రెస్పాన్స్‌బిలిటి ఇనిస్టిట్యూటెడ్ ఇన్‌డి నేమ్ ఆఫ్ బికె గోయెంకా, 7.ఎక్సెలెన్స్ ఇన్ ఎంప్లాయి వెల్ఫేర్ ఇనిషియేటివ్స్ ఇనిస్టిట్యూటెడ మూ సిఎంఆర్ టెక్స్‌టైల్స్ అండ్ జ్యూయలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ 8.ఎక్సలెన్స్ ఇన్ ఆల్ రౌండ్ పెర్‌ఫార్మెన్స్ ఇనిస్టిట్యూటెడ్ మై లలితా జ్యూవెల్లరీ మార్ట్ ప్రైవేట్‌లిమిటెడ్, 9.ఎక్సెలెన్సీ ఇన్‌గ్రీన్ ఎనర్జ ఇనిసిట్యూటెడ మై గ్రీన్‌కో గ్రూప్, 10.ఎక్సెలెన్సీ ఇన్‌రూరల్ ఎంట్రప్రీనర్‌షిప్ ఇనిస్టిట్యూటెడ్ మూ శ్రీ సిటి (ప్రై))లిమిటెడ్, 11. ఎక్సెలెన్సీ ఇన్ ఔట్‌స్టాండింగ్ సెల్ఫ్ సస్టెయినింగ్ ఎఫర్ట్ బై అ డిఫర్నెటి అబైడ్‌పర్సన్ ఇనిస్టిట్యూటెడ్ మై మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థలున్నాయి.

# విశాఖ - గోపాలపట్నం రెండు లైన్ల ఏర్పాటు సుగమం .... డీఆర్ఎం సత్‌పతి

జ్ఞానాపురం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

రైల్వే బోర్డు వాల్తేరు డివిజన్‌కి రూ. 640 కోట్లను కేటాయించినట్టు వాల్తేరు డివిజన్ డిఆర్ఎం అనూప్ సత్‌పతి తెలిపారు. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న డీక్లోగింగ్ పనులతో పాటు విశాఖ నుంచి గోపాలపట్నం వరకు 3, 4వ లైన్లు వేసేందుకు మార్గం సుగమం అయినట్టు ఆయన తెలిపారు. శుక్రవారం వాల్తేరు డివిజన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో డిఆర్ఎం సత్‌పతి మాట్లాడుతూ వాల్తేరు డివిజన్‌లో నడిచే రైళ్ళకు ఎంతో ఉపకరిస్తుందన్నారు. ప్రధానంగా ఈ నిధులతో విశాఖకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. విశాఖకు వస్తున్న రైళ్ల రాకపోకల సమయాలు తగ్గుముఖం పట్టే అవకాశాలు ఉన్నట్టు ఆయన తెలిపారు. వేగం కూడా మెరుగుపడే అవకాశాలు ఉన్నట్టు ఆయన తెలిపారు. ప్రయాణికుల రైళ్ళతో పాటుగా గూడ్స్ రైళ్లకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ రూ. 640 కోట్లతో పాటుగా మరో రూ. 800 కోట్ల రూపాలయతో విశాఖ కాంప్లెక్స్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఏర్పాటు కోసం మంజూరు చేసినట్టు ఆయన తెలిపారు. 3, 4వ లైన్ల కోసం అంటే దువ్వాడ-సింహాచలం నార్త్ స్టేషన్‌ల మధ్య రూ. 302. 25 కోట్లతో అభివృద్ధి చేపట్టనున్నారు. వడ్లపూడి-దువ్వాడ గేట్ మధ్య రూ. 154.28 కోట్లుతో 12.0 కిలోమీటర్ల లైను వేయనున్నట్టు ఆయన తెలిపారు. పెందుర్తి, సింహాచలం మధ్య నార్త్ స్టేషన్ సమీపంలో రూ. 183.65 కోట్లతోప్లై ఓవర్ వంతెన ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు.

# విశాఖలో టిఎన్‌టియుసి ' మే' డే ఉత్సవాలు

## గాజువాక లంకా మైదానంలో భారీ బహిరంగ సభ

## సంఘటిత, అసంఘటిత కార్మికులంతా పాల్గొనాలి

## రాష్ట్ర టిఎన్‌టియుసి అధ్యక్షులు గొట్టు ముక్కల రఘురామరాజు

జ్ఞానాపురం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

టిఎన్‌టియుసి ట్రేడ్ యూనియన్ ' మే' డే రాష్ట్ర స్థాయి ఉత్సవాలను విశాఖలో నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. రాష్ట్ర టిఎన్‌టియుసి అధ్యక్షులు గొట్టు ముక్కల రఘురామరాజు ' మే' డే ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ' మే' 1వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే ఈ ఉత్సవాలను రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం పార్టీ విశాఖలో నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. పది వేల మంది కార్మికులతో ఈ ఉత్సవాలు నిర్వహించేందుకు రాష్ట్ర టిఎన్‌టియుసి సిద్ధమవుతుంది. ఈ కార్యక్రమంలో ఏపి వ్యాప్తంగా ఉన్న ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొంటున్నారు. భారీ స్థాయిలో టిఎన్‌టియుసి ' మే' డే పండుగను నిర్వహించేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షులు రఘురామరాజు సారధ్యంలో విశాఖ జిల్లా పార్లమెంట్ స్థాయి , రాష్ట్ర స్థాయి నాయకులతో ఆయన సమావేశాలు నిర్వహించి ' మే' డే నిర్వహాణకు కేడర్‌ను సంసిద్ధం చేస్తున్నారు. ' మే' డే ఉత్సవాలను పాత గాజువాకలో లంకా మైదానంలో సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిదిగా హాజరుకానున్నట్టు విశాఖ పార్లమెంట్ టిఎన్‌టియుసి అధ్యక్షులు నక్కా లక్ష్మణరావు తెలిపారు. నగరంలోని పలు ప్రధాన కూడళ్ళలో టిఎన్‌టియుసి బ్యానర్‌లు, జెండాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. నగరంలోని సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గమంతా సోమవారం సాయంత్రం నిర్వహించే కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొనాలని విశాఖ పార్లమెంట్ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి కొర్రాయి నాగార్జునరావు కోరారు. విశాఖ పార్లమెంట్ స్థాయిలో ఉన్న టిఎన్‌టియుసి కార్మిక నేతలు, కార్మిక సంఘాలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని టిఎన్‌టియుసి నాయకులు పిలుపునిచ్చారు. వార్డుల స్థాయిలో కూడా నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ' మే' డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ట్రేడ్‌యూనియన్ నాయకులు కోరారు.

# పలు రైళ్లు రద్దు - మరికొన్ని రైళ్లు రూటు మార్పు

జ్ఞానాపురం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

రైల్వే నిర్వహిస్తున్న భద్రతాపరమైన పనుల నేపథ్యంలో పలు రైళ్లు రద్దు కావడం, మరికొన్ని రైళ్లు రూటు మార్పును వాల్తేరు అధికారులు చేపట్టారు. దీనిలో భాగంగా రైలు నెంబర్ 07467 విశాఖ- రాజమండ్రి పాసింజర్ రైలు ఈ నెల 30వ తేదీ నుంచి మే నెల 7వ తేద వరకు రద్దు చేశారు. రాజమండ్రి-విశాఖ (07466) రైలు కూడా అదే రోజుల్లో రద్దు చేయబడింది. కాకినాడ-విశాఖ (17267) రైలు కాకినాడ నుంచి రద్దు చేయబడింది. విశాఖ-కాకినాడ (17268) విశాఖ నుంచి బయలుదేరనున్న ఎక్స్‌ప్రెస్ రైలు కూడా రద్దయింది. మచిలీపట్నం -విశాఖకు నడిచే ఎక్స్‌ప్రెస్ (17219) రైలు ఈనెల 29వ తేదీ నుంచి మే నెల 6వ తేదీ వరకు నిలిపివేయనున్నారు. అలాగే విశాఖ-మచిలీపట్నం (17220) ఎక్స్‌ప్రెస్ రైలు కూడా ఈ నెల 30వ తేదీ నుంచి మే నెల 7వ తేదీ వరకు రద్దు చేయబడింది. సకింద్రాబాద్-విశాఖకు నడిచే ఎక్స్‌ప్రెస్ రైలు (12784) నెల 29వ తేదీ నుంచి మే నెల 6వ తేదీ వరకు రద్దు చేయబడింది. తిరుగు ప్రయాణంలో విశాఖ-సికింద్రాబాద్ (12783) రైలు కూడా ఈ నెల 30వ తేదీ నుంచి మే నెల 7వ తేదీ వరకు రద్దు చేయబడింది. పూరి-తిరుపతి (17480) తిరుపతి నుంచి బయలుదేరాల్సిన రైలు మే నెల 5, 6వ తేదీల్లో రద్దు చేయబడింది. విశాఖ -తిరుపతి (22707) డబుల్ డెక్కర్ రైలు మే నెల 6వ తేదీన రద్దు చేశారు. విశాఖ-విజయవాడ (22701) రైలు విశాఖలో మే నెల 6 వే తేదీన రద్దు చేశారు. విజయవాడ-విశాఖ (22702) రైలు విజయవాడలో మే నెల 6వ తేదీన రద్దు చేశారు. విశాఖ- కాచీగూడ (12861) ఎక్స్‌ప్రెస్ రైలు మే నెల 6, 7వ తేదీల్లో రద్దు చేయబడింది. అలాగే కాచీగూడ-విశాఖ (12862) ఎక్స్‌ప్రెస్ రైలు కాచీగూడలో మే నెల 5, 6వ తేదీల్లో రద్దు చేయబడింది. బిలాస్‌పూర్- తిరుపతి ( 17481) రైలు మే నెల 6వ తేదీన బిలాస్‌పూర్ నుంచి రద్దు చేయబడింది. విశాఖ-సికింద్రాబాద్ ( 22203) దురందో రైలు మేనెల 7వ తేదీన విశాఖలో రద్దు రద్దు చేయబడింది. సికింద్రాబాద్- విశాఖ దురందో రైలు సికింద్రాబాద్‌లో ఈ నెల 6వ తేదీన రద్దు చేయబడింది.

# పేట నియోజకవర్గం అంటే జగనన్నకు ఎంతో ఇష్టం

నక్కపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం అంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎనలేని అభిమానమని, మొదటి నుంచి పార్టీని ఇక్కడ ఆదరిస్తూ వస్తున్నందుకు అని టిటిడి చైర్మన్ వైకాపా రీజనల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి అంటూ రానున్న ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్యే గొల్ల బాబూరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. నువ్వే మా జగనన్న కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల్లో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. నక్కపల్లిలో వైవి సుబ్బారెడ్డికి ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆధ్వర్యంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ నాయకత్వంలో ఘన స్వాగతం లభించింది. అనంతరం దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ మేరకు వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో వైవి సుబ్బారెడ్డికి అట్టహాసంగా పార్టీ నాయకులు అయినంపూడి మణిరాజు, పొడగట్ల పాపారావు, గోసల కాసులమ్మ, ఏనుగుపల్లి రత్నం, నేతల జయరత్నకుమారి, వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, ఎల్లేటి సత్యనారాయణ, వీసం రాజు, తుమ్మ కల్పన, వీసం దేవి, అల్లాడ కొండబాబు, ముద్దా శ్రీను, కొల్నాటి దుర్గా ప్రసాదు, గొడుగుల బంగార్రాజు, కొల్నాటి నానాజీ, హోకీ తాతాజీ, కర్రి బాబ్జీ, కొప్పిశెట్టి హరిబాబు, తళ్లా భార్గవ్, గంటా తిరుపతిరావు, అయినంపూడి సురేష్‌రాజు, గొర్ల గోవిందు, మనబాల తాతారావు, వెదుళ్ల పాపారావు, కర్రి పద్మ, నవర నూకరాజు శర్మ తదితరులు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గంలో పటిష్టమైన నాయకత్వం ఉందని, అది ముఖ్యమంత్రి గ్రహించారని అన్నారు. నువ్వే మా జగనన్న మీ జగనన్న అనే కార్యక్రమం ఇప్పటికీ 85 శాతం పూర్తయ్యిందని, ఇంకా అర్హత ఉండి పథకాలు అందని వారి కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజలను కలుస్తున్నామన్నారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు 2024లో అనంతరం నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమంలో భాగంగా వీసం రామకృష్ణ నాయకత్వంలో ఎన్‌టిఆర్ నగర్ లో ఉన్న అల్లాడ కొండబాబు, ఎల్లేటి సత్యనారాయణలతో పాటు పలు గృహాలకు వెళ్లి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకుని, వారి ఇంటికి జగనన్న స్టిక్కర్లను వైవి సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే గొల్ల బాబూరావుల చేతులతో అంటించి వారితో కొద్ది సేపు మాట్లాడారు. ఈ మేరకు టీటీడీ చైర్మన్, జగనన్న చిన్నాన్న వాళ్ల ఇంటికి రావడంతో గృహ యాజమానులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డివి సూర్యనారాయణరాజు, దత్తుడు రాజు, సూర్యనారాయణరాజు, వ్యవసాయ మండలి చైర్మన్ చిక్కాల రామారావు, నియోజకవర్గపు ఇన్‌చార్జి చింతలపూడి వెంకటరామయ్య, వైకాపా నాయకులు పెద ఈశ్వరరావు, శీరం నర్సింహమూర్తి, జనపరెడ్డి శేషారత్నం, బొల్లం బాబ్జీ, నాగఅప్పలరాజు, పెద పైడితల్లి, ఐల్నాటి బాబ్జీ, కన్నా, జగతా శ్రీను, ఏడిద నూకరత్నంతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దగ్ధమైన బట్టల దుకాణం

జగదాంబ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

స్థానిక ప్రధాన రహదారిని ఆనుకుని వున్న బట్టల దుకాణం గురువారంరాత్రి మంటల్లోదగ్ధమయ్యింది.న యువరాణి పేరిట ఉన్న మూడంతస్తుల బట్టల దుకానం పూర్తిగా కాలిబూడిదయ్యింది.షార్ట్ షర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. కాగా, మరిప్రాలెం, విశాఖపట్నం,అగ్నిమాపక దళాలు మంటలను అదపు చేసేందుకు ప్రయత్నించినప్పటికి ఫలితం లేకుండాపోయింది. బట్టల దుకాణం కావటంవల్ల మంటలు వేగంగా వ్యాపించాయి. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో మంటలు అదుపులోకి వచ్చాయి. ఆస్తినష్టం అంచనా వేయాల్సి ఉంది.

# పక్కి దివాకర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

ఆరిలోవ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



ఈ నెల 26న ఆకస్మికంగా మరణించిన రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ పక్కి దివాకర్ కుటుంబాన్ని శుక్రవారం రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం దివాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఆయనతో పాటు రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కోల గురువులు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కోటాన రాము, బీసీ నాయకులు సత్యాల సాగరిక, సత్యాల వెంకట్, అప్పారావు, రామన్న పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో కంటి సమస్యలపై సముచిత జాగ్రత్తలు తీసుకోండి

## ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యనిపుణులు డా॥ హిమబిందు అల్లూరి

ఆరిలోవ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



వేసవికాలంలో కంటి సమస్యపై సముచిత జాగ్రత్తలు తీసుకోవాలని ఎల్వీప్రసాద్ కంటి వైద్యనిపుణులు డా॥ హిమబిందు అల్లూరి ఓ ప్రకటనలో తెలిపారు. వేసవికాలంలో మన కళ్ళకు మరియు దృష్టికి శాశ్వత హానిని నివారించడానికి ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యనిపుణులు మంచి కంటి ఆరోగ్యానికి ముఖ్యమైన సూచనలను ఇస్తున్నామన్నారు. వేసవిలో ఎక్కువగా దుమ్ము పురుగులు (చిన్న కీటకాలు) సంఖ్యాపరంగా వృద్ధిచెందుతాయని, వాటి అవశేషాలు గాలిలో వ్యాపించి కళ్ళలో ఎలర్జీ ప్రతిస్పందనను కలిగిస్తాయని తెలిపారు. అంతేకాక వేడి మరియు పొడి వాతావరణం కారణంగా కంటిపై పొర వేగంగా ఆవిరైపోతుందన్నారు. దీని వలన కళ్ళలో మంట, చికాకు కలుగుతుందని, పొడి కళ్ళు ఉన్న రోగులలో ఇది మరింత ప్రస్ఫుటంగా ఉంటుందన్నారు. కళ్లు ఎర్రబడినా లేదా దురద పెట్టినా మందుల షాపుల నుంచి తెచ్చుకున్న మందులను వేసుకోకూడదని, వెంటనే కంటి వైద్యుడిని సంప్రదించాలని సూచించారు.

# పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగాసాంకేతిక విద్య సిలబస్ : మంత్రి బుగ్గన

## ప్రైవేట్ ఇండస్ట్రీయల్ పార్కులకుప్రభుత్వ ప్రోత్సాహం: మంత్రి అమర్‌నాథ్



## -ఫ్యాప్సీ సభలో వెల్లడి

విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

పరి శ్రమలు నాణ్యమైన ఉత్పత్తిని సాధించాలంటే వృత్తినైపుణ్యతకల్గిన కార్మికుల అవసరం అనుగుణంగా ఐటిఐ, పాలిటెక్నికల్ కళాశాలల సిలబస్‌లో సమూల మార్పులు తీసుకురానున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాద్‌రెడ్డి చెప్పారు.ఫెడరేషన్‌ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ (ఫ్యాపీస)ఎక్సెలెన్స్ అవార్డ్స్-2023 ప్రధానోత్సవం నగరంలో నోవాటెల్ హోటల్లో శుక్రవారంజరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ ,ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ ఐటిఐలలో అభ్యర్థులకు మెరుగైన శిక్షణ ఇవ్వడం లేదని, వాళ్ళుకోర్సు పూర్తిచేసుకుని బయటికివచ్చిన తర్వాత ఏ పరిశ్రమలోను పనిచేయడానికి వారి అర్హత సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తంచేసారు. ఈ పరిస్థితిని గుర్తించిన రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ ఐటిఐలనుబలోపేతం చేసి, తద్వారా అభ్యర్థులకు నాణ్యమైన సాంకేతిక శిక్షణ అందించాలని నిర్ణయించిందని చెప్పారు. ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలో ప్రయోగశాల అభివృద్ధికి నిధులుమంజూరు చేస్తున్నామని మంత్రి బుగ్గన చెప్పారు.అలాగే ఆయాప్రాంతాల్లోని పరిశ్రమలకు అవసరమైన సాంకేతికనైపుణ్యం కలిగిన అభ్యర్థులనుతయారుచేసేవిధంగాఐటిఐ, పాలిటెక్నికల్ కళాశాలనుఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా ఉభయ తెలుగురాష్ట్రాల్లో పారిశ్రామిక ప్రగతికిఫ్యాప్సీ ఎంతగానోకృషిచేస్తుందన్నారు. పరిశ్రమలకు, ప్రభుత్వానికి మధ్య ఫ్యాప్సీవారధిగా నిలిచిందన్నారు.అలాగే ఆయా పరిశ్రమలు తమ తమ ఉత్పత్తులలో నాణ్యతను పెంచుకోవాలనిఆయనసూచించారు.న రాష్ట్రపరిశ్రమల మంత్రి గుడివాడ అమర్‌నాధ్‌మాట్లాడుతూ పారిశ్రామిక ప్రగతికి ఫ్యాప్సీఎంతగానో కృషిచేసు ్తదన్నారు. పరిరశమలకు, ప్రభుత్వానికిమధ్య ఫ్యాప్సీ వారధిగా నిలిచిందన్నారు. అలాగే ఆయాపరిశ్రమలుతమ తమ ఉత్పత్తులలో నాణ్యతను పెంచుకోవాలన్నారు. ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటుచేసుకోవడానికి ముందకు వస్తే ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు.వేర్‌హౌసింగ్ ను ఇండస్ట్రియల్ సెక్టర్లోకి తీసుకవచ్చామన్నారు. పిసిపిఐఆర్‌పరిధిలో 6500 ఎకరాల భూమిని పారిశ్రామిక అవసరాల కోసం సిద్దం చేసామనిచెప్పారు. రాష్ట్రంలోని సహజవనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకుని ఆర్థిక ,పారిశ్రామిక అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అనేక చర్యలుతీసుకుంటున్నారన్నారు.ఇటీవల జరిగిన గ్లోబల్‌ఇన్వెస్టర్‌స సమ్మిట్‌లో మన రాష్ట్రంలో ఉన్న సహజవనరులు, మానవ వనరులు, మౌళిక సదుపాయల గురించి దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక దిగ్గజాలకువివరిచామనిచెప్పారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణం ఉన్నదని గుర్తించిన పారిశ్రామికవేత్తలు ఇప్పటికే పెట్టుబడి చేస్తున్నామని మంత్రి అమర్నాధ్ చెప్పారు. భవిష్యత్‌పారిశ్రామిక ప్రగతిని దృష్టిలోపెట్టుకుని రాష్ట్రప్రభుత్వం చర్యలుతీసుకుంటుందన్నారు.ఇప్పటికీ 90 వేల మది అభ్యర్థులు స్కిల్ డెవలప్‌మెంట్ కోసం తమ పేర్లను నమోదుచేసుకున్నారని అమర్నాధ్ వివరించారు. భవిష్యత్‌లో రాష్ట్ర ముఖచిత్రం మారబోతుందని వచ్చేనెల 3తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్‌కు శంకుస్థాపన చేయనున్నారని, 2025 సెప్టెంబర్‌నాటికి మొదటి డొమెస్టిక్‌ఫ్లయిట్ ఈ విమానాశ్రంలో దిగబోతుందన్నారు. తర్వాత మూడు,నాగులు నెలల్లో ఇంటర్నేషనల్ ఫ్లైట్ భోగాపురం ఎయిర్‌పోర్టుకు వస్తుందని అమర్నాధ్‌వివరించారు. అధేవిధంగా వచ్చే నెలలోనే 14 వేలకోట్లరూపాయలతో రుషికొండ వద్దఏర్పాటు చేయనున్న అదాని డేటా సెంటర్కు సిఎం జగన్మోహనరెడ్డి శంకుస్థాపన చేయనున్నారన్నారు.ఇందులో 25వేల మందికి ఉద్యోగ , ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.అలాగే విశాఖపట్నం,భోగాపురంమధ్య ఆరు లైన్ల రహదారి నిర్మాణం కూడా త్వరలోనే శంకుస్థాపన జరగనుందన్నారు.ఇప్పటికే శ్రీకాకుళం జిల్లామూలపేట వద్ద 4,200కోట్ల రూపాయలతో పోర్టునిర్మాణ పనునుప్రారంభించామని,రామాయపట్నంపోర్టునిర్మాణ పనులు తుది దశకుచేరుకున్నాయని ఈ ఏడాది జనవరి నాటికి మొదటి నౌక ఈ పోర్టుకు చేరుకుంటుందని అమర్నాధ్ స్పష్టంచేసారు. ఇవన్నీ అందుబాటులోకి వస్తే రాష్ట్రపారిశ్రామిక ముఖ చిత్రం మారుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధానసలహాదారు ఆదిత్యనాథ్ దాస్,విశ్రాంత సుప్రీమ్‌కోర్టు న్యాయమూర్తిజాస్తి చలమేశ్వర్, ఫ్యాప్సీ అధ్యక్షులు కరుణేంద్రజాస్తి, మాజీ అధ్యక్షులు సివి అచ్యుతరావు, ఉపాధ్యక్షులు కె.మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.అనంతరం 11రంగాల్లో రాణించిన వారికి ఫ్యాప్సీ ఎక్సెన్స్ అవార్డులు మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, గుడివాడ అమర్నాథ్ చేతుల మీదుగా అందచేసారు.

# సైంధవ్ నుంచి మరో అప్‌డేట్



విక్టరీ వెంకటేష్, 75వ ల్యాండ్ మార్క్ మూవీ సైంధవ్...కు టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయన పల్లి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్నారు.. ఇందులో కొంతమంది ప్రముఖ నటీనటులు కీలకపాత్ర ల్లో నటించనున్నారు. ఈ కీలకపాత్రల కోసం దర్శకుడు పెర్ఫామెన్స్‌ను ఎంపిక చేసుకున్నారు.. బాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిక్ ఈచిత్రంతో టాలీవుడ్ అరంగేట్రం చేస్తున్నారు.. మనోజ్ఞ పాత్రలో శ్రద్ధా శ్రీనాథ్ ఫిమేల్ లీడ్‌గా నటిస్తోంది.. ఇటీవలే రుహానిశర్మ పాత్రను డాక్టర్ రేణుగా పరిచయం చేశారు.. శుక్రవారం ఈసినిమాలో మరో కీలకపాత్రను పరిచయం చేశారు. బ్యూటి ఫుల్ అండ్ టాలెంటెడ్ ఆ ంద్రియా జెర్మియా ఈచిత్రంలో జాస్మిన్ పాత్రలో నటిస్తున్నారు.. బ్లాక్ అండ్ బ్లాక్ అవుట్ ఫిట్‌లో చేతిలో తుపాకీతో ఇంటెన్స్ లుక్‌తో కన్పించింది.. ఆండ్రియా, పోస్టర్‌లో స్పోర్ట్స్ బైక్‌ను కూడ గమనించవచ్చు... ప్రధాన తారాగణంగా పాల్గొంటున్న సైంధవ్ షూటింగ్ ప్రస్తుతం వైజాగ్‌లో జరుగుతోంది.. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈచిత్రం కోసం పనిచేస్తు న్నారు... సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తు న్నారు.. ఇతర నటీనటుల వివరాలను త్వరలో తెలియజేయ నున్నామని తెలిపారు.. ఈచిత్రాన్ని పాన్‌ఇండియా చిత్రంగా అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ కానుకగా విడుదల కానుంది..



# ఖుషీ నుంచి సమంత బర్త్‌డే స్పెషల్ పోస్టర్

టాలెంటెడ్ అండ్ బ్యూటిఫుల్ యాక్ట్రెస్ సమంత... వైవిధ్యమైన చిత్రాలతో దూసుకుపోతోంది.. విమెన్ సెంట్రిక్ మూవీస్‌తోనూ ఆకట్టుకుంటుంది.. రీసెంట్‌గా వచ్చిన యశోధ, శాకుంతలం చిత్రాల్లోని నటనతో మెప్పించింది.. త్వరలో తను ఖుషీ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. గత ఏడాది రావాల్సి న సినిమా సమంత అనారోగ్య సమస్యల వల్ల ఆలస్యమైంది.విజయ్ దేవర కొండ హీరోగా నటిస్తున్న ఈచిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు.. తాజాగా సమంత బర్త్‌డే సందర్భంగా ఖుషీ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేసింది .. చూడగానే ఆకుట్టకునేలా ఉన్న ఈ స్టిల్‌లో సమంత ఐడి కార్డు వేసుకుని ఏదో సాఫ్ట్‌వేర్ ఆఫీసులోకి వెళుతున్నట్టుగా ఉంది..తన లుక్ బర్త్‌డే మూడ్‌కు తగ్గట్టుగా చాలా జాయ్‌ఫుల్‌గా కన్పిస్తోంది.. ఈ సందర్భంగా తనకు విజయ్ దేవరకొండతో పాటు పలువురు సినీ ప్రముఖులు బర్త్‌డే విషెస్ తెలుపుతూ పోస్టర్‌ను అభినందిస్తు న్నారు.. ప్రస్తుతం చివరి షెడ్యూల్ చిత్రీకరణ జరుపుకుంటున్న ఖుషీ చిత్రానిన ఈ ఏడాది సెప్టెంబర్1న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు.

# 'ఉగ్రం' వపర్‌ఫుల్ టైటిల్ సాంగ్

నాంది చిత్రంతో విజయవంతమైన చిత్రాన్ని అందించిన అల్లరినరేష్, విజయ్ కనకమేడల మరో యూనిక్, ఇంటెన్స్ మూవీ ఉగ్రంతో వస్తున్నారు.. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ ఉగ్రంపై అంచనాలను పెంచేసింది.. అల్లరి నరేష్,విజయ్ కనకమేడల, మరో పెద్ద హిట్ అందించనున్నారని ప్రమోషనల్ కంటెంట్ భరోసా ఇచ్చింది.. శుక్రవారం ఉగ్రం టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు.. శ్రీచరణ్ పాకాల ఈ టైటిల్ సాంగ్ ట్రాక్‌ను హైలీ పవర్‌ఫుల్ నెంబర్‌గా కంపోజ్ చేశారు.. గూస్



బంప్స్ తెప్పించే ఎమోషన్‌తో ఈ పాటను స్కోర్ చేసి స్వయంగా ఆలపించారు. చైతన్య ప్రసాద్ ఈ పాటకు పవర్‌ఫుల్ లిరిక్స్ అందించారు. టైటిల్ ట్రాక్ నరేష్ ఉగ్రరూపాన్ని ప్రజెంట్ చేసింది.. పాటలో కన్పించిన విజువల్స్ ఇంటెన్స్, గ్రిప్పింగ్ స్టన్నింగ్‌గా ఉన్నాయి... ఉగ్రం చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి , హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు.. వేసవి కానుకగా మే5న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.



న్యూ ఫొటోషూట్: రకుల్‌ప్రీత్ సింగ్

# హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్ గా 'మెన్ టూ'

నరేష్ అగస్త్య, బ్రహ్మాజీ, హర్ష చెముడు, సుదర్శన్, మౌర్య సిద్ధవరం, కౌశిక్ ఘంటసాల రియా సుమాన్, ప్రియాంక శర్మ తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తున్న చిత్రం మెన్ టూ... లాన్ త్రెస్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై శ్రీకాంత్‌రెడ్డి దర్శకత్వంలో మౌర్య సిద్ధవరం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్నిమే 26న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈసందర్భంగా నిర్మాత మౌర్య సిద్ధవరం మాట్లాడారు.. మెన్‌టూ అనే ఫుల్ ఫన్ రైడర్‌లా ఉంటుందన్నారు. ఆడియెన్స్‌కు




ఎంటర్‌టైన్‌మెంట్ పరంగా ఫుల్ మీల్స్ లాంటి సినిమా మంచి టీం చేసిన ప్రయత్నం ప్రేక్షకులను ఆకట్టుకుంటందన్నారు. సినిమాను మే 26న థియేటర్లలో విడుదలకానుందని తెలిపారు.. చిత్ర దర్శకుడు శ్రీకాంత్ .జి.రెడ్డి మాట్లాడుతూ, మెన్స్ టూ.. సినిమాతోఎవరినో బాధపెట్టాలనే ఉద్దేశ్యం లేదన్నారు. ఓ విషయానిన ఓ కోణంలోనే కాకుండా మరో కోణంలో కూడ చూడాలని చెబుతూ ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్‌గా మెన్ టూను రూపొందిస్తున్నామని అన్నారు. మే 26న భారీగా సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు.

# ఎంతటి వారైనా సరే ఫిదా అవ్వాల్సిందే!



రష్మిక మందన్నా .. ఫ్యాన్స్ పెరుగుతున్న కొద్దీ అమ్మడు అందాల ఆరబోత ఓ రేంజ్‌లో ఉంటోంది.. బాలీవుడ్ భామలకు ఏమాత్రం తగ్గకుండా తన గ్లామర్‌ను ప్రదర్శిస్తోంది.. దక్షిణాది నుంచి బాలీవుడ్‌కు వెళ్లిన ఈ బ్యూటీ గ్లామర్ విషయంలో తగ్గేదేలే..అన్నట్టుగా ఉంటుందనే కామెంట్లు విన్పిస్తున్నాయి..తాజాగా ఈ భామ ఇన్‌స్టా వేదికగా కొన్ని ఫొటోలను షేర్ చేసింది. అందులో అదరిపోయేరీతిలో తెగ రచ్చచేస్తు న్నాయి.. క్రీమ్ కలర్‌షార్ట్ వేసుకుని కుర్రకారు గుండెల్లో హీటు పుట్టించేలా ఉన్నాయని అంటున్నారు.. దగ్గర నుంచి తీసిన ఈ ఫొటోను చూస్తే ఎంతటి వారైనా సరే ఫిదా అవ్వాల్సిందే అంటూ కామెంట్లు వచ్చిపడుతున్నాయి.. అమె అందానికో దండం అంటే ఏమోజీల ద్వారా నెటిజర్లు అభిప్రాయాలు వ్యక్తం చేస్తు న్నారు. కెరీర్ పరంగా చూస్తే రష్మిక ఇపుడు పుష్ప2తో బిజీగాఉంది.. అంతేకాకుండా సందీప్‌రెడ్డి వంగా, రణబీర్ కపూర్ కాంబోలో వస్తున్న యానిమల్ మూవీలో రష్మిక చేస్తోంది.వీటితోపాటు మరికొన్నిప్రాజెక్టులకు సైన్‌చేసింది..

# 'భోగి' చిత్రం ఫస్ట్‌లుక్ విడుదల

శ్రీపీ సీ క్రియేషన్స్ పతాకంపై ప్రదీప్ చంద్ర నిర్మాతగా వరుణ్ కె దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం భోగి సక్సెస్ కథాంశంతో, యూత్ ఎంటర్‌టైన్‌గా రూపొందిన ఈ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాలను శరవేగంఆ జరుపుకుంటోంది.. త్వరలో విడుదలకు సిద్ధం అవుతున్న ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ హీరోయిన్ హెబ్బపటేల్, ప్రముఖ నిర్మాత డిఎస్ రావు, నటుడు, దర్శకుడు అవసరాల శ్రీనివాస్ విడుదల చేశారు.. ఈసందర్భంగా పాత్రికే యుల



తో పలు విశేషాలను తెలిపారు.. దర్శకుడు వరుణ్ మాట్లాడుతూ, ఈ రోజుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సంఘటనలను వివరిస్తూ, సున్నితమైన అంశాలను నలుగురు మహిళలు ఏవిధంగా ఎదుర్కొన్నారు. అనే థ్రిల్లర్ కథాంశంతో ఈచిత్రాన్నిరూపొందించామని అన్నా రు.. నిర్మాత ప్రదీప్ చంద్ర మాట్లాడుతూ, చిన్న చిత్రమైనామంచి క్వాలిటీలో ఎక్కడా రాజీ పడకుండా ఈచిత్రాన్ని నిరిమంచామని, ఒక మంచి చిత్రాన్ని చూసిన అనుభూతిని మీకు తప్పకుండా ఈ చిత్రం కలిగిస్తుందని అన్నారు. అతి త్వరలో ట్రైలర్‌ను , ఆ తర్వాత చిత్రాన్ని విడుదల చేస్తామన్నారు.. ఈచిత్రంలో ప్రార్థన, రాజ్యలక్ష్మి, శృతి , సిరి సిద్దు, సతీష్ తదితరులు నటించారు.

# ఆడియెన్స్‌ను మెప్పించేలా 'వ్యవస్థ'

వైవిధ్యమైన కంటెంట్‌ను అందిస్తూ ఆడియెన్స్ హృదయాల్లో తనదైన స్థానాన్ని దక్కించుకుని దూసుకెళ్తున్న ఓటిటి మాధ్యమం జీ5 సక్సెస్‌ఫుల్ సినిమబాలు, సిరీస్‌లు షోస్‌తో ఆకట్టుకుంటున్న ఈ టాప్ ఓటిటి మాధ్యమంలో ఏప్రిల్ 28 నుంచి వ్యవస్థ స్ట్రీమింగ్ కానుంది.. ఈ కోర్టు రూమ్ డ్రామా సిరీస్‌ను ఓయ్‌ఫేమ్ ఆనంద్ రంగ తెరకెకి ్కంచారు.. గురువారం సిరీస్ లాంచ్ డే ప్రెస్‌మీట్ నిర్వహించారు. క్రియేటివ్ డైరెక్టర్ లేఖ మాట్లాడుతూ, జీ5 సపోర్టుతో వ్యవస్థ కాన్సెప్ట్‌ను చక్కటి కోర్టు రూమ్ డ్రామాగా రూపొందించామన్నారు.. ఇలా అని కాకుండా ఎంగేజింగ్‌గా ఉంటుందన్నారు. జీ5 సౌత్ కంటెంట్ హెడ్ దేశ్ రాజ్ సాయితేజ్ మాట్లాడారు.. ప్రతిరెండు నెలలకు



ఓసారి జీ5 బ్లాక్ బస్టర్ కంటెంట్‌ను ఆడియెన్స్‌కు అందిస్తోందన్నారు.. పులి మేక వంటి బ్లాక్‌బస్టర్ సిరీస్ తర్వాత వ్యవస్థ అనే సిరీస్‌తో మీ ముందుకు రాబోతున్నామన్నారు. ఇది కూడ కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుందన్నారు. ఆనంద్, రంగ గారు అద్భుతంగా డైరెక్టు చేస్తే , పట్టాభిగారు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా రూపొందించారన్నారు. హెబ్బాపటేల్ పాత్ర ఎమోషనల్‌గా అందరికీ కనెక్ట్ అవుతుందన్నారు. త్వరలోనే వ్యవస్థ 2తో ప్రేక్షకుల ముందుకు వస్తామని ఆశిస్తున్నామన్నారు.. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొడ్యూసర్ వెంకట కృష్ణ, సంయుక్త, హెబ్బాపటేల్, కార్తీక్ రత్నం, దర్శకుడు ఆనంద్ రంగ , సంతప్‌రాజ్ తదితరులుమాట్లాడారు. కాస్ట్యూమ్ డిజైనర్ ప్రియదర్శిని, శ్రీతేజ,గురు రాజ్, శ్రీవాణి, సిరీస్ లీడ్ దుఇనయా, క్రియేటివ్ లీడ్ సుహాసిని పాల్గొన్నారు.

# అందుకే నా సినిమాలను ఇష్టపడతారు

## తన సక్సెస్ సీక్రెట్ చెప్పిన శేఖర్ కమ్ముల

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల సందడి చేశారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కన్సార్టియం ఫర్ ఎడ్యుకేషనల్ కమ్యూనికేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న 24వ ఎడ్యుకేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌ను శేఖర్ కమ్ముల ప్రారంభించారు. మూడు రోజులపాటు జరిగే ఈఫిల్మ్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి శేఖర్ కమ్ముల మాట్లాడారు.. ఈ వేడుకకు రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్ అంటే బిర్యానీ, ఇరానీ చాయ్ కేక ఆదు. గొప్ప ప్రేమకు నిలయం అన్నారు. ఈ విషయం నా సినిమా ద్వారా చెప్పానని అన్నారు. కానీ ఇక్కడ చాలా మంది ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు




న్నారు కాబట్టి మరోసారి చెబుతున్నా.. హైదరాబాద్‌ను చూస్తే ఎవరైనా ప్రేమలో పడాల్సిందే అన్నారు. కుల్ కుతుబ్‌షా బాగమతిల ప్రేమ చాలా అందంగా ఉండేదని అన్నారు.. మూసీ నది ఒడ్డున వారి ప్రేమ గొప్పగా సాగిందన్నారు. వారి ప్రేమకు నిదర్శనంగా అప్పట్లో ప్యారనాపూల్ బ్రిడ్జి కట్టారన్నారు.. ఇపుడు దాన్ని మనం పూరానాపూల్ బ్రిడ్జి అంటున్నామన్నారు.. హైదరాబాద్ అంటే అంత ప్రేమ మనకు.. సినిమాలతో కూడ ఇక్కడ ప్రేమలో పడొచ్చు అని అన్నారు. సమాజానికి ఉపయోగపడే మంచి సినిమాలు వచ్చాయి. మన ప్రాంతం, మన దేశం అని కాకుండా ప్రపంచ మంతా చూసి సినిమాలు వస్తున్నాయని అన్నారు. ఈ రోజు మనం లేకున్నా రేపు మన సినిమాలుబతికే ఉంటాయన్నారు.. సినిమా అనేది నా దృష్టిలో ఏంటంటే.. మంచిని ప్రోత్స హించేలా ఉండాలన్నారు. సినిమా ద్వారా మంచి మార్పును తీసుకొచ్చేలా ఉండాలన్నారు.. ఇదే విషయాన్ని నేను నా సినిమాల ద్వారా ప్రయత్నిస్తుంటానని అన్నారు. సినిమా అనేది యూనివర్సల్‌గా ఉండాలని, న్యూయార్క్‌లో బాష తెలియనివారు కూడ చూస్తే అర్థం కావాలన్నారు. సినిమాకు యూనివర్సల్ అప్పీల్ ఉండాలన్నారు.. ఇవాళ తీసిన సినిమా మరో పదేళ్లయినా చూసేలా ఉండాలన్నారు. పాత పడకూడదు అన్నారు. అది చూశాక గర్వపడేలాఉండాలన్నారు.. పిల్లలతో కలిసి చూసేలా ఉండాలన్నారు. కానీ ఇది ఎలా సాధ్యమంటే.. సాధ్యమవుతుందని నేను నమ్ముతున్నానని అన్నారు. అందుకే కిందిస్థాయి నుంచి ఆలోచించటం మొదలు పెట్టాలని అన్నారు. డాక్యుమెంటరీ తీసినా, ఫిల్మ్ తీసినా , ఎక్కడ పోస్టు చేసినా దిగువస్థాయిని ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు.. ఎంపథితో చూడాలన్నారు.. మనిషి, జంతువు వైపు ఆలోచిస్తే జంతువు తీసుకోవాలి... అందుకే చాలా మంది నా సినిమాలను ఇష్టపడతారని అన్నారు.విద్యార్థులు మీరు ఏం కల కంటున్నారో వాటిని సాధించేందుకు కృషిచేస్తే గొప్పవాళ్లు అయినట్టే అన్నారు.. అనంతరం ఈఫిల్మ్ ఫెస్టివల్‌లో డాక్యుమెంటరీ, షార్ట్‌ఫిల్మ్ సహా ఇతర విభాగాల్లో విజేతలుగా నిలిచిన13 మందికి శేఖర్ కమ్ముల ట్రోఫీతోపాటు సర్టిఫికెట్లును అందజేసి వారితో ఫొటో దిగి ఉత్సాహ పరిచారు.

## ఫేస్‌బుక్ పరిచయంతో పాఠశాలకు మహర్దశ



**పలాస, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

పలస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 19వ వార్డు సూదికొండ ప్రాథమిక పాఠశాలకు యుఎస్ఎలో స్థిరపడ్డ ఎన్ఆర్ఐ గుంటూరు జిల్లా బాపట్లకు చెందిన గోరంట్ల వాసుబాబు ఉదారత భావంతో రూ.25వేలు విలువ టీచింగ్ అండ్ లెర్నింగ్ మెటీరియల్ పాఠశాలకు బహుకరించారు. ఇది అంతా పాఠశాల హెచ్ఎం మధు ఫేస్‌బుక్ పరిచయం ద్వారా వాసుబాబు పంపించడం జరిగింది. ఇందుకు వాసుబాబు గొప్ప మనసుకు సబికులు అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శిష్టు గోపి మాట్లాడుతూ గోరంట్ల వాసుబాబు పాఠశాలకు పంపించిన మెటీరియల్ ఉపాధ్యాయులకు బోధనలో విద్యార్థులకు నేర్చుకోవడంలోను ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. అలాగే పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పన కొరకు మంత్రి అప్పలరాజు చొరవతో ముఖ్యమంత్రి జగనన్న 20లక్షలు మంజూరు చేశారని చెప్పారు. జగనన్న ప్రభుత్వం ప్రస్తుతం విద్యపైన ఎక్కువ ఖర్చు చేస్తూ పేద పిల్లల చదువుకోవాలని తపన పడుతుంది. కనుక పిల్లలు అందరూ చక్కగా చదివి పేదరికం నుంచి బయటపడి ఊరికి మంచి పేరు తేవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ శ్రీనివాసరావు, స్కూల్ హెచ్ఎం మధు, ఉపాధ్యాయ సంఘం నాయకులు సనపల నరసింగరావు, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఈశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్ అలైఖ్య, పూర్వ ప్రధాన ఉపాధ్యాయులు రెడ్డి మాస్టర్, ఆంజనేయులు, బగాది సింహాచలం, ఇతర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ కాలేజీలో భవనాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న బత్తిని లక్ష్మణ్



**మందస, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

ఏపీ వ్యవసాయశాఖ మంత్రి కాకని గోవర్ధనరెడ్డి అధ్యక్షతన అన్నమయ్య జిల్లా మరియు కడప జిల్లాలోని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్శిటీకి సంబంధించిన డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ కాలేజీలో బాయ్స్ హాస్టల్ 2వ బ్లాక్, బాయ్స్ హాస్టల్ 3వ బ్లాక్, యుజి గర్ల్స్ హాస్టల్ 2వ బ్లాక్, పీజీ గర్ల్స్ హాస్టల్ 2వ బ్లాక్ మరియు కడప జిల్లాలో అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ మొత్తం 5 భవనాలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ ఉప కులపతి డాక్టర్ టి.జానకిరామ్ ఆహ్వానం మేరకు రైల్వే కోడూరు స్థానిక శాసన సభ్యులు కోరముట్ల శ్రీరాములు ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైనందుకు చాలా సంతోషంగా ఉందని వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ తెలిపారు. లక్ష్మణ్‌కి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అహ్మద్ ఖాన్, డీఈ కరుణశ్రీ, ఎస్టేట్ ఆఫీసర్ మల్లికార్జున, వర్శిటీ పాలక మండలి సభ్యులు డాక్టర్ పి.శ్యాంసుందర్‌రెడ్డి, కేశవరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, బత్తిని లక్ష్మీనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబుగాం శివాలయంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం



**మందస, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

మండలంలో ప్రసిద్ధి చెందిన అంబుగాం గ్రామంలో శివాలయంలో లోక కళ్యాణార్థమై ప్రధాన అర్చకులు బూరగాపు కేశవరావు ఆధ్వర్యంలో భక్తులు పార్వాతీ పరమేశ్వరుల కళ్యాణం ఘనంగా జరిపారు. ఈ కళ్యాణం చూడడానికి భక్తులు బ్రహ్మరథం పట్టారు. అంబుగాం గ్రామపెద్దలు మరియు యువకులు శివాలయం వచ్చిన భక్తులకి మంచినీటి సౌకర్యం మరియు టెంట్లును ఏర్పాటు చేశారు. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పార్వతీ పరమేశ్వరులను దర్శించుకుని తమ కోర్కెలను తీర్చుకున్నారు. భక్తులకు అన్ని విధాల పూజా విధానాన్ని ప్రధాన అర్చకులు కేశవరావు భక్తులు చేత చేయించారు.

## మంచినీటి కొళాయిలకు మోటార్లు పెట్టుకోలేని వారికి తాగునీరు లేక ఇబ్బందులు



**ఆమదాలవలస, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

ఆమదాలవలస పట్టణంలో గల 22వ వార్డు లక్ష్ముడుపేట గ్రామంలో వేసవికాలంలో తాగునీరు కోసం మహిళలు నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గ్రామంలో మంచినీటి కొళాయి కనెక్షన్లు వేయించుకుని బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నప్పటికీ ఈను రావడం లేదు. ఆంధ్రప్రదేశ్ స్పీకర్ తమ్మినేని సీతారాం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చినప్పుడు ఈ విషయం మహిళలు మొరపెట్టుకోగా తక్షణమే మున్సిపల్ అధికారులకు ఎవరికీ మోటార్లు పెట్టనీయకుండా తగు చేపట్టి తక్షణం సమస్యను పరిష్కరించాలని, నీటి దొంగలపై అవసరమైతే క్రిమినల్ చర్యలు చేపట్టాలని సూచించారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాక లక్ష్ముడుపేటలో కొంత మందికి కొళాయిలు రాక మంచినీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మోటార్లు తీయించలేకపోతే అందరూ మోటార్లు పెట్టుకోవడానికి అనుమతించాలని లేదా కనీసం కొళాయిలు విడిచి పెట్టినప్పుడు కరెంట్ అయినా నిలుపుదల చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని లక్ష్ముడుపేట గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు

## 21వ వార్డులో మరమ్మతు పనులు

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధి 21వ వార్డులో మరమ్మతు పనులు చేపట్టారు. గొల్లవీధి, షరాబువీధుల్లో వీధిలైట్లు, బోర్లు, మంచినీటి కొళాయిలు మరమ్మతు చేయించారు. కౌన్సిలర్ ప్రతినిధి కాళ్ల జయదేవ్ యాదవ్ పర్యవేక్షించారు.

## లోకకళ్యాణార్థం గాయత్రి పురచ్చరణ యాగం



**నరసన్నపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

నరసన్నపేట మండలం ఉర్లాం గ్రామంలో రాజుగారివీధిలో చిలకలపల్లి గ్రామానికి చెందిన శ్రీవిద్య ఉపాసకులు పులఖండం విద్యాసాగర్‌శర్మ ఆధ్వర్యంలో సంతోష్ శర్మ, గౌరీప్రశాంత్‌శర్మల పర్యవేక్షణలో లోకకళ్యాణార్థం శ్రీగాయత్రి పురచ్చరణ యాగం కార్యక్రమంలో భాగంగా బంకుపల్లి ప్రసాద్‌శర్మ, సురేఖ దంపతులు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌శర్మ, సంతోష్‌శర్మ, గౌరీ ప్రశాంత్ శర్మలు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ శ్రీగాయత్రి పురచ్చరణ యాగం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్తు పంచగవ్య ప్రాసన, మండప ఆరాధనలు, తదితర కార్యక్రమాలతో ప్రారంభజంచడం జరిగిందని తెలిపారు. అలాగే సాయంత్రం గాయత్రి హెూమం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే శనివారం శ్రీమహావిద్య పారాయణ, చండీ పారాయణ, శనివారం సాయంత్రం రుద్రాభిషేకం, చండి హెూమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఆదివారం సూర్య నమస్కారములు, చండీహెూమ మహా పూర్ణాహుతితో కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్‌శర్మ, లవకుమార్ శర్మ, ప్రసాద్‌శర్మ, హరీష్‌శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాహుదా గ్రోయిన్‌ల మరమ్మతులకు రూ.28లక్షల ఎంపీ ల్యాడ్ నిధులు విడుదల



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

బాహుదా ఇరిగేషన్ గ్రోయిన్ మరమ్మతుల కోసం ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తన ఎంపీల్యాడ్ నిధుల నుంచి 28లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు నియోజకవర్గ రైతు కుల సంఘం కన్వీనర్ జన్నెల సూర్యవరప్రసాదరావు చెప్పారు. ఈ మేరకు స్థానిక జామి ఎల్లమ్మ ఆలయం వద్ద అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీ లేఖ మేరకు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ జలవనరుల శాఖకు ఉత్తర్వులు విడుదల చేసినట్లు చెప్పారు. ఈ మేరకు 11 గ్రోయిన్ల మరమ్మతుల కోసం ఏ గ్రామంలో ఏ విధంగా నిధులు కేటాయించాలని చర్చించారు. ఎంపి రామ్మోహన్‌నాయుడు రైతు కుల సంఘం ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తిప్పన కూర్మారావురెడ్డి, మండల అధ్యక్షులు గిన్ని బాలరాజు, దున్న లోకేష్, సుగ్గు ఛత్రపతిరెడ్డి, మంగి బాబూరావు, జోగల దిలీప్‌కుమార్ యాదవ్, అంబటి శ్యామసుందర్‌రెడ్డి, ఆశి చిరంజీవులురెడ్డి, కొండ శంకర్‌రెడ్డి, బర్ల ప్రకాష్‌రెడ్డి, ఆశి సత్యం, సనపల రమేష్, లెంక మురళి, తదితరులు పాల్గొన్నారు.

## గుడియా మహిళకు న్యాయం చేయాలి



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

జలుమూరు మండలం తిమ్మాడలో గుడియా మైనార్టీ మహిళ అమ్మన్నసాహుకు న్యాయం చేయాలని ఒరియా మైనార్టీ సంఘం అధ్యక్షులు సత్యన్నారాయణ పాడి, గుడియా కుల జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ సాహు తదితరులు రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావును కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఆమె టీషాపు భూమి విషయమై న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రినాధసాహు, శివాజీ పాణిగ్రాహి, సంతోష్ మండలో, కృష్ణ, దేవేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ సెక్రటరీ తీరుపై ఉపాధ్యాయులు నిరసన



**జలుమూరు/నరసన్నపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

నరసన్నపేట పట్టణంలోని పాత తాలుకా కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాలు గురువారం నిరసన తెలిపారు. పాఠశాలల తనిఖీ పేరుతో ప్రభుత్వ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చిన్నచిన్న కారణాలుతో ఉపాధ్యాయులను నిందించడం, మెమోలు, షోకాజ్ నోటీసులు, సస్పెన్షన్లుతో ఉపాధ్యాయులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నాయి.

## రాక్షస పాలన పోవాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి : గౌతు శిరీష

**మందస, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**



మండలం భిన్నల మదనాపురం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్రంలో వైసిపి పాలన భయంకరంగా ఉందని, రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలంటే టీడీపీ అధికారంలోకి రావల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను అసమర్థతను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ ప్రజలు పడుతున్న ఇబ్బందులు నిరుద్యోగ సమస్య, నిత్యావసర ధరలు, మద్యపానం, కుంటుపడిన అభివృద్ధి తదితర అంశాలపై మహిళలు వివరించారు. వైసిపి పాలనలో జరిగిందేమీ లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌతు శిరీష, అమ్మఒడి అని చెప్పి కుంటు సాకులు చెప్పి అమ్మఒడి ఇవ్వడం లేదని, ఇంటి కొలతలు వేసి పింఛను ఆపేస్తున్నారని గౌతు శిరీష అధికార పార్టీపై మండిపడ్డారు. రానున్న 2024 ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయాలని కంకణం కట్టుకోవాలని కోరారు. ఇప్పటికే పట్టభద్రులు ఎమ్మెల్సీను గెలిపించి అధికార పార్టీకి చెమటలు పట్టించారని త్వరలో సామాన్య ప్రజలు సైతం వారి ఆవేదన వ్యక్తం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని గౌతు శిరీష పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు బావన దుర్యోధన, లింగరాజు, రుద్రయ్య, విక్రమ్, దామోదర, కర్రయ్య, దాసరి తాతారావు, పి.వీరాస్వామి, మండల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## తీర గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ పరిధిలోని చిన్న మరువాడ, దెబ్బల మరువాడ గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ కొన్నింటిని అక్కడికక్కడే స్పందిస్తూ పరిష్కరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఒక్కొక్క ఇంటికి ఎన్నెన్ని సంక్షేమ పథకాలు అందాయో గుర్తు చేశారు. జగనన్నకి ప్రజలంతా ఆశీర్వదించి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఎసిఎస్ చైర్మన్ కిల్లి గోవింద్, వైస్ ఎంపీపీ ప్రతినిధి పరపటి శ్రీనివాస్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల అధ్యక్షులు శ్రీరంగం వీరస్వామి, ఎంపీటీసీ సూరాడ రాజారావు, మరువాడ పంచాయతీ ఇన్‌చార్జ్ గంటా ఈశ్వరరావు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాలువలు ఇలా... సాగు ఎలా?

**గార, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

వంశధార కుడికాలువ ద్వారా శివారు పంచాయతీలైన గార, కొర్ని, కొర్లాం, తోణంగి వమరవల్లి పంచాయతీలకు సాగునీరు అందుతుంది. అయితే గత రెండు సంవత్సరాలుగా ఈ కాలువల్లోని పూడిక తీయకపోవడంతో కాలువల్లో పూడిక, పిచ్చి మొక్కలు నిండడంతో సాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుంది. దీనితో ఈ పంచాయతీలకు సంబంధించి సుమారు మూడు వేల ఎకరాలకు సాగు నీటి ఇబ్బందులు కలుగుతుంది. ఈ ఏడాదైనా ఈ కాలువలు శుభ్రం చేస్తే ఈ ఖరీఫ్ నాటికైనా సాగునీరు పుష్కలంగా అందించే విధంగా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని శివారు పంచాయతీ రైతాంగం కోరుతుంది.

## సమస్యలు పరిష్కరించకుంటే రాజీనామాకు సిద్ధం



**పలాస, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుంటే రాజీనామాకు సిద్ధం అని పలువురు అధికార పార్టీ కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కౌన్సిల్‌సమావేశంలో పలువురు అధికార పార్టీ కౌన్సిలర్లు మాట్లాడుతూ అధికార వైసీపీ ప్రభుత్వం నుంచి వార్డు కౌన్సిలర్‌గా గెలపొందామని ఆనందంగా ఉన్నా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకం వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్నుకుని రెండేళ్లు కావస్తున్నా కనీస అవసరాలు తీర్చలేకపోతున్నామని వారు వాపోయారు. గతంలో వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు ఎదురైనా సమస్య పరిష్కారానికి కృషి జరిగేదని, కాని ఈ ఏడాది వేసవిలో త్రాగునీటికై ప్రజలు అల్లాడిపోతున్నా పరిష్కరించలేకపోతున్నామని వాపోయారు. ముందస్తుగా మంచి నీటిట్యాంకలను ఎందుకు సమకూర్చలేదని అధికారులను ప్రశ్నించారు. రెండేళ్లలో ఒక్క పైసా పెట్టుబడి పెట్టిన దాఖలాలు లేవన్నారు. ప్రజలకు సమాధానం చెప్పలేక, చెప్పినా పనులు చేయలేక కౌన్సిలర్‌గా వుండి అందరితో ఛీ కొట్టించుకోవడానికి ఎందుకు ఈ పదవులు అని ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిలర్‌గా బాధ్యతలు చేపట్టినందుకు సిగ్గేస్తుందని వాపోయారు. సమస్యలు పరిష్కరించకుంటే రాజీనామాకు సిద్ధంగా వున్నామని పలువురు అధికారపార్టీ కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశ మందిరంలో బహిరంగంగా తేల్చి చెప్పడంతో సభా ప్రాంగణమంతా ఒక్కసారిగా గందరగోళం పరిస్థితి ఏర్పడింది. సమావేశంనకు ముందు కొందరు కౌన్సిలర్లును సమావేశంలో ఎటువంటి ఇబ్బంది పెట్టవద్దని, ఏదైనా ఉంటే తర్వాత చూసుకుందామని మభ్య పెట్టేందుకు ప్రయత్నం జరగడం గమనార్హం.

## శ్రీగాయత్రి కాలేజీ విద్యార్థుల హవా

**వీరఘట్టం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

ఇంటర్మీడియెట్ ఫలితాల్లో వీరఘట్టం శ్రీగాయత్రి జూనియర్ కాలేజీ విద్యార్థులు హవా కొనసాగించారు. మొదటి రెండు సంవత్సరాలకు సంబంధించి ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో కళశాల విద్యార్థులు టౌన్ ఫస్ట్ సాధించారు. సెకండియర్ ఎంపిసిలో ఎం.మదన్‌గోపాల్ 975 మార్కులు, డి.పావని 967 మార్కులు, ఎం.కల్పన 964, ఎం.బాబి 947 మార్కులుసాధించారు. బైపిసిలో వి.తనూజ 963, ఎల్ సుకన్య 946, ఎం.జ్యోత్స్న 930, ఎ.కావ్య, ఎస్.అనిత 924 మార్కులు సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో జి.శృతి 463, కె.దీక్షిత 459, జి.చిన్నారి 456, వి.సాయిమేఘన 453 మార్కులు సాధించగా బైపీసీలో కె.జనని, అనిత 410 మార్కులు సాధించారని కాలేజీ డైరెక్టర్ సిరిపురపు లోకేష్ విలేకర్లకు తెలిపారు. వీరిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

### గృహనిర్మాణ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**పాతపట్నం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

పాతపట్నం మండల కేంద్రంలో స్థానిక శాసనసభ్యురాలు క్యాంపు కార్యాలయంలో గృహనిర్మాణ శాఖ అధికారులు మరియు పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల తహశీల్దార్లుతో సమావేశం నిర్వహించి ఇళ్ల నిర్మాణం గూర్చి పలు అంశాలను చర్చించారు. నియోజకవర్గ పరిధిలో మంజూరైన పిఎంఎవై మరియు నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా మంజూరైన గృహనిర్మాణాలు చేపట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల తహశీల్దార్లు హౌసింగ్ డీఈ వి.నర్సింగరావు, ఐదు మండలాల అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు అందిస్తున్న ఫ్యామిలీ డాక్టర్

**పాతపట్నం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**



మండలం బోరుభద్ర పంచాయతీ సచివాలయంలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని బైదలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ ఐ.శ్రీధర్ నిర్వహించారు. ప్రస్తుత ఎండలు మండుతున్న సందర్భంగా గ్రామాల్లో జ్వర పీడిత రోగులు అధికమవుతున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ జ్వరలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా జ్వర పీడితులకు వైద్యం నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌ప్రతినిధి సవిరిగాన శ్రీనివాసరావు మరియు సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త

## రైతాంగానికి అన్ని విధాలా ఆదుకునేది తెలుగుదేశం మాత్రమే



**కోటబొమ్మాళి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

రైతాంగానికి అన్ని విధాలా ఆదుకునేంది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వమేనని శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని యలమంచిలి, లకందిడ్డి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రైతులకు విత్తనాల నుంచి ధాన్యం కొనుగోలు వరకు అన్ని విధాల తెలుగుదేశం ప్రభుత్వమే ఆదుకుందని ఆయన అన్నారు. ముఖ్యంగా 40 సంవత్సరాల మా కుటుంబ రాజకీయ చరిత్రలో ఎవరికి ఇబ్బందులు పెట్టలేదని ప్రతిఒక్కరి సంక్షేమానికే పాటు పడ్డామని, అవినీతి లేని పాలన అందించామని ఆయన అన్నారు. ముఖ్యంగా యలమంచిలి గ్రామంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే అప్పుటి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సహకారంతో గ్రామానికి రోడ్డు, గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం, వీధి దీపాలు, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే వివిధ రకాలైన రుణాల సౌకర్యం కూడా అందజేయడం జరిగిందన్నారు. అప్పట్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు బోయిన రమేష్, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, తర్ర రామకృష్ణ, కోరాడ గోవిందరావు, రోణంకి లీలామోహన్, కొర్రాయి ధర్మారావు, చింతల సింహాచలం, జి.నర్సింగరావు, గంగు సుదర్శనరావు, బోర అప్పారావు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నవారిలోఉన్నారు.

## నిబంధనలు పాటించని డీలర్లపై కఠిన చర్యలు



**కోటబొమ్మాళి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయించే డీలర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి కె.శ్రీధర్ డీలర్లును హెచ్చరించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో టెక్కలి మరియు నరసన్నపేట వ్యవసాయ డివిజన్‌లో గల విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు నిబంధనలుపాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు గరిష్ట చిల్లర ధర మించకుండా విక్రయించాలని అన్నారు. ఈ సమావేశంలో టెక్కలి ఎడిఎ బి.వి.తిరుమలరావు, నరసన్నపేట ఎడిఎ కె.రవీంద్రభారతి, 9 మండలాలకు చెందిన వ్యవసాయాధికారులు, డీలర్లు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## కోవెల ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న పేరాడ



**కోటబొమ్మాళి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

మండలంలోని పెద్దబమ్మిడి గ్రామంలో చెవిటమ్మతల్లి కోవెల ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ పాల్గొన్నారు. ఈయనతో పాటు నందిగాం ఎంపీపీ ఎన్.శ్రీరామ్మూర్తి, సర్పంచ్ మెండ తాతయ్య, జగన్, వైసిపి నాయకులు పేరాడ వెంకటరావు, కొత్తపల్లి ఎంపీటీసీ ప్రతినిధి పంకు రాము, తదితరులు పాల్గొనగా వీరందరికీ మెండ తాత శాలువతో సత్కరించారు. అంతకు ముందు ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, మేజర్ పంచాయతీ, కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావును కూడా సత్కరించారు.

పాల్గొన్న టీడీపీ నాయకులు:

అమ్మవారి దేవాలయం ప్రతిష్ట కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ మేరకు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు తర్ర రామకృష్ణ, నిమ్మాడ సర్పంచ్ కింజరాపు సురేష్, శిమ్మ నారాయణరావు, తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ఆయనే బాస్

**ఆమదాలవలస, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

ఆమదాలవలస మండల తహశీల్దార్ కార్యాలయంలో ఎటువంటి పని కావాలన్నా ముందుగా ఇక్కడ ఉన్న పెద్ద బాస్‌ను కలవాలి. నేరుగా తహశీల్దార్ వద్దకు వెళ్లినా పని జరగదు కానీ ఇక్కడ బాస్‌ను కలిస్తే నిమిషాల్లో పని జరుగుతుంది. నిమిషాల్లో, గంటల్లో రెవెన్యూ పనులు జరగాలంటే ఆ బాస్‌కు తగిన మొత్తంలో లంచం ఇవ్వాలి. లేకుంటే పని జరగకుండా అడ్డుపడటంతో పాటు రెవెన్యూ శాఖలో పని జరగకుండా చేసే సత్తా ఈ బాస్‌కు ఉందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. వివరాల్లోకి వెళితే ఆమదాలవలస మండల తహశీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న ఓ సీనియర్ విఆర్వో అంతా తానై వ్యవహరిస్తూ ప్రతి పనికో రేటు నిర్ణయించి రెవెన్యూ పనులు చేస్తున్నాడు. రికార్డులు సక్రమంగా ఉన్నా సరే ఆయనకు లంచం ఇవ్వనిదే పని జరగదు. గత ప్రభుత్వ హయాంలో ఆరు సంవత్సరాలు, ప్రస్తుతం నాలుగు సంవత్సరాలుగా ఇక్కడ పట్టణ విఆర్వోగా విధులు నిర్వహిస్తున్నాడు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లేని సమయంలో ఇన్‌చార్జ్ ఆర్ఐగా విధులు నిర్వహించిన ఘనుడుగా పేరు పొందాడు. ఇక్కడ ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారి వద్దకు వెళ్లి గుంటనక్కలా కాపు కాచుకుని ఇక్కడే విఆర్వోగా కొనసాగేందుకు తగిన ప్రయత్నాలు చేసుకోవడంలో ఘనాపాటి. సాధారణ బదిలీల్లో ఆరు నెలల పాటు కవిటి మండలంలో విఆర్వోగా పని చేసి మరలా ఆమదాలవలస మండలానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విధుల్లోకి వచ్చేలా బదిలీలు చేయించుకున్నాడు. గత పది సంవత్సరాలుగా విఆర్వోగా పని చేస్తూ మరికొద్ది సంవత్సరాల్లోనే రిటైర్డ్ కావల్సిన ఈ విఆర్వో అవినీతి చెప్పలేనంతగా ఉందని పలువురు వాపోతున్నారు.

# క్యాష్‌రిచ్ లీగుల్లో క్రికెటర్లకు భారీ ఆఫర్లు!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ సీజన్‌వచ్చిందంటే చాలు క్రికెటర్లకు కాసుల వర్షం కురుస్తుంది. ఏడాది పొడవునా తమ దేశానికిప్రాతినిధ్యం వహించినా అందనంత మొత్తం కేవలం రెండునెలలు ఐపిఎల్ ఆడితేచాలు భారీ మొత్తంనగదు ఆటగాళ్ల బ్యాంకు ఖాతాకు చేరుతోంది. ఐపిఎల్ సూపర్ డూపర్ హిట్‌కావడంతో ప్రపంచ వ్యాప్తంగా ఐపిఎల్ తరహాలోనే లీగ్‌లు వస్తున్నాయి. ఐపిఎల్ ఫ్రాంచైజీలు సైతం కరేబియన్‌ప్రీమియర్‌లీగ్, సౌతాఫ్రికా టి20 లీగ్, యుఎఇకి చెందిన ఐపిఎల్‌టి20లీగ్‌ల్లో ఐపిఎల్‌ఫ్రాంచైజీ జట్లు ఏర్పాటుచేసాయి. త్వరలోనే అమెరికా వేదికగా మేజర్ లీగ్‌క్రికెట్ మొదలు కాబోతోంది. సౌదీ కూడా రిచ్ టి20 లీగ్ సన్నాహాలుచేస్తోంది. ఈక్రమంలో ఐపిఎల్‌ఫ్రాంచైజీలు అంతర్జాతీయ క్రికెటర్లపై ఫోకస్ పెంచాయి. అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పి పూర్తిగా ఫ్రాంచైజీ క్రికెట్ ఆడేలా ఆరుగురు ఇంగ్లండ్ స్టార్‌క్రికెటర్లముందు ప్రపోజల్‌పెట్టాయి. ఇందుకోసం కళ్లుచెదిరే మొత్తం ఐపిఎల్‌ఫ్రాంచైజీలు వారికి ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఒక్కో ఇంగ్లండ్ ఆటగాడికి ఏడాదికి రూ.50 కోట్లవరకూ చెల్లించేందుకు ఐపిఎల్ ఫ్రాంచైజీలు ఆసక్తిచూపిస్తున్నాయి. ఇంగ్లీష్‌క్రికెటర్లు ఒకే చెపితే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించి ఏడాది పొడవునా లీగ్‌ల్లో ఆడాల్సి ఉంటుంది. ఫుట్‌బాల్ లీగ్‌ల తరహా క్రికెట్ లీగ్‌లుకూడా మరింత శక్తివంతం అవుతాయి.



ఏటా టి20 క్రికెట్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. క్రికెటర్లుసైతం లీగ్‌లోనఆ ఆడేందుకు ఆసక్తిచూపుతున్నారు. దీనితో లీగ్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అలాగే ఎన్ని లీగ్‌లు ఆడాలన్న అంశంపై పరిమితులు విధించేయోచనలో కూడా క్రికెట్‌బోర్డులున్నాయి. యుఎఇ, దక్షిణాఫ్రికా, కరీబియన్, అమెరికా లీగ్‌ల్లో జట్టు ఉండటంతో ఫ్రాంచైజీలు మిలియన్ డాలర్లు ఆఫర్లుఇచ్చేందుకు వెనుకాడటంలేదు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా క్రికెటర్లతోనూ ఈ చర్చలుజరుగుతున్నాయని వినికిడి. ఒక్కో క్రికెటర్‌కు ఏడాదికి రెండు మిలియన్లనుంచి ఐదు మిలియన్ల పౌండ్లవరకూ ఫ్రాంచైజీలు ఆఫర్లు ఇస్తున్నాయి. ఇంగ్లండ్ కాంట్రాక్టులున్న క్రికెటర్లకు ఇచ్చే మొత్తంతో పోలిస్తే ఈమొత్తం ఐదు రెట్లు అధికం. దీనితోక్రికెటర్లు కూడా ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు.



# వన్డేల్లో పాకిస్థాన్ సరికొత్త రికార్డ్

**ఇస్లామాబాద్:** వన్డే ఇంటర్నేషనల్స్ లోపాకిస్థాన్ జట్టు కొత్త రికార్డు సాధించింది. ఇప్పటివరకూ ఈ రికార్డు ఆస్ట్రేలియా, భారత్ పేరుమీదే ఉంది. ఈ రెండుదేశాల సరసన ఇపుడు పాక్‌చేరింది. న్యూజిలాండ్‌పై తొలి వన్డేలో సాధించిన విజయం ఇందుకు నిదర్శనం. న్యూజిలాండ జట్టు ప్రస్తుతం పాక్‌లో పర్యటిస్తోంది. ఐదుచొప్పున టి20 వన్డే ఇంటర్నేషనల్స్ ఆడేందుకు కివీస్ పాక్‌లో అడుగుపెట్టింది. బాబర్ ఆజమ్ సేనతో ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను న్యూజిలాండ్ సమంచేసుకుంది. తొలిరెండు మ్యాచ్‌ల్లో పాక్ విజయం సాధిస్తే మూడు ఐదు మ్యాచ్‌లను న్యూజిలాండ్ సాధించింది. నాలుగోమ్యాచ్ రద్దయింది. తాజాగా ఈరెండు జట్లమధ్య వన్డే ఇంటర్నేషనల్స్ ప్రారంభం అయ్యాయి. తొలిమ్యాచ్ రావల్పిండిలో ముగిసింది. ఈమ్యాచ్‌లో పాకిస్థాన్ విజయం సాధించింది. కివీస్ జట్టునిర్దేశించిన 288 పరుగుల భారీ లక్ష్యంఛేదించింది. తొలతుబ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 288 పరుగులు చేసింది. ఏడు వికెట్లు నష్టపోయింది. తర్వాత బరిలోకి దిగిన పాకిస్థాన్ సులువుగా టార్గెట్‌నుఛేదించింది. 48.3 ఓవర్లలో ఐదు వికెట్లను మాత్రమే నష్టపోయి 291 పరుగులుచేసింది. పాకిస్థాన్ 1:0తేడాతో వన్డేసిరీస్‌లో మొదటి గెలుపునమోదుచేసింది. శనివారం ఇదే రావల్పిండిలో రెండోమ్యాచ్ ఆడాలి. ఈ విజయంతో పాకిస్థాన్ వన్డే ఇంటర్నేషనల్స్ హిస్టరీలో పాకిస్థాన్ అందుకున్న 500వ విజయంగా నమోదయింది. ఇప్పటివరకూ రెండుజట్లే ఈ క్లబ్‌లో ఉన్నాయి. ఆస్ట్రేలియా భారత్ ఇప్పటికే 500 విజయాలు అందుకున్నాయి. ఆస్ట్రేలియా 594, భారత్ 539 వన్డేమ్యాచ్‌ల్లో గెలిచాయి. తాజాగా పాకిస్థాన్ కూడా ఈరెండుదేశాలతోకలిసింది.

# మీ మౌనం మమ్మల్ని ఎంతో బాధిస్తోంది!

## క్రికెటర్ల స్పందనపై రెజ్లర్ వినేష్ పొగట్



**న్యూఢిల్లీ:** జాతీయ రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌పై తాముచేసిన ఆరోపణలపై న్యాయం చేయాలనికోరుతూ జంతర్ మంతర్ వద్ద స్టార్‌రెజ్లర్లు కొద్దిరోజులుగా నిరసనచేస్తున్న సంగతి తెలిసిందే. దేశ క్రీడాకారులందరినుంచి మద్దతు కోరుతున్నారు. క్రికెటర్ల నుంచి ఎలాంటి సంఘీ భావం రాకపోవడంపై రెజ్లర్ వినేష్ ఫొగట్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు. వారు దేనికి భయ పడుతున్నారని ఓ మీడియాకు ఇంటర్వ్యూ ఇస్తూ తీవ్రస్వరంతో ప్రశ్నించింది. ప్రపంచ వేదికలపై విజయాలు సాధించిన అథ్లెట్ల గురించి పోస్టులు పెట్టే క్రికెటర్లు తాముచేస్తోన్న నిరసనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని వినేశ్ ప్రశ్నించింది. ఈ దేశం అంతా క్రికెట్‌ను ఆరాధిస్తుందని, కానీ ఒక్క క్రికెటర్‌కూడా మా ఆందోళనపై స్పందించలేదని మీరు మాకు అనుకూలంగా రావాలని కోరడంలేదని, తటస్థంగా ఉంటూనే న్యాయంకోసం స్పందించాలని కోరింది. మీ మౌనం ఎంతో బాధిస్తోందని, అమెరికాలో జరిగిన బ్లాక్ లైవ్స్ మ్యాటర్ మూవ్‌మెంట్‌కు మన క్రికెటర్లు మద్దతుపలికారని ఆమాత్రం మద్దతుకు మేం ఇపుడు అర్హులం కామా అని ఆమె ప్రశ్నించింది. క్రికెటర్లు వారి బ్రాండ్ ఒప్పందాలను ప్రభావితంచేస్తుందని భయపడుతున్నారని ఆమె అన్నారు. నిరసన చేస్తున్న అథ్లెట్లకు దూరంగా ఉంటున్నారని భావించాల్సి వస్తోందన్నారు. మీసోషల్‌మీడియా వేదికగా ఫోటోలు, మీ బ్రాండ్లగురించి పోస్టులు పెడతారు. మాకు న్యాయం జరగాలని ఒక్కపోస్టు పెట్టలేరా అని ఆమె అభ్యర్థించింది. ఇపుడు మీ మద్దతు పొందేందుకు అర్హులం కాకపోతే మాకు పతకం వచ్చినపుడు మా గురించి పోస్టులుకూడా పెట్టవద్దని ఆమె సూచించింది. అలాగే రెజ్లర్ల నిరసనపై ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ పిటి ఉష స్పందించిన తీరును పలువురునేతలు తప్పుపడుతున్నారు. రెజ్లర్లు వారి హక్కులకోసం నిలబడటం వల్ల దేశప్రతిష్ట మసకబారదని వారు పిటి ఉషపై ధ్వజమెత్తారు.



# ఆర్సీబీ జట్టు సభ్యుల ఆటవిడుపు!

**ముంబయి:** ఐపిఎల్ 2023లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు ఆటగాళ్లకు కాస్త గ్యాప్ లభించింది. వీరంతా తమ ఫ్యామిలీలతో కలిసి డిన్నర్ చేసారు. విరాట్ కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్, మాక్స్‌వెల్ ఇతర స్టార్‌ప్లేయర్లు కుటుంబాలతోకలిసి చక్కగా ఎంజాయ్ చేసారు. చెన్నై, రాజస్థాన్‌మధ్య జరిగిన మ్యాచ్‌ను కూడా వారు వీక్షించారు. ఈ డిన్నర్‌కు సంబంధించిన ఫోటోలు ఆర్సీబీ తన ట్విట్టర్‌పై పోస్టుచేసింది. కోహ్లీ దంపతులతోకలిసి సిరాజ్‌దిని ఫోటోలు, మిగిలిన కుటుంబాల్లు దిగిన ఫోటోలు అన్నింటినీ ఫ్యాన్స్‌తో పంచుకుంది. ఆర్సీబీ ఇప్పటివరకూ ఎనిమిది మ్యాచ్‌లు ఆడింది. వీటిలో నాలుగింట గెలిచిన ఈటీమ్ నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీనితో ఎనిమిది పాయింట్లతో ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఐదోస్థానంలో నిలిచింది. ఈటీమ్ ఎక్కువగా కోహ్లీ పాప్‌డుప్లెసస్, గ్లెన్‌మ్యాక్స్‌వెల్‌మీదనే ఆధారపడుతోందని విమర్శలు వస్తున్నాయి. ఇతర బ్యాటర్లు పెద్దగా రాణించడంలేదు. దీనితో వీరిపై మరీ ఎక్కువ ఒత్తిడిపడుతోంది. ప్రస్తుతం ఆరెంజ్‌క్యాప్ హోల్డర్‌గా ఉన్న డుప్లెసిస్ ఈ ఎనిమిది మ్యాచ్‌ల్లోకలిపి 422 పరుగులుచేసాడు. కోహ్లీకూడా ఎనిమిది మ్యాచ్‌ల్లో 333 పరుగులుచేసాడు.

# లిట్టన్‌దాస్ బ్యాక్‌టు బంగ్లాదేశ్!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో కోల్‌కత్తానైట్‌రైడర్స్‌కు షాక్ తగిలింది. జట్టు వికెట్ కీపర్ బ్యాటర్ లిట్టన్‌దాస్ హటాత్తుగా స్వదేశానికి వెళ్లిపోయాడు. నితీష్ రాణా కెప్టెన్సీలోని కోల్‌కత్తా నైట్‌రైడర్స్ టీమ్ ఇప్పటివరకూ ఎనిమిది మ్యాచ్‌లు ఆడి మూడింట గెలిచింది. ఆరుపాయింట్లతో కోల్‌కత్తా టీమ్ పాయింట్ల పట్టికలోప్రస్తుతం ఏడో స్థానంలో ఉంది. 16 నుంచి వరుసగా ముంబయి ఇండియన్స్, ఢిల్లీకేపిటల్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌చేతిలో ఓడిపోయిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్ టీమ్ 26న రాయల్ ఛాలెంజర్స్ బెంగలూరుపై 21 పరుగుల తేడాతో గెలిచి టోర్నీలో పుంజుకునే ప్రయత్నంచేస్తోంది. కానీ ఈ టైమ్‌లోసీనియర్‌ప్లేయర్ లిట్టన్‌దాస్ టీమ్‌కి దూరం కావడం కోల్‌కత్తా జట్టుకి గట్టి దెబ్బ అని చెప్పాలి. ఫ్యామిలీ మెడికల్ ఎమర్జెన్సీకారణంగా లిట్టన్‌దాస్ హటాత్తుగా బంగ్లాదేశ్‌కువెళ్లిపోయాడు. ఈ కష్టకాలంనుంచి బయటకు రావాలని ఆకాంక్షిస్తున్నట్లుఫ్రాంచైజీ వెల్లడించింది. కోల్‌కత్తా టీమ్‌శనివారం గుజరాత్ టైటాన్స్‌తోపోటీపడుతోంది. ఇప్పటికే ఒకసారి గుజరాత్‌తో తలపడా ఆమ్యాచ్‌లో రింకూసింగ్ చివరి ఓవర్‌లో ఐదు సిక్సర్లుబాది కోల్‌కత్తాను గెలిపించాడు.

## వాణిజ్యం

# గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ పనిలో గౌతమ్ అదానీ

**ముంబై, ఏప్రిల్ 28:** హిండెన్ బర్గ్ సంచలన రిపోర్టు విడుదల చేసిన మూడు నెలల తర్వాత అదానీ మళ్లీ ట్రాక్ మీదకు వస్తున్నారు. వ్యాపార భవిష్యత్తు ప్లాన్లను వేగం పెంచే పనిలో ఉన్నారు. అదానీ తన గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు ముందుకు తీసుకెళ్లేందుకు భారీగా నిధులను సమకూర్చుకునే పనిలో బిజీగా ఉన్నారు. ఇందుకోసం అదానీ గ్రూప్ ఏకంగా ఒకటి నుంచి 1.5 బిలియన్ డాలర్లను సమీకరించాలని నిర్ణయించింది. హిండెన్ బర్గ్ నివేదిక తర్వాత ఇది అతిపెద్ద రుణ ప్రణాళిక. గ్రీన్ ఎనర్జీకి అవసరమైన నిధులను సేకరించేందుకు కంపెనీ బృందం ఇటీవల సింగపూర్‌లో రోడ్ షో నిర్వహించింది. ఆ తర్వాత హాంకాంగ్‌లో మరో రెండు రోజుల రోడ్ షో నిర్వహించనట్లు తెలిసింది. నిధుల సేకరణ కోసం ప్రపంచ ఆర్థిక సంస్థలతో మాట్లాడినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దీనికోసం బిఎన్‌పి పరిబాస్, డిబిఎస్ బ్యాంకు, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు, డ్యూయిష్ బ్యాంకు, ఐఎన్‌జి, మిత్సుబిషి యుఎఫ్‌జె ఫైనాన్షియల్ గ్రూప్, మిజువో వంటి 12 గ్లోబల్‌బ్యాంకుల సహాయంతో సింగపూర్ సమావేశం జరిగింది. హిండెన్ బర్గ్ అదానీ గ్రూప్ వ్యాపారాలపై చేసిన అనేక ఆరోపణలతో గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా విలువ కోల్పోయిన విషయం విదితమే. దీంతో అదానీ కూడా కొంత కాలం తన విస్తరణ ప్రణాళికలను పక్కన పెట్టి ఇన్వెస్టర్లలో ధైర్యం నింపేందుకు దాదాపు రెండు బిలియన్ డాలర్ల రుణాలను గడువు కంటే ముందుగానే చెల్లించారు. కంపెనీలకు ఉన్న రుణ భారాన్ని తగ్గిస్తూ, తాకట్టులో ఉన్న గ్రూప్ కంపెనీలు షేర్లకు చెల్లింపులు చేశారు.



# వైర్‌లెస్ ఇంటర్నెట్‌పై ముఖేష్ ఫోకస్!



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** దేశంలో ఇప్పుడు అందరూ 5జి వేగానికి మారుతుండగా, యూజర్లకు శరవేగంగా నెట్ సౌకర్యాన్ని అందించే లక్ష్యంగా జియో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ గత యేడాది జరిగిన షేర్‌హోల్డర్ల సమావేశంలో జియో ఎయిర్ ఫైబర్ సర్వీస్‌ను ప్రకటించింది. ఈ సాంకేతికత ద్వారా జియో వైర్‌లెస్‌గా వినియోగదారులకు ఫైబర్ స్పీడ్‌తో అంతర్జాల సేవలను అందిస్తుందని కంపెనీ వెల్లడించింది. దీని కోసం కంపెనీ 5జి యాంటెన్నాను ఉపయోగించనుంది. జియో ఎయిర్‌ఫైబర్‌లో వినియోగదారులు గరిష్టంగా 1జిబిపిఎస్ వేగాన్ని పొందవచ్చని కంపెనీ వెల్లడించింది. అయితే ఈ సేవలు ఎప్పటి నుంచి అమల్లోకి వస్తాయనేది మాత్రం అధికారికంగా వెల్లడించలేదు. అయితే త్వరలోనే కంపెనీ దీనిని ప్రజల ముందుకు తీసుకు రానున్నట్లు తెలిసింది. మరో ఒకటి, రెండు నెలల్లో జియో ఎయిర్‌ఫైబర్ సేవలు అందుబాటులోకి రానున్న తరుణంలో దాని ప్రత్యేకతలు ఇవే. జియో ఎయిర్‌ఫైబర్ అన్‌బాక్సింగ్, ఇన్‌స్టాలేషన్‌ను చూపుతున్న విడియో యూట్యూబ్‌లో ఉంది. ఇప్పటికే ఈ సేవను పైలట్ ప్రాజెక్టు కింద కంపెనీ కొంత కాలంగా పరీక్షిస్తోంది. ఈ సేవ పోర్టబుల్, నాన్ పోర్టబుల్ వేరియంట్లలో ఉండవచ్చు. ఇది వై-ఫై 6 మద్దతుతో వస్తుంది. యాంటినాను ఇంటిపై ఏర్పాటు చేసుకోవాల్సి ఉండగా, ఎక్స్‌టెండర్‌గా పనిచేసే మరొకదానిని ఇంటి లోపల పెట్టుకోవాల్సి ఉంటుంది.

# కొఫోర్జ్ ఉద్యోగులకు ఆపిల్ ఐపాడ్స్

**ముంబై, ఏప్రిల్ 28:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగులు ఆందోళనకర పరిస్థితులను చూస్తున్నారు. ఎప్పుడు కంపెనీలు ఉద్యోగం పీకేస్తాయోనని మదనపడుతున్నారు. పైగా కంపెనీలు కూడా రోజుకో ప్రకటన చేస్తూ వేల మందిని తొలగించినట్లు ప్రకటిస్తూ బాంబు పేలుస్తున్నాయి. ఈ తరుణంలో గ్లోబల్ ఐటి సేవల సంస్థ కొఫోర్జ్ తన ఉద్యోగులకు మంచి గిఫ్ట్ అందించింది. నామమాత్రంగా కొంత మందికి మాత్రమే కాకుండా ఏకంగా 21వేల మంది ఉద్యోగులకు ఆపిల్ ఐపాడ్స్ ఇచ్చింది.



ఒకపక్క ఖర్చులు తగ్గించుకునేందుకు దిగ్గజ కంపెనీలన్నీ ఉద్యోగులను ఎడాపెడా తొలగిస్తుంటే, కొఫోర్జ్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టెక్ సంస్థ ఆదాయం ఒక బిలియన్ డాలర్లు అంటే రూ.8వేల కోట్ల మార్కును దాటడంతో కంపెనీ తన ఉద్యోగులను సత్కరించాలని నిర్ణయించింది. అలాగే నికర లాభం రూ.811 కోట్లుగా కంపెనీ ప్రకటించింది. అలాగే మార్చితో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.2,170 కోట్లకు చేరుకుంది. ఈ కాలంలో నికర లాభం రూ.232 కోట్లుగా నమోదు చేసింది. కొత్త ఆర్థిక సంవత్సరంలో మంచి పనితీరు కనబరచడానికి ఇది ప్రోత్సాహకంగా నిలుస్తుందని కొఫోర్జ్ సిఇఒ సుధీర్ సింగ్ వెల్లడించారు. మంచి లాభాలను నమోదు చేయడంతో కంపెనీ ఒక్కో షేరుపై 19 రూపాయలు మధ్యంతర డివిడెండ్ అందించనున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం 21 దేశాల్లో వ్యాపారాన్ని నిర్వహిస్తున్న టెక్ కంపెనీ 21,815 మంది ఉద్యోగులను సత్కరించేందుకు దాదాపు 80 కోట్ల రూపాయలను వెచ్చించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.